ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కర్నూలు : fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

23-8-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 205 పేజీలు: 10+4 వెల: 6.50

ప్రపంచంలో రెండో అతిపెద్ద వజ్రం లభ్యం 2లో

శాంతి స్థాపనకు భారత్ మద్దతు: పోలండ్‌లో ప్రధాని 5లో

## 13,326 పంచాయతీల్లో

# ఒకేరోజు గ్రామసభలు

ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 4,500 కోట్లతో 87 రకాల పనులు

అచ్యుతాపురం కెమికల్ ఫ్యాక్టరీ ప్రమాదానికి కారణం నిర్లక్ష్యమే

సమీక్ష సమావేశంలో డి.సిఎం పవన్



గురువారం మీడియాతో మాట్లాడుతున్న డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా 13326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహిస్తున్న ఘనత ఎపి ప్రభుత్వానికే దక్కిందని ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ చెప్పారు.అచ్చుతాపురం కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో నిర్లక్ష్యం ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తుందన్నారు.ఈ అంశంపై ప్రభుత్వం ద్వారా విచారణ జరిపిస్తామన్నారు. ఘటన స్థలంలో సిఎం చంద్రబాబునాయుడు స్వయంగా పర్యటిస్తున్నారన్నారు. మృతుల కుటుంబాలకు,క్షతగాత్రులకు తక్షణ సాయం అందించే దిశలో ఆయన చర్యలు చేపట్టారన్నారు. దేశంలోనే మొదటిసారి భారీ స్థాయిలో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహణ. ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4500 కోట్ల నిధులతో 87 రకాల పనులకు ఆమోదం. 9 కోట్ల పని దినాలు 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పన. ఎన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేప్రజలకు పారదర్శక జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తామని మాటిచ్చాం.అదే విధంగా కార్యచరణ చేపట్టామన్నారు. దాని ప్రకారమే పంచాయతీలు సుసంపన్నం కావాలనే సుదూర లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం ముందడుగు వేస్తున్నామన్నారు. ఈ నెల 23న దేశంలో ఎన్నడూ లేనట్లుగా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల సంయుక్త >>2

మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం

గాయపడినవారికి రూ. 50 లక్షలు



అచ్యుతాపురం ఫార్మా కంపెనీలో ఘటనా స్థలాన్ని గురువారం పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

# పూర్తి సాయం అందిస్తాం

- అచ్యుతాపురం బాధితులకు సిఎం చంద్రబాబు హామీ
- ఘటనా ప్రదేశాన్ని పరిశీలించి, ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న వారిని పరామర్శించిన సిఎం
- అత్యుత్తమ వైద్య సేవలందిస్తామని భరోసా



ఆసుపత్రిలో బాధితులను పరామర్శిస్తున్న సిఎం చంద్రబాబు

**అనకాపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త:** అచ్చుతాపురం ఫార్మాకంపెనీలో జరిగిన ప్రమాదంలో బాధితులకు పూర్తి భరోసా ఇస్తున్నామని అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యసేవలు అందించాలంటూ ఉన్నాతాధికారులకు ఆదేశాలు జారీ చేసామనిఅన్నారు.ఈ ఘనటనకు బాధ్యులైన కంపెనీ యాజమాన్యం పై తక్షణ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు.

గత ప్రభుత్వం కంపెనీల భద్రతపై దృష్టి సారించని కారణంగా ఇటువంటి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. తిరిగి వారే విమర్శలు చేయడం బాధ్యతా రాహిత్యమని అన్నారు. ప్రమాదంలో 17మంది మృతి చెందారని వారి కుటుంబాలకు కోటి రూపాయలు పరిహారంగా అందిచనున్నట్లు తెలిపారు. అలాగే తీవ్రంగా గాయపడిన వారికి 50లక్షలు స్వల్పంగా గాయపడిన వారికి 25లక్షలు చొప్పున ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. కాగా గురువారం మధ్యాహ్నాం 2.34గంటలకు హెలికాఫ్టర్ ద్వారా ఎషెన్షియా ఫార్మా కంపెనీకీ చేరుకున్న సీఎం చంద్రబాబునాయుడు చేరుకున్నారు. >>2

# వెంటనే విధుల్లో చేరండి



సమ్మె చేస్తున్న డాక్టర్లకు సూచించిన 'సుప్రీం'

అధికారులు చర్యలు తీసుకోకుండా చూస్తాం

గత 30 యేళ్లలో ఇలాంటి కేసు చూడలేదు..

- సుప్రీం చీఫ్ జస్టిస్ చంద్రచూడ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన కోల్‌కత్తా వైద్యురాలి హత్యాచారఘటనపై సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారణచేసింది. కొన్నిరోజులనుంచి నిరవధిక ఆందోళన చేస్తున్న వైద్యులు తక్షణమే విధుల్లో చేరాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. వైద్యులు పనిచేయకపోతే ప్రజారోగ్యవ్యవస్థ ఎలా పనిచేయాలని ప్రశ్నించింది. వైద్యంకోసం వస్తున్న పేదలను విస్మరించలేం. మీ ఆందోళన కారణంగా పేదలు నష్టపోకూడదని సుప్రీం సూచించింది. మీరు విధుల్లో చేరిన తర్వాత మీపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండాచూసే బాధ్యత మాది అని చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్ ప్రకటించడంతో ఎయిమ్స్‌లోకి వైద్యులుప్రవేశించారు. అలాగేదేశంలోని ఇతరప్రాంతాల్లోకూడా వైద్యులు నిరసనలను విరమించినట్లు తెలుస్తోంది. ఈకేసు విచారణలో సుప్రీం చీఫ్‌జస్టిస్ ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యుల భద్రతకు యాజమాన్యాలే ప్రత్యేక కార్యాచరణ అమలుచేయాలని ఆదేశించారు. ఇదిలా ఉంటే కోల్‌కత్తా ఆసుపత్రివద్ద కేంద్ర పరిధిలోని పారిశ్రామిక భద్రతా దళం విధులు నిర్వహణకు ఉత్తర్వులు అందాయి. మొత్తం ఈ బృందం >>2

## రియాక్టర్ పేలుడుపై ప్రధాని దిగ్భ్రాంతి

మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల పరిహారం



**విజయవాడ ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** అచ్యుతాపురం సెజ్‌లోని ఫార్మా కంపెనీలో భారీ పేలుడు ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో 17 మంది మృతి చెందడంపై సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారం క్షతగాత్రులకు 50వేలు అందించనున్నట్లు చెప్పారు. అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా అడ్వాన్స్‌డ్ సైన్సెస్ ఫార్మా కంపెనీలో నిన్న రియాక్టర్ పేలిన >>2



## తిరుమల దాహానికి

# ఏదీ పరిష్కారం?

ఎండమావిగా మారిన 'బాలాజీ రిజర్వాయర్'

ప్రాజెక్టు పనులకు అడుగడుగునా అడ్డంకులు

ఐదు జలాశయాలలో తీవ్రంగా ఉన్న నీటి కొరత

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యం లక్షమంది వరకు భక్తులు వస్తున్న కలియుగవైకుంఠం తిరుమలక్షేత్రంలో వర్షాభావ పరిస్థితులు ఎదురైనా శాశ్వత నీటి సమస్యపరిష్కారం ఎప్పుడనేది ఇప్పుడు టిటిడి అధికారుల్లో కలవరపెడుతోంది. సాధారణంగా ప్రకృతి అనుకూలించి,రుతుపవనాలు సకాలంలో వర్షిస్తే వరదలు సంభవించిన సమయాల్లో తిరుమలకొండల్లో వరదలకు ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భమ్‌డ్యామ్, ఆకాశగంగ, పాపవినాశనం, కుమారధార,పసుపుధారతీర్థాలు నిండాలి. తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాల్లో 14,304 లక్షల గ్యాలన్లు నీటిసామర్థ్యంతో గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు, పాపవినాశనం 697.14 అడుగులు, ఆకాశగంగ జలాశయం 685లక్షల గ్యాలన్లునీటి సామర్థ్యం. రెండు ప్రధాన పెద్దజలాశయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. ఈ రెండు జలాశయాల్లో పసుపుధార2,833లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం,కుమారధారతీర్థం 4,258లక్షల గ్యాలన్లు నీటిసామర్థ్యం కలిగివున్నాయి. ఇవన్నీ పూర్తిస్థాయిలో నిండితే ఏడాదిన్నరపాటు నీటికొరత తలెత్తదు. అయిత వర్షాభావపరిస్థితులు ఎదురైతే జలాశయాల్లో నీరు లేకుంటే నీటికొరత ఏర్పడుతుంది. ప్రస్తుతం ఇదే పరిస్థితి తలెత్తింది. ఈ దశలో తిరుమలతిరుపతిదేవస్థానం అధికారులకు బాలాజీరిజర్వాయర్ గుర్తుకొచ్చింది.

**బాలాజీ నీరే శరణ్యం!:**

దేశవిదేశాల నుంచి వస్తున్న భక్తుల తాగునీటి అవసరాలకు వర్షాభావ పరిస్థితుల్లోనూ నీటిసమస్య తలెత్తకుండా శాశ్వత సమస్య పరిష్కారానికి అటు రాష్ట్రప్రభుత్వ నీటిపారుదలశాఖ, ఇటు టిటిడి అధికారులు ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే తిరుపతికి సమీపంలోని రేణిగుంట >>2

## రాజధాని కౌలు కోసం రైతులు

# ఎదురుచూపులు

రెండేళ్లుగా అందని చెల్లింపులు

**సచివాలయం,ఆగస్టు 22,ప్రభాతవార్త :** రాజధానికి భూములిచ్చిన రైతులు కౌలుకోసం రెండేళ్లుగా ఎదురు చూస్తున్నారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వం 2022సంబంధించిన కౌలు ఇవ్వకపోవడంపై రైతులు ఎదురుచూపుల్లో ఉనా న్నరు.ఈ సంద ర్భంలో ఎన్నికలు రావడంతో రాజధాని నిర్మాణానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి రావడంతో రైతులు ఆనంద పరవశంలో అధికారం చేపట్టిన వెంటనే కౌలు చెల్లిస్తారని ఎదురుచూసిన రైతులకు 2నెలలు గడిచిన కౌలు జమకాకపోవడంతో ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఒక ఏడాది కౌలు అత్యవసరంగా జమచేస్తామని కొత్త ప్రభుత్వం ప్రకటించినప్పటికీ రైతు ఖాతాలో జమకాలేదు ఇంకా 6నెలలు పోతే మూడోసంవత్సరంకూడా జమ చేయాల్సి ఉంటుంది మరి ముఖ్యంగా ప్రభుత్వం రైతులకు కౌలు చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించడం అని భావిస్తున్నప్పటికీ కౌలు జమ కాలేదని ఆందోళనలో చిన న సన్నకారు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం కుటుంబంలోని చదువుకునే విద్యార్థులకు సంబంధించిన ఫీజులు లేక వైద్య ఖరు ్చలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉండడంతో ప్రభుత్వం రైతుల సమస్యలపై స్పందించి తక్షణమే జమ చేయాలని రాజధాని రైతులు కోరుతున్నారు.

గత ప్రభుత్వంలో కౌలు చెల్లింపులకు ఆశ్రయించిన రాజధాని కమిటీఅయినప్పటికి వైఎస్సార్సీ ప్రభుత్వ తాత్సారం చేసింది కనీసం కొత్త ప్రభుత ్వంలోనైనా న్యాయస్థానానికి కట్టుబడి తక్షణమే కౌలు చెల్లిం చాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## 26 మంది

# డిఎస్పీల బదలీ

**విజయవాడ,ఆగస్టు22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 26 మంది డిఎస్పీలను రాష్ట్రం ప్రభుత్వం బదిలీ చేసింది.ఆ మేరకు డిజిపి ద్వారకా తిరుమల రావు ఉత్తర్వులు జారీ చేసారు.వెయిటింగ్‌లో ఉన్న డిఎస్పీ కె.నాగేశ్వరరావును నరసరావుపేట ఎస్‌డిపివోగాను, నగిరి ఎస్‌డిపివో కె.నరసింహ మూర్తిని, శ్రీకాళహస్తికి,రాజమహేంద్రవరం డిఎస్పీ (ఎస్‌బి) డి.ప్రభాకర్‌ను పలమనేరు ఎస్‌డిపివోగాను, విశాఖ సిసిఎస్ టీఎస్‌ఆర్‌కె ప్రసాద్‌ను అమలాపురం ఎస్‌డిపివోగాను, సిఐడి డిఎస్పీ రఘువీర్ విష్ణును ఎస్‌డిపివో కాకినాడ, నెల్లూరు మహిళా పోలీస్‌స్టేషన్ డిఎస్పీ టి.సాయినాథ్‌ను చిత్తూరుకు ఎస్‌డిపివోగాను, కడప ఎస్‌బీ డిఎస్పీని రాజంపేట ఎస్‌డిపివోగాను, వెయిటింగ్‌లో ఉన్న డిఎస్పీ బి,వెంకట్రామయ్యను పత్తికొండకు ఎస్‌డిపివోగాను, విశాఖ సీటీ తూర్పు డిసిపి బిఎం జయరామ్ ప్రసాద్‌ను గుంటూరు పశ్చిమ ఎస్‌డీపీవోగాను, విజయనగరం 5వ బెటాలియన్ డిఎస్పీ ఐ.చిట్టి బాబును ఎస్‌డిపివో విజయనగరంగాను నియమించారు. డీఎస్పీల బదిలీల్లో 10సబ్‌డివిజన్‌లకు ప్రస్తుతమున్న వారి స్దానంలో ఇతర అధికారులను ఎస్‌డిపివోగా ప్రభుత్వం నియమించింది. విజయనగరం, పాలకొండ ఎస్‌డిపివోలుగా ఉన్న ఆర్,గోవిందరావు,జీవీ కృష్ణారావు,విజిలెన్స్ డీఎస్పీ ఎస్,కిరణ్‌కుమార్‌లకు స్దానచలనం కలిగింది.వీరికి ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు, డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించింది.ఇటీవల రాజంపేట డిఎస్పీగా ఎన్.సుధాకర్‌ను నియమించారు. పలువురు డిఎస్పీలను ఇంటిలిజెన్స్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్, ఎసిబిల్లో నియమించారు.

## వందేభారత్‌కు ఏలూరు స్టాప్

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** రైలు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే సిపిఆర్‌వో ఎ.శ్రీధర్ గురువారం ఒక మంచి వార్తను తెలిపారు. ఇకపై విశాఖ- సికింద్రాబాద్- విశాఖ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు మరో కొత్త స్టాప్ యాడ్ అయింది. ఈ నెల 25 నుంచి వందేభారత్ రైలు ఏలూరులో కూడా ఆగుతుందని తెలిపారు. ఏలూరులో అదనపు స్టాప్ ఏర్పాటు చేయడం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్‌లో ఉదయం 5.05 బయలుదేరే వందేభారత్ ఎక్స్‌ప్రెస్(20707) రైలు 9.40 గంటలకు ఏలూరు చేరుకుని,9.50కి అక్కడనుంచి బయలుదేరుతుంది,విశాఖలో మధ్యాహ్నాం 2.35 గంటలకు బయలుదేరే వందేభారత్ రైలు సాయంత్రం 17.54గంటలకు ఏలూరు చేరుకుని 17,55కి బయలు దేరుతుంది.

## ఇసుక సరఫరాను

# ఇక రోజూ పర్యవేక్షిస్తా

ప్రత్యేక కౌంటర్ల ద్వారా సరఫరా: సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇకపై ప్రతిరోజూ ఇసుక సరఫరా జరుగుతున్న తీరును పర్యవేక్షిస్తానని ఎక్స్‌వేదికగా సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ఇసుక ఉచిత విధానంపై ఆయన కీలక సమాచారం మిస్తూ,దీనిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు వెల్లడించారు.ఇసుక బుకింగ్ కోసం ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటుకు సిఎం ఆదేశించారు. ఇసుక సరఫరాలో ఫిర్యాదుల స్వీకరణకు టోల్‌ఫ్రీ, ఈ మెయిల్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం. ఐవిఆర్‌ఎస్ విధానం ద్వారా ఉచిత ఇసుకవిధానంపై ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని, ఇసుక రవాణ చార్జీలను నోటిపై చేయాలని అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం. ఉచిత ఇసుక సరఫరాపై ప్రతి రోజూ జిల్లా కలెక్టర్లు నివేదికలు ఇవ్వాలని ఆదేశం. ఇసుక అక్రమ తవ్వకాలు రవాణాను కట్టడి చేసే బాధ్యత కలెక్టర్లదేనని తెల్చి చెప్పిన సిఎం ఇసుక వినియోగదారుల బుకింగ్ రవాణా వ్యవస్థలను మరింత సులభతరం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశాలు. స్టాక్ పాయింట్ల వద్ద రద్దీని నివారంచాలన్న సిఎం. బుకింగ్ ఆన్వాయిస్ లేకుండా లారీలు స్టాక్ పాయింట్ల వద్దకు వెళ్లకుండా కట్టడి చేయాలని ఆదేశా ఇచ్చారు. బుకింగ్ ఇన్వాయిసుల తనిఖీ కోసం స్టాక్ పాయింట్ల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలి. ఇసుక రవాణ చార్జీలు వినియోగదారునికి భారం కాకుండా చూడాలి. నోటిపై చేసిన ఇసుకను రవాణా ధరల కంటే ఎక్కువ వసూలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇసుక సరఫరాలో ఎదురవుతున్న సమస్యలపై ప్రతి రోజు ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని నిర్ణయించారు.



అచ్యుతాపురం ప్రమాదంలో గాయపడిన బాధితుడిని గురువారం ఆసుపత్రిలో పరామర్శిస్తున్న సిఎం చంద్రబాబు

# పూర్తి సాయం అందిస్తాం

>> ప్రమాద ఘటన జరిగిన బ్లాకులను సందర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఘటన జరిగిన ప్రదేశాలను మ్యాప్‌ద్వారా ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఎసైన్షియా ఫార్మా కంపెనీ ప్రతినిధులు వివరించారు.ఘటన ప్రాంతం సందర్శన అనంతరం ఫార్మా కంపెనీ ప్రమాదంపై రాష్ట్ర మంత్రులు స్థానికప్రజా ప్రతినిధులు జిల్లా అదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాత్రికేయుల సమావేశం అనంతరం సాయంత్రం ఫార్మా కంపెనీ నుంచి హెలికాప్టర్‌లో ఎయిర్ పోర్టుకు బయలు దేరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర హోం శాఖమంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర కార్మిక కర్మాగారాల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎంరమేష్, శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు, సుందరపు విజయకుమార్ బండారు సత్యనారాయణ మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణన్ ఎస్పీ దీపికపాటిల్ విశాఖపట్నం సెజ్ డెవలప్మెంట్ కమిషనర్ ఎం శ్రీనివాసరావు, జెఎన్పిసిఎంఎ సెక్రటరీ జె సుబ్బారావు, ఎషెన్షియా ఫార్మా కంపెనీ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో రెండో
# అతిపెద్ద వజ్రం లభ్యం
### 2492 క్యారట్ల విలువైన వజ్రంగా కంపెనీ వెల్లడి



**గాబొరోన్ (బోట్స్‌వానా), ఆగస్టు 22:** బోట్స్‌వానాలోని కరోవే గనిలో 2492 క్యారట్ల అత్యంత విలువైన వజ్రం లభించింది. ప్రపంచంలోనే ఇది రెండో అతిపెద్ద వజ్రమని లుకారా డైమండ్ కార్పొరేషన్ గురువారం వెల్లడించింది. కరోవే గనిలో ఏర్పాటుచేసిన ఎక్స్‌రే డిటెక్షన్ టెక్నాలజీ ఆధారంగా ఈ వజ్రాన్ని గుర్తించినట్లు కంపెనీ తెలిపింది. 1905లో దక్షిణాఫ్రికాలో వెలికితీసిన 3106 క్యారెట్ల కల్లినల్ వజ్రయం ప్రపంచంలోనే అతిపెద్దది. అయితే తాజాగా లభించిన ఈవజ్రం రెండో అతిపెద్ద వజ్రంగా నిలిచిందని కంపెనీ వివరించింది. ఈ వజ్రం విలువ, నాణ్యత విషయాలను మాత్రం కంపెనీ వెల్లడించలేదు. ఈ అసాధారణమైన 2492 క్యారెట్ల వజ్రాన్ని గుర్తించడం ఎంతోసంతోషంగా ఉందని లుకారా కార్పొరేషన్ అధ్యక్షుడు విలియం లాంబ్ వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అత్యధికంగా వజ్రాలను ఉత్పత్తిచేసే దేశాల్లో బోట్స్‌వానా దేశం ఒకటి.

# ఒకేరోజు గ్రామసభలు

>> ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో చేయాల్సిన పనులపై చర్చించేందుకు మొత్తం 13326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహిస్తున్న నేపథ్యంలో పవన్ కళ్యాణ్ గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలోని 13326 గ్రామ పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలను నిర్వహించి, గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రజలంతా కలిసి తీర్మానాలు చేయనున్నారని తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా రూ.4500 కోట్ల నిధులతో 87 రకాల పనులను గ్రామాల్లో చేయనున్నామన్నారు. దీనిద్వారా మొత్తం 9 కోట్ల పనిదినాలు 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించే బృహత్తర ప్రణాళిక అమలు చేస్తామని పేర్కొన్నారు. గత మూడు దశాబ్దాలుగా పంచాయతీలకు రూ.100 మేజర్ పంచాయతీలకు రూ.250 ఇస్తూ వచ్చారు. ఇప్పుడు మనం తీసుకొస్తున్న పంచాయతీ సంస్కరణల్లో భాగంగా మైనర్ పంచాయతీలకు రూ.10వేలు, మేజర్ పంచాయతీలకు రూ.25 వేలు నిధులను పెంచి పంచాయతీలకు అండగా ఉంటామని భరోసాను ఇచ్చాం. మన గ్రామాన్ని మనమే పరిపాలించుకుందాం. పంచాయతీ సంస్కరణల కొనసాగింపులో భాగంగా ఈ నెల 23వ తేదీన గ్రామ సభలు నిర్వహిస్తున్నాం. గ్రామసభ అంటే ఏదో తూతూమంత్రంగా చేయడం కాకుండా పంచాయతీలోని వారంతా కలిసి కూర్చొని గ్రామాభివృద్ధి మీద నిర్ణయాలు తీసుకునేలా నిర్వహిస్తాం. మన గ్రామాలను మనమే పరిపాలించుకుందాం అనేలా వీటి నిర్వహణ ఉంటుంది భారతదేశపు మూలాలు, జీవం పల్లెల్లోనే ఉంటుందని మహాత్మా గాంధీ చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్ర పంచాయతీలను స్వయం శక్తి పంచాయతీలుగా సాకారం చేసుకునేలా ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. పంచాయతీలకు ఉండే అధికారాలను గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడేలా చేసి పూర్తి స్థాయిలో గ్రామాల ముఖ చిత్రం మార్చుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఫార్మా సెజ్‌లో జరిగిన ఘోర ప్రమాదంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులతో చర్చించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇటువంటి కర్మాగారాల్లో భద్రతను డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, లేబర్, ఫైర్, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉండే పెట్రోలియం అండ్ ఎక్స్‌ప్లోజివ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ పర్యవేక్షిస్తాయి. కాలుష్య నియంత్రణ మండలి మాత్రం నిబంధనల అతిక్రమణ జరిగిందా? అంతా సక్రమంగానే ఉన్నాయా అనే విషయాన్ని పర్యవేక్షిస్తుంది. ప్రమాదం వైఫల్యానికి ఎవరు బాధ్యులు అనే విషయమై ఉప ముఖ్యమంత్రి ఆరాతీశారు. ఎసైన్షియా అడ్వాన్స్‌డ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరు కొనసాగుతున్న ఈ రసాయనిక కర్మాగారానికి ఇద్దరు యజమానులు ఉన్నారు. ఈ యజమానులు ఇద్దరి మధ్యన విభేదాలు కొనసాగుతున్నట్టు అధికారులు తెలియజేశారు. రియాక్టర్ పేలి ఈ ప్రమాదం సంభవించిందని బయటకి ప్రచారం జరుగుతున్నా సాల్వెంట్ ఆయిల్‌ను ఒక అంతస్తు చెలరేగాయని అనంతరం పెద్ద పేలుడుతో ప్రమాదం సంభవించిందని అధికారులు తెలిపారు.

ప్రమాద ప్రాంతాన్ని స్వయంగా వచ్చి పరిశీలించి క్షతగాత్రులను పరామర్శించడానికి రావడానికి ఉప ముఖ్యమంత్రి సంసిద్ధత వ్యక్తం చేసినా సహాయ చర్యలకు ఆటంకం కలుగుతుందన్న అధికారుల సూచనతో ఆ యోచనను తాత్కాలికంగా విరమించుకున్నారు. భారీ స్థాయిలో ప్రమాదం జరగడం 16 మంది ప్రాణాలు కోల్పోవడం 50 మందికి పైగా తీవ్రంగా గాయపడడం తీవ్రంగా కలచివేసిందని పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.

ఉప ముఖ్యమంత్రితో కలెక్టర్ పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మాట్లాడారు. ఒకే ప్రాంతంలో తరచూ ఇటువంటి ప్రమాద ఘటనలు జరుగుతుండటంతో సేఫ్టీ ఆడిట్ ప్రాముఖ్యతపై అదికారులకు సూచనలు చేశారు. ఫ్యాక్టరీలు అగ్ని మాపక శాఖ పెట్రోలియం మరియు పేలుడు పదార్థాల భద్రతా సంస్థ కార్మిక శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించి సేఫ్టీ ఆడిట్ చేపట్టి భద్రత ప్రమాణాలు నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరించాలన్నారు.

## ప్రధాని దిగ్భ్రాంతి

>> సంగతి తెలిసిందే. రియాక్టర్ పేలుడు దాటికి కంపెనీ పైకప్పు కూలిపోవడంతో పాటు, అక్కడ పనిచేసే కార్మికులు 30 నుంచి 50 మీటర్ల దూరం ఎగిరి పడిపోయారు. సుమారు 50 మందికి తీవ్రగాయాలయ్యాయి.

ఓ మహిళా కార్మికురాలి శరీరం చెట్టుకొమ్మకు వేలాడి పేగులు బయటకు వచ్చేసి భయానకంగా కనిపించింది. మంటల్లో కాలిపోయి చనిపోయిన వారికంటే పైకప్పు కూలి శిథిలాల కింద చిక్కుకుని చనిపోయిన కార్మికులే ఎక్కువగా ఉన్నారు. కాలిపోయిన కార్మికుల మృత దేహాలు కొన్ని గుర్తుపట్టలేనంతగా మాడిపో యాయి. మృతుల కుటుంబాలకు కేంద్రం అండగా నిలుస్తుందని ప్రధాని మోడీ ప్రకటించారు.



గురువారం కృష్ణపట్నం పోర్ట్‌లో ఎలక్ట్రికల్ లోడర్‌కు పూజలు జరుపుతున్న దృశ్యం

# పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కృషి
## సిఇఒ జిజె రావు వెల్లడి
## దేశంలోనే మొట్టమొదటి సారి నేడు అదాని కృష్ణపట్నం పోర్ట్ ఎలక్ట్రికల్ లోడర్ ప్రారంభం
### వారం రోజుల్లో మరో రెండు ఎలక్ట్రికల్ లోడర్లు రాక

**ముత్తుకూరు, (నెల్లూరు)ఆగస్టు 22, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ కోసం అదాని కృష్ణపట్నం పోర్ట్ నిరంతరం కృషి చేస్తుందని అదాని కృష్ణపట్నం పోర్టు సిఈవో జిజె రావు వెల్లడించారు. కృష్ణపట్నం పోర్టులో గురువారం ఎలక్ట్రికల్ వోల్వా లోడర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ పోర్టు లేని విధంగా మొట్టమొదటిసారిగా కృష్ణపట్నం పోర్టులో ఎలక్ట్రికల్ లోడర్‌ను ఉపయోగించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎలక్ట్రికల్ లోడర్ వలన కాలుష్య నివారణతో పాటు పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగానే అదాని కృష్ణపట్నం పోర్టు మూడు ఎలక్ట్రికల్ లోడర్‌లను తీసుకొని రావడం జరిగిందని ముందుగా ఒక లోడర్‌తో పని ప్రారంభించడం జరిగిందన్నారు. మరో రెండు లోడర్లు వారం రోజుల్లో కృష్ణపట్నం పోర్టుకు చేరుకుంటాయన్నారు. దేశంలో ఏ పోర్టులో ఎక్కడా లేని విధంగా అదాని కృష్ణపట్నం పోర్టులో ఎలక్ట్రికల్ లోడర్‌లను ఉపయోగించడంలో రికార్డ్ సృష్టించడం జరిగిందన్నారు. ఒక లోడరు గంటకు 18 లీటర్ల డీజిల్ వినియోగించడం జరుగుతుందని దీని వలన ఒక గంటకు 1157.8 కిలోల ఉద్గారాలు వెలువడుతాయని సంవత్సరానికి 424 టన్నులు ఉధారాలను ఎలక్ట్రికల్ వాహనాలతో కాలుష్యం నివారణ జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో అదాని కృష్ణపట్నం పోర్టులో ఎక్కువ శాతం ఎలక్ట్రికల్ వాహనాలను వినియోగించి కాలుష్యం నివారణకు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం జరుగుతుందన్నారు. సుమారు ఒక ఎలక్ట్రికల్ లోడర్ 2 కోట్ల 80 లక్షలు విలువ చేస్తుందని ప్రస్తుతానికి అదాని కృష్ణపట్నం పోర్టులో మూడు లోడర్లు తీసుకురవాడం జరుగుతుందన్నారు. ఒక గంట చార్జింగ్ చేయడం వలన నాలుగు గంటలు నిరంతరంగా లోడర్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఓఓ రాజన్ బాబు, లాజిస్టిక్స్ హెడ్ శ్రీధర్, సేఫ్టీ మేనేజర్ వేణు, టెక్నో కమర్షియల్ హెడ్ రమేష్ బాబు, కోల్ యార్డ్ హెడ్ విజయ మజ్జి, ఈహెచ్‌హెడ్ వేణు గోపాల్ రెడ్డి, రామకృష్ణ, గంగా సతీష్, వివిధ విభాగాలు హెచ్‌ఓడిలు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు వ్యతిరేకించిన విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును వైసిపి రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పార్లమెంటరీ సమావేశంలో వ్యతిరేకించారు. అయితే జాయింట్ పార్లమెంట్ కమిటి ఈ విషయమై వివిధ వాటాదారుల యొక్క అనేక ఆందోళనలు, దాని ప్రస్తుత రూపంలో సభ్యునిగా వైఎస్సార్సీ నేతలనందరిని కలవాలనికోరుతున్నానన్నారు.

కమిటిలో మీ మాట నిలబెట్టుకోండని, ఏదైనాఉంటే మీరు కలిగి ఉన్న ఆందోళనలులేదా అభ్యంతరాలు మీరు అప్పుడు నాకు ఇమెయిల్ చేయవచ్చని వేనుంబాక.విఆర్ అట్‌దిరేటాఫ్ సన్‌సాద్. ఎన్ఐసి.ఇన్‌సమస్యలను కమిటి ముందు ఉంచుతాను ఒక 'విభజన నోట్' ద్వారా ఇది భాగంగా ఉంటుంది. చరిత్రలో ఒక శాశ్వతరికార్డు అన్నారు.

# వెంటనే విధుల్లో చేరండి

>> ఆసుపత్రిలో కీలకప్రాంతాలన్నింటినీచూసి తమ ప్రణాళికలు సిద్ధంచేసుకుంది. వెంటనే రక్షణ సిబ్బందిని పెంచాలని, అన్ని ప్రాంతాల్లో సిసిటివి కెమేరాలు ఏర్పాటుచేయాలని, వైద్యులు, సిబ్బందికి పూర్తి మౌలికవ నరులు ఏర్పాటుచేయాలని ఆదేశాలు జారీచేసామని చంద్రచూడ్ తెలిపారు. కేవలం ఆదేశాలివ్వడమే కాదని, అమలుకు వచ్చేంత వరకూ చూసే బాధ్యత మాదేనన్నారు. ఇదిలా ఉంటే దర్యాప్తుచేస్తున్న సిబిఐ సుప్రీంకు నివేదిక ఇచ్చింది. మొత్తంక్రైమ్‌సీన్‌నే మార్చేసారని సిబిఐ ఆరోపించింది. కేసునమోదుచేసిన ఐదు రోజుల తర్వాత దర్యాప్తు సిబిఐకి అప్పగించారు. ఆసుపత్రికి వెళ్లేసరికిక్రైమ్‌సీన్‌ను మార్చినట్లు గుర్తించామని బాధితురాలి దహనసంస్కారాలు జరిగాక అర్ధరాత్రి సమయంలో ఎఫ్ఐఆర్ నమోదుచేయడం ఆశ్చర్యం కలిగించిందని సిబిఐ నివేదికలో వెల్లడించింది. పోస్టుమార్టంను విడియోతీసేంత వరకూ కుటుంబసభ్యులు యువ వైద్యులు పట్టుబట్టిన తర్వాతనే విడియోతీసారని నివేదికలో ప్రస్తావించారు. ఇదిలా ఉంటే సుప్రీం కూడా తీవ్రప్రశ్నలు వేసింది. శవపరీక్ష జరిగిన 18 గంటల తర్వాత క్రైమ్‌సీన్‌ను సీల్ చేయడం దేనికని చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు. కేసు నమోదులో 30ఏళ్లలో ఇలాంటి లోపాలు చూడలేదని ధర్మాసనం తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేసింది. అలాగే వైద్యులు భద్రతకోసం ఏర్పాటుచేసిన టాస్క్‌ఫోర్స్‌కు సూచనలిచ్చేందుకు ఒక ప్రత్యేక పోర్టల్‌ను ఏర్పాటుచేయాలని వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శికి ఆదేశాలు జారీచేసింది. అన్ని రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల అధికారులు పోలీస్ అధికారులతోచర్చించాలని ఆదేశించింది. తర్వాత ఈకేసు విచారణను సెప్టెంబరు ఐదో తేదీకి వాయిదావేసింది.

**విధుల్లో చేరుతున్నాం: ఎయిమ్స్ ఆర్డీయే**

ఆర్జీకార్ ఆసుపత్రి వైద్యురాలి హత్యాచారం సంఘటనపై తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ గడచిన రెండు వారాలుగా నిరవధిక సమ్మెచేస్తున్న ఢిల్లీలోని ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్లు, సిబ్బంది తమ సమ్మెను విరమించి విధుల్లో చేరుతున్నట్లు ప్రకటించారు. సుప్రీంకోర్టు చేసిన విజ్ఞప్తిని అనుసరించి విధుల్లోకి వస్తున్నట్లు తెలిపారు. గురువారం రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్(ఆర్డీఎ) ఒక ప్రకటన విడుదలచేసింది. సుప్రీంకోర్టు జారీచేసిన హామీలను అనుసరించి వైద్య వృత్తినిపుణులు అందరూ సమ్మెను విరమిస్తున్నట్లు తెలిపింది. సుప్రీంకోర్టు కూడా మాపై నమ్మకం ఉంచండి విధుల్లోకి రండి అని చేసిన విజ్ఞప్తికి ఎయిమ్స్ వైద్యులు స్పందించారు. దేశ శ్రేయస్సు దృష్ట్యా, ప్రజలకు సేవల్లో అంతరాయం కలిగించకూడదన్న లక్ష్యంతో 11రోజుల సమ్మెను విరమిస్తున్నట్లు ఆర్డీయే ప్రకటించింది.

# ఏదీ పరిష్కారం?

>> మండలం కరకంబాడి గ్రామం వద్ద బాలాజీ రిజర్వాయర్‌ను చేపట్టాలని ప్రతిపాదనలు,ఆలోచన వచ్చింది. ఈ ఆలోచనతో ఈ రిజర్వాయర్ పనులు చేపట్టేందుకు శేషాచలం అటవీప్రాంతంలో రిజర్వు ఫారెస్టు అనుమతులు అవసరమయ్యాయి. ఈ అనుమతులకోసం చాలాకాలం కేంద్రప్రభుత్వం నుంచి వేచిచూడాల్సి వచ్చింది. గత తెలుగుదేశం ప్రభుత్వంలోని పాలకమండలి బాలాజీరిజర్వాయర్ నిర్మాణానికి అనుమతులు తీసుకుని చేపట్టింది. అయితే పూర్తిస్థాయిలో పనులు మొదలుకాలేదు. కరకంబాడివద్ద ఈరిజర్వాయర్‌ను 3.082 టిఎంసిల నీటిసామర్థ్యంతో నిర్మిస్తే 1 టిఎంసి తిరుమల తాగునీటి అవసరాలకు మరో 2 టిఎంసిల నీటిని మల్లెమడుగు ప్రాజెక్టుకు పంపి అటు తాగునీరు ఇటు 55వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించే అవకాశంఉంటుందని భావించారు. తిరుమలకు వచ్చే భక్తులకు, స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్‌వాసులకు, హోటళ్లకు, వ్యాపారకేంద్రాలకు నీటి అవసరం ఉంది. ఈ దశలో ఐదు ప్రధాన జలాశయాలతోబాటు కళ్యాణి డ్యామ్, తెలుగుగంగ నీటిని తిరుమలకు సరఫరా చేసుకుంటున్నారు. వీటికి అయ్యే ఖర్చుతో బాలాజీ రిజర్వాయర్ నిర్మించాలని గత తెలుగు దేశం ప్రభుత్వం భావించింది. 2014లో ఉన్న టిటిడి ధర్మకర్తలమండలి కూడా బాలాజీ రిజర్వా యర్ ప్రాజెక్టు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు మొదలుపెట్టారు. 2018నాటికి ఈ రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని అటు ప్రభుత్వం ఇటు టిటిడి యాజమాన్యం భావించినా ఇప్పటికీ పనులు ఆగిపోయాయి. ఈ పనులు ఏ కారణంతో ఆగాయనేది అధికారవర్గాలు సమాచారం ఇవ్వలేక పోతున్నా రిజర్వాయర్‌కు అడుగడుగునా అడ్డంకులు తగిలి ఎండమావిగానే మిగిలిపోయే పరిస్థితి నెలకొంది. 2015లోనూ వర్షాభావ పరిస్థితులు ఎదురై తిరుమలలో నీటి ఎద్దడి ఎదుర్కొన్నారు. 2019లోనే బాలాజీ రిజర్వాయర్ పరిస్థితిని టిటిడి ఇంజనీరింగ్ విభాగం అధికారులు,ప్రభుత్వ నీటపారుదలశాఖ అధికారులతో కలసి పరిశీలించారు. తిరుమలకు భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తకుండా, శాశ్వత పరిష్కారానికి ప్రత్యామ్నాయంగా బాలాజీరిజర్వాయర్ ప్రధానమని భావించారు. 2019వ సంవత్సరంతరువాత వరుసగా ప్రతి ఏడాది వరదలు, బలమైన వర్షాలతో తిరుమలలోని ఐదు ప్రధానజలాశయాలు గోగర్భండ్యామ్, పాపవినాశనం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార తీర్థాలు పూర్తిస్థాయి నీటిసామర్థ్యంతో నిండాయి. ప్రస్తుతం ఈ రిజర్వాయర్లలోని నీరు 120రోజుల వరకు మాత్రమే సరిపోయి నీరు అడుగంటింది.

## వారం - వర్జ్యం

తేది : 23-08-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
చవితి ఉ.10.39,
రేవతి రా.7.53,
వర్జ్యం ఉ.9.00-10.37,
దు.ఉ.8.31-9.21, 2) మ.12.44-1.34
శుభసమయం : ఉ.6.30-7.15,
సా.5.10-5.40
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. చేజారిన విలువైన డాక్యుమెంట్లు లభ్యమవుతాయి.

**వృషభం :** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మిథునం:** సంఘంలో గౌరవ మర్యాదలు పొందుతారు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** సంతానం నుండి కీలక సమాచారం అందుకుంటారు. మీలోని ప్రతిభకు గుర్తింపు పొందుతారు.

**సింహం:** విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సంతానం నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**కన్య :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు. ఉద్యోగులు ఇంక్రిమెంట్లు పొందుతారు.

**తుల :** ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుతుంది. వాహనసౌఖ్యం.

**వృశ్చికం:** రుణబాధల నుండి బయటపడతారు. అందరిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందుతారు.

**ధనుస్సు:** అనుకోని అతిథుల నుండి అరుదైన ఆహ్వానాలు పొందుతారు. విందు, వినోదాలు.

**మకరం:** పెట్టుబడులకు తగిన లాభాల పొందుతారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**మీనం :** నూతన విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. ఉన్నత హోదాల్లోని వారితో పరిచయాలు ఏర్పడుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 233554
2nd Prize Rs.7000/- 04165
3rd Prize Rs.3500/-
04933 11396 19689 25693 42730
43752 55167 63994 71274 97934
4th Prize Rs.200/-
0694 0814 0852 2659 3552
4085 5872 8806 9716 9933
5th Prize Rs.100/-
1646 2678 2830 3430 3550
4056 5229 5403 6234 8465
6th Prize Rs.50/-
0044 1402 3826 5531 6979 8681
0072 1560 3954 5578 7223 8724
0194 1587 4010 5628 7284 8730
0299 1591 4174 5640 7343 8737
0523 2066 4282 5674 7367 9050
0555 2364 4435 5711 7647 9061
0633 2644 4501 5831 7783 9171
0636 2653 4573 5915 7787 9373
0684 3151 4675 6153 7802 9545
0765 3223 4683 6204 7889 9635
0815 3269 4731 6562 7965 9648
0832 3285 4751 6599 7975 9723
1049 3613 5123 6661 8089 9726
1075 3755 5131 6688 8278 9779
1162 3775 5291 6757 8357 9799
1289 3794 5335 6760 8466
1329 3819 5484 6793 8491

KUIL SERIES Dr No:8
1st Prize Rs.100000/- 692755
2nd Prize Rs.7000/- 25601
3rd Prize Rs.3500/-
04103 15365 26951 28888 29850
39709 49774 58792 61744 86715
4th Prize Rs.200/-
0802 0864 3574 4352 4626
4888 5773 6959 8515 9898
5th Prize Rs.100/-
0006 1268 1733 3041 3934
8406 8771 9038 9470 9872
6th Prize Rs.50/-
0000 1764 4114 5748 7010 8639
0149 1819 4172 5791 7047 8721
0209 2022 4212 5801 7086 8898
0287 2083 4226 5832 7102 9004
0314 2121 4237 6151 7154 9068
0423 2161 4515 6154 7216 9076
0432 2342 4613 6291 7358 9236
0544 2585 4781 6500 7368 9302
0569 2719 4869 6708 7461 9334
0914 2853 4907 6830 7513 9338
1080 2898 4996 6878 7561 9341
1160 2918 5031 6894 7887 9625
1368 3263 5319 6908 8125 9643
1378 3381 5331 6917 8177 9821
1610 3640 5462 6933 8243 9858
1717 3851 5465 6969 8338
1760 3969 5671 6970 8436

DEAR SERIES Dr No:8
1st Prize Rs.100000/- 488112
2nd Prize Rs.7000/- 45443
3rd Prize Rs.3500/-
10686 35946 46296 46518 47930
53321 62514 78028 81646 88742
4th Prize Rs.200/-
0248 0468 0474 0485 0514
1210 3112 4243 5931 8641
5th Prize Rs.100/-
0008 1251 3751 4880 5952
7491 8915 9024 9475 9543
6th Prize Rs.50/-
0111 1594 3364 4789 7130 9016
0320 1607 3401 4828 7441 9019
0459 1816 3441 4909 7466 9438
0579 2004 3490 5204 7485 9444
0585 2055 3561 5305 7536 9458
0633 2246 3569 5500 7546 9466
0734 2330 3652 5542 7550 9470
1044 2383 3796 5616 7593 9483
1159 2410 3860 5768 7620 9495
1203 2414 3923 5853 7641 9669
1221 2485 4207 6246 7795 9699
1407 2557 4254 6383 7798 9701
1432 2616 4315 6452 8235 9713
1463 2749 4649 6594 8556 9914
1484 3023 4695 6877 8701 9996
1493 3119 4705 7055 8764
1504 3221 4725 7122 8919

SINGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 422321
2nd Prize Rs.7000/- 33624
3rd Prize Rs.3500/-
20180 31711 49130 51885 62337
67310 69373 83981 93210 98619
4th Prize Rs.200/-
0446 0460 0516 5037 6132
6334 6618 7469 7552 9698
5th Prize Rs.100/-
0091 1807 2274 4345 5124
5333 5997 8295 8387 9822
6th Prize Rs.50/-
0107 1779 3256 5612 6905 8442
0371 1874 3337 5643 6925 8449
0396 1940 3369 5723 7182 8494
0432 2134 3378 5918 7282 8803
0462 2242 3391 5979 7484 9242
0539 2505 3443 6006 7523 9339
0571 2651 3592 6033 7559 9347
0614 2796 3602 6054 7589 9351
0672 2854 3615 6149 7764 9384
0887 2899 3702 6252 7765 9446
0901 2914 3752 6463 7885 9477
1050 2930 4248 6541 7961 9600
1061 3034 4533 6628 8091 9637
1409 3067 4575 6679 8101 9801
1638 3174 4943 6699 8169 9863
1713 3181 5340 6805 8217
1767 3248 5479 6835 8271

ROSA SERIES Dr No:8
1st Prize Rs.100000/- 855623
2nd Prize Rs.7000/- 00014
3rd Prize Rs.3500/-
07195 33631 33809 34552 53530
60140 88198 90048 91619 99263
4th Prize Rs.200/-
0974 2969 3101 3396 4151
4422 4906 5092 5653 8055
5th Prize Rs.100/-
0794 3023 3062 3333 3407
3589 4449 7328 7753 8180
6th Prize Rs.50/-
0009 1692 4091 5637 7159 9087
0124 1711 4230 5704 7317 9136
0570 1842 4415 5790 7862 9170
0803 1870 4442 5837 7992 9178
0839 2109 4511 5853 7998 9183
0898 2351 4541 5894 8021 9264
1080 2425 4610 5901 8077 9314
1175 2445 4715 5971 8275 9377
1223 2476 4732 5998 8288 9431
1255 2745 4853 6115 8296 9524
1330 2966 4948 6150 8368 9534
1331 3240 5075 6259 8565 9617
1395 3418 5120 6319 8588 9711
1476 3494 5192 6553 8872 9752
1513 3549 5297 6902 8922 9754
1527 3614 5348 6978 8989
1670 3775 5608 7095 8999

THANGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 538214
2nd Prize Rs.7000/- 46357
3rd Prize Rs.3500/-
02252 05196 18062 20047 30798
39868 43824 49356 64981 78646
4th Prize Rs.200/-
0181 1222 1648 2463 4481
4717 4889 7460 8947 9410
5th Prize Rs.100/-
1219 1343 4022 5058 5536
5764 8056 9342 9415 9594
6th Prize Rs.50/-
0046 1259 2947 4979 6669 8338
0102 1304 3090 5092 6757 8343
0131 1478 3123 5430 6788 8394
0139 1605 3224 5453 6820 8518
0297 1632 3238 5515 6914 8557
0404 1868 3245 5639 6940 8583
0417 1918 3354 5719 7091 8718
0432 1966 3702 5722 7231 8729
0491 1989 3823 5772 7323 9320
0559 2116 4059 5871 7569 9485
0603 2173 4258 5903 7571 9682
0717 2234 4363 5940 7737 9867
0863 2340 4503 6083 7795 9951
0902 2473 4673 6363 7993 9980
0971 2667 4828 6419 8067 9988
0976 2753 4893 6555 8118
1062 2936 4905 6584 8242

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 472539
2nd Prize Rs.7000/- 94490
3rd Prize Rs.3500/-
01220 21110 55846 57437 60379
61367 61870 71409 72066 92517
4th Prize Rs.200/-
1056 2496 2779 3883 4057
4807 4942 7082 7841 9345
5th Prize Rs.100/-
0918 1756 2224 4356 4755
6795 7921 8608 8916 9432
6th Prize Rs.50/-
0000 1456 3084 5018 6578 8221
0058 1505 3175 5262 6591 8240
0062 1540 3447 5342 6610 8293
0105 1663 3454 5443 6611 8556
0115 1913 3867 5468 6753 8569
0130 1945 3975 5504 7353 8748
0222 1974 4038 5566 7387 8783
0293 2139 4048 5653 7409 8787
0354 2279 4159 5741 7504 8843
0397 2392 4227 5892 7658 8940
0501 2621 4417 5976 7688 9058
0763 2713 4560 6009 7721 9098
1209 2728 4711 6154 7868 9484
1290 2736 4769 6353 7881 9901
1348 2879 4780 6421 7938 9984
1354 3048 4839 6457 7957
1455 3071 4870 6525 8008

KUMARAN SERIES Dr No:8
1st Prize Rs.100000/- 184202
2nd Prize Rs.7000/- 41502
3rd Prize Rs.3500/-
08381 21970 31368 44662 48185
66373 68139 84297 84518 86186
4th Prize Rs.200/-
1163 1180 1965 2472 3522
4761 5545 6092 6135 8816
5th Prize Rs.100/-
0084 0816 0854 1750 2820
2898 4850 6059 7427 7538
6th Prize Rs.50/-
0092 1647 3215 5578 7330 8680
0190 1674 3219 5596 7411 8763
0228 1684 3403 5786 7428 8997
0318 1771 3734 5791 7599 9084
0367 1772 3934 5938 7703 9141
0368 1903 4058 5986 7750 9383
0413 1928 4504 6031 7773 9417
0421 2179 4510 6139 7779 9454
0462 2199 4529 6144 7828 9524
0479 2507 4673 6204 7929 9538
0802 2717 4709 6401 7995 9584
1015 2742 4745 6747 8013 9611
1046 2751 4768 6854 8144 9742
1126 2763 4785 6915 8155 9827
1345 2870 5099 6974 8235 9942
1438 3065 5223 7034 8479
1507 3168 5294 7125 8526

SWARNALAXMI SERIES Dr No:8
1st Prize Rs.100000/- 169616
2nd Prize Rs.7000/- 71508
3rd Prize Rs.3500/-
14738 25236 36259 47314 58408
69161 71774 82409 93472 93831
4th Prize Rs.200/-
0734 1141 2757 4598 4831
5891 7044 7111 8201 9045
5th Prize Rs.100/-
0253 0357 2827 3283 6122
6647 6884 9361 9862 9876
6th Prize Rs.50/-
0234 1471 3447 4432 6504 8224
0375 1515 3510 4800 6859 8411
0444 1668 3537 4902 6883 8510
0493 1770 3606 4946 6940 8559
0498 1993 3626 5207 7541 8792
0588 2036 3642 5475 7629 8821
0647 2135 3770 5497 7656 8996
0657 2138 3800 5516 7690 9001
0816 2384 3894 5549 7701 9050
0904 2399 3910 5571 7721 9321
0950 2527 3969 5814 7738 9467
0970 2599 4005 5889 7879 9669
1034 2762 4145 5894 7884 9685
1042 3345 4146 5974 7934 9892
1202 3372 4230 6262 7952 9926
1261 3384 4256 6388 8106
1368 3430 4351 6460 8111

NALLANERAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 734321
2nd Prize Rs.7000/- 69382
3rd Prize Rs.3500/-
11846 14848 18910 34279 35127
72793 75618 77194 88380 92881
4th Prize Rs.200/-
1036 1241 4037 6394 6909
7539 8735 8821 9104 9398
5th Prize Rs.100/-
1844 2958 3083 4394 4667
4917 5009 6316 8876 9952
6th Prize Rs.50/-
0020 1828 3771 5501 6973 8932
0022 1861 3836 5584 7195 8933
0558 2074 3891 5628 7251 8943
0576 2100 3962 5763 7434 9221
0637 2101 4028 5846 7746 9275
0851 2196 4106 6081 7901 9317
0862 2308 4147 6176 8013 9405
0933 2645 4249 6180 8038 9437
1058 2669 4256 6201 8448 9669
1087 2762 4273 6233 8484 9696
1130 2852 4335 6313 8570 9707
1168 2935 4715 6337 8572 9787
1274 2987 4871 6460 8578 9855
1304 3074 4918 6519 8759 9874
1409 3102 5002 6569 8851 9984
1512 3156 5068 6609 8885
1771 3725 5373 6749 8893

VISHNU SERIES Dr No:8
1st Prize Rs.100000/- 752395
2nd Prize Rs.7000/- 14892
3rd Prize Rs.3500/-
03771 06196 12085 18879 30475
37465 44288 45343 55569 57022
4th Prize Rs.200/-
1433 3171 3660 4513 4851
5653 7901 8429 8625 9302
5th Prize Rs.100/-
1691 3557 3708 3750 6267
6464 6671 7952 8508 8512
6th Prize Rs.50/-
0273 1786 4086 5260 7750 8784
0294 1802 4131 5322 7778 8808
0346 2057 4134 5371 7975 8833
0362 2097 4193 5563 8001 8966
0363 2129 4222 6018 8061 8978
0457 2770 4242 6167 8242 8981
0544 2813 4249 6382 8373 9026
0551 2971 4313 6681 8434 9254
0571 3056 4468 6918 8466 9264
0641 3071 4549 6995 8529 9286
0996 3211 4749 7081 8651 9335
1128 3360 4825 7160 8694 9514
1267 3406 4871 7230 8707 9619
1368 3488 4934 7602 8710 9843
1603 3556 5014 7683 8714 9975
1614 3626 5063 7703 8720
1784 3783 5225 7708 8732

LION SERIES Dr No:8
1st Prize Rs.100000/- 513539
2nd Prize Rs.7000/- 57370
3rd Prize Rs.3500/-
13159 24320 24782 35830 46630
57773 68620 79718 81830 92660
4th Prize Rs.200/-
0310 2012 4047 6136 6239
6365 7071 7548 7968 9454
5th Prize Rs.100/-
1090 1396 1989 2434 2791
3776 5077 7301 8706 8867
6th Prize Rs.50/-
0220 2224 4328 5728 6936 8447
0586 2227 4535 5757 7055 8680
0672 2290 4716 5784 7063 8856
0749 2417 4770 5849 7094 8935
0777 2632 4780 6065 7228 8973
0808 2794 4811 6126 7339 8988
0871 3088 4816 6144 7623 9108
0937 3265 5048 6192 7671 9128
0977 3435 5109 6193 7729 9208
1174 3914 5116 6219 7860 9233
1181 3923 5242 6392 7919 9414
1268 3965 5342 6569 7934 9569
1449 4045 5462 6617 7998 9650
1466 4073 5500 6641 8026 9689
1693 4130 5638 6664 8203 9784
1930 4139 5653 6698 8208
2202 4169 5679 6886 8217

రాజధాని నిర్మాణం, అన్న క్యాంటీన్లకు

# రూ.2 కోట్ల విరాళం

## విరాళాలిచ్చిన దాతలను అభినందించిన సిఎం చంద్రబాబు



రాజధాని నిర్మాణం,అన్న క్యాంటీన్లకు విరాళమందిస్తున్న పారిశ్రామికవేత్తలు

**విజయవాడ ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నక్యాంటీన్ అమరావతి రాజధాని నిర్మాణానికి పలువురు విరాళాలు అందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని బుధవారం సచివాలయంలో కలిసి చెక్కులు అందించారు. విజయవాడకు చెందిన పారిశ్రామిక వేత్త , డీఆర్ఎన్ ఠాగూర్ గ్రూప్ చైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్ అమరావతి రాజధాని అన్న క్యాంటీన్ లకు కోటి రూపాయలు చొప్పున రూ.2 కోట్లు విరాళంగా ఇచ్చారు. కడప జిల్లా పాయసం పల్లెకు చెందిన ఎన్వీ నారాయణ రెడ్డి రాజధాని రూ.10,00,116 ను విరాళంగా అందించారు. రాజధానిలో భాగస్వామ్యం కావాలనే స్ఫూర్తితో, పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్ కు చేయూతను ఇవ్వాలనే మంచి ఆలోచనతో విరాళం ఇచ్చిన రవీంద్రనాథ్ ఠాకూర్ , ఎన్వీ నారాయణ రెడ్డి లను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.

# ఎస్ఇజెడ్ అచ్యుతాపురం ప్రమాదంపై జ్యుడిషియల్ విచారణ కమిషన్ వేయాలి: సిపిఐ ఎమ్ఎల్ లిబరేషన్ డిమాండ్

**విజయవాడ ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖపట్నం జిల్లా అచ్యుతాపురం మండలంలోని స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో భాగమైన ఫార్మా కంపెనీలో ఘోర ప్రమాదం జరిగింది. 17 మంది కార్మికులు మరణించగా 20 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. స్పెషల్ ఎకనామిక్ జోన్స్ దేశంలోనే స్వతంత్ర ప్రత్యేక పాలనీ ప్రాంతాలుగా ఉన్నాయి. ఎలాంటి నియంత్రణ పర్యవేక్షణ లేని ఈ ప్రత్యేక ప్రాంతాలలో కార్మికుల హక్కులను కాలరాయడంతో పాటు పర్యావరణ చట్టాలను ఖాతరు చేయరు అన్నది అందిరికీ తెలిసిన విషయమే. మన దేశంలో బడా కంపెనీలను రెగ్యులేట్ చేసే పర్యవేక్షక సంస్థలు చాలా దుర్భరంగా ఉన్నాయి. మరి ముఖ్యంగా కంపెనీ యొక్క కాలుష్యకారక కార్యకలాపాలు ప్రమాదకరమైన ఆపరేషన్ విషయంలో ఎలాంటి నియంత్రణ రక్షణ లేదు. ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో ఏ కంపెనీకి ఆ కంపెనీ తాన నిబంధనలను పాటిస్తున్నట్టుగా తనకు తానే ఆన్లైన్లో ధృవీకరించుకునే వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఫలితంగా ఈ కంపెనీలు పెద్ద ఎత్తున పర్యావరణ విధ్వాంసానికి పాల్పడడంతో పాటు కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నాయి. అత్యంత ప్రమాదకరమైన ఫార్మా కంపెనీలన్నింటినీ, అధికారంలో ఎవరున్నప్పటికీ సముద్ర తీర ప్రాంతంలోని చాలా సున్నితమైన ప్రాంతాల్లో ఏర్పాట చేస్తున్నారు. అందుకు ప్రధాన కారణం కలుషితమైన కంపెనీ వ్యర్థ జలాలనె ఎలాంటి శుద్ధి చేయకుండా సముద్రంలో వదిలి వేయడం ద్వారా ఈ కంపెనీలు మరింత లాభాన్ని సాధించడానికి వెసులుబాటు కల్పించడమే ఇందుకు ప్రధనా కారణం. ఈ కంపెనీలన్నీ ప్రధాన స్రవంతి రాజకీయ పార్టీలకు ఎన్నికలలో భారీగా నిధులు ఇస్తున్నాయి. గెలిచినతార్వత ఈ కంపెనీలకు ఈ ప్రభుత్వాలు సేవలు అందిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నియమించే విచారణ కమిషన్ల వల్ల ఎలాంటి ఉపయోగం లేదని గతంలో కూడా నిర్ధారణ అయింది. ఇదివరకు జరిగిన ప్రమాదాలలో సైతం ఎవరికి ఎలాంటి శిక్షలు పడలేదు. ఏ కంపెనీ లైసెన్సులు రద్దు కాలేదు. ఇటువంటి ఘటన జరిగినప్పుడు మీడియాలో తమకు వ్యతిరేక ప్రచారం రాకుండా మేనేజ్మెంట్ చేయడం ప్రజలు మరిచిపోయిన తర్వాత విచారణ కమిటీలను అటకెక్కించడం రాష్ట్ర ప్రభుత్వాలకు అలవాటుగా మారింది. ఈ నేపథ్యంలో సిపిఐ ఎమ్ఎల్ లిబరేషన్ పార్టీ ఈ క్రింది డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతుంది. మృతి చెందిన కార్మిక కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కావాలి. మృతి చెందిన వారికి తీవ్రంగా గాయపడిన వారి కుటుంబాలకు 50 లక్షలు చొప్పున గాయపడిన వారికి పాతిక లక్షలు చొప్పున నష్టపరిహారం మంజూరు చేయాలి. గాయపడిన కార్మికులు తిరిగి విధులలోకి చేరేంతవరకు వారి ఆరోగ్య ఖర్చులను కుటుంబ ఖర్చులను ఫార్మ కంపెనీ భరించాలి. అందుకు ఒక ప్రత్యేక ఖాతాను తెరిచి అందులో నిధులను డిపాజిట్ చేయాలి. ఫార్మా కంపెనీల భద్రత పర్యవేక్షణ చేసే అధికారులపై చట్టపరమైన చర్యలను వెంటనే మొదుల పెట్టాలి. ప్రస్తుతం జరిగిన ప్రమాదం మరియు గతంలో జరిగిన ప్రమాదాలపై హైకోర్టు పర్యవేక్షణలో ఒక జ్యుడీషియల్ విచారణ కమిటీని నియమించాలి.

## దస్త్రాలు తగలబెడితే క్రిమినల్ చర్యలు: సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్



**విజయవాడ ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన దస్త్రాలు(డాక్యుమెంట్లు), ఇతర పత్రాలను తగలబెడితే కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దస్త్రాల ధ్వంసం ఘటనలు బయట పడుతున్న నేపథ్యంలో ఆయా శాఖల ఉన్నతాధికారులకు సీఎస్ ప్రత్యేక ఆదేశాలిచ్చారు. అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకుండా, కారణాలు నమోదు చేయకుండానే దస్త్రాలను ధ్వంసం చేస్తున్నారన్నారు. కార్యాలయ పత్రాలు దస్త్రాల నిర్వహన ధ్వంసానికి సంబంధించి జిల్లా ఆఫీస్ మాన్యువల్ 13, సెక్రటేరియట్ ఆఫీస్ మాన్యువల్ 17 నిబంధనలను అన్ని శాఖలు అనుసరించాలి. రికార్డుల ధ్వంసానికి అనుమతి ఇచ్చే ముందు పత్రాలు, రికార్డులన్నింటినీ అధీకృత అధికారి పరిశీలించాలి. వాటన్నింటిని తిరిగి పొందేందుకు వీలుగా స్కాన్ చేసి, సర్వర్లు, హార్డ్ డిస్కుల్లో నిక్షిప్తం చేయాలి. తర్వాత సంబంధిత అధికారి సమక్షంలో ముక్కలుగా చేయాలి. పత్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ దహనం చేయొద్దు. ఇలా చేస్తే అనుమానిత చర్యగా పరిగణించాలి. బాధ్యులైన వారిపై కఠినంగా వ్యవహరించడంతోపాటు క్రమశిక్షణా చర్యలు చేపట్టాలి. నేరపూరిత ఉద్దేశంతో చేసినట్లు భావిస్తే క్రిమినల్ చర్యలు ప్రారంభించాలి అని సీఎస్ ఆదేశించారు.

## పద్మవిభూషణ్ చిరంజీవికి సిఎం చంద్రబాబునాయుడు జన్మదిన శుభాకాంక్షలు



**విజయవాడ.ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** మెగాస్టార్ పద్మవిభూషణ్ చిరంజీవికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు." ఎక్స్" వేదికగా సీఎం చంద్రబాబుకు బర్త్‌డే విషెస్ చెబుతూ స్వయంకృషితో చలనచిత్ర రంగంలో ఎన్నో విజయాలను అందుకుని, అద్భుతమైన పాత్రలు పోషించిన చిరంజీవి వెండితెర ఆణిముత్యమన్నారు. తరాలు మారినా చెక్కు చెదరని ప్రేక్షాభిమానం ఆయన సొంతమని పేర్కొన్నారు. ఆయన స్థాపించిన ఐ బ్యాంకు, బ్లడ్ బ్యాంక్‌లు తనలోని మానవత్వానికి నిదర్శనమన్నారు. చిరంజీవి మరెన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పేరు సార్ధకం చేసుకునేలా ఆయన చిరంజీవిగా ఉండాలని, భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నట్ట చంద్రబాబు " ఎక్స్" చేసిన ట్వీట్:లో పేర్కొన్నారు. సినిమా కథనాయకులు సామాజిక సేవలో విరివిగా రావడానికి ఒక ట్రెండ్‌సెట్ చేయడంలో చిరంజీవి మార్గదర్శకునిగా నిలిచారన్నారు.

## ఆపద్బాంధవుడు అన్నయ్య: పవన్ కళ్యాణ్



**విజయవాడ ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** నా దృష్టిలో ఆపద్బాందువుడు అన్నయ్య చిరంజీవి. అన్నయ్య పుట్టిన రోజు సందర్భంగా ప్రేమపూర్వక శుభాకాంక్షలు ఆపత్కాలంలో ఉన్న ఎందరికో ఆయన సహాయం చేయడం నాకు తెలుసు. అనారోగ్యం బారనిపడినవారకి ప్రాణదానం చేసిన సందర్భాలు అనేకం. కొందరికి చేసిన సాయం మీడియా ద్వారా బాహ్య ప్రపంచానికి తెలిస్తే మరెన్నో సహాయాలు గుప్తంగా మిగిలిపోయాయు. కావలసిన వారి కోసం ఆయన ఎంతవరకైనా తగ్గుతారు. అభ్యర్థిస్తారు. ఆ గుణమే చిరంజీవి సుగుణ సంపన్నునిగా చేసిందేమో! గత అసెంబ్లీ ఎన్నికల కీలక దశకు చేరుకున్న తరుణంలో అయిదు కోట్ల రూపాయల విరాళాన్ని జనసేనకు అందజేసి, విజయాన్ని అందుకోవాలని మా ఇలవేలుపు ఆంజనేయుని సాక్షిగా చిరంజీవి ఆశీర్వదించారు. ఆయన ఆ రోజున ఇచ్చిన నైతిక బలం నైతిక మద్దతు జనసేనకు అకండ విజయాన్ని చేకూర్చాయి. అటువంటి గొప్ప దాతను అన్నగా ఇచ్చినందుకు ఆ భగవంతునికి సదా కృతజ్ఞుణ్ని తల్లి లాంటి మా వదినమ్మతో ఆయన చిరాయుష్షుతో ఆరోగ్యవంతంగా జీవించాలని ఆ దేవదేవుణ్ని మనసారా కోరుకుంటున్నాను.

## మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి

### - నిరసన గళం విప్పిన రైల్వే మజ్దూర్ యూనియన్..



మహిళా డాక్టర్ అత్యాచారం హంతకులను కఠినంగా శిక్షించాలని ఆందోళన చేస్తున్న రైల్వే మజ్దూర్ యూనియన్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 22 ప్రభాతవార్త** ప్రభుత్వ కార్యాలయాల్లో, వైద్యాలయాలలో పని చేస్తున్న మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి యస్.విజయ్‌కుమార్, సహాయ కార్యదర్శి అశ్వినీలు డిమాండ్ చేశారు. కలకత్తాలోని ఆర్‌జికార్ ఆసుపత్రిలో ఈ నెల 09న ఓ మహిళా ట్రైనీ డాక్టర్‌ను అత్యాచారం, హత్య సంఘటనకు నిరసనగా స్థానిక డిఆర్ఎం కార్యాలయం ఎదుట మజ్దూర్ యూనియన్ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. రోజురోజుకు జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయని కలకత్తాలోని ఆర్జికార్ ఆసుపత్రిలో పిజి శిక్షణ పొందుతున్న మహిళా డాక్టర్‌పై జరిగిన అతి భయంకరమైన కిరాతక, పాశవిక దాడే నిదర్శనమని, ఈసంఘటనతో యావత్తు దేశ ప్రజలు సిగ్గుతో తలదించుకోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. విధినిర్వహణలో ఉండే మహిళ సిబ్బందికి పూర్తి రక్షణ, భద్రతలను కల్పించాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ముక్తకంఠంతో డిమాండ్ చేసింది. అత్యాచారం కేసు నింధితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది. దేశంలో నిత్యం ఎక్కడో ఒక చోట మహిళలపై చిన్నారులపై కామాందులు దాడులకు పాల్పడుతున్నారన్నారు. నిర్భయ, దిశ వంటి చట్టాలు అమలులో ఉన్నప్పటికీ మహిళలపై అత్యాచారాలు, హత్యలు ఆగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు పని చేస్తున్న కార్యాలయాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, రక్షణ భద్రతను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఆసుపత్రి వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది, వివిధ విభాగాలలో పని చేస్తున్న మహిళలు, మజ్దూర్ యూనియన్ డివిజనల్ కోశాధికారి శ్రీనివాస శర్మ, రైల్వే పెన్షన్ సంక్షేమ సంఘం డివిజనల్ కార్యదర్శి మస్తాన్‌వలీ, మజ్దూర్ యూనియన్ మహిళా విభాగం ప్రతినిధులు వరలక్ష్మి, విజయభాయి, జసంత, రోహిణి, అనితా, త్రివేణి, సరస్వతి, వివిధ బ్రాంచిలకు చెందిన ప్రతినిధులు, నాయకులు, అధిక సంఖ్యలో మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దొంగకొట్టేసింది రూ.25లక్షలు, పోలీసులు నొక్కేసింది రూ.6లక్షలు

**విజయవాడ ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామ వద్ద చోరీ సొత్తుతో పరారవుతున్న లారీ క్లీనర్‌ను పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి నుంచి రూ.18.52 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఇది మీడియాకు పోలీసులు వెల్లడించిన కథనం,వారు చెప్పిన సమాచారాన్ని నందిగామ పోలీస్ స్టేషన్‌లో నిందితుడిని ఏసీపీ రవికిరణ్ మీడియా ముందు ప్రవేశపెట్టారు. అనంతరం ఏసీపీ కేసు వివరాలను వెల్లడించారు. తెలంగాణలోని మధిర నుంచి ఈ నెల 17న లారీలో 300 బస్తాల మిర్చిని చత్తీస్‌గడ్‌లోని బిలాస్‌పూర్ తీసుకెళ్లారు. అక్కడ విక్రయించిన అనంతరం లారీ డ్రైవర్ షేక్ ఖయ్యూం ఆ డబ్బుతీసుకుని క్లీనర్ పల్లెపోగు కోటేశ్వరరావుతో కలిసి బయల్దేరాడు. అనంతరం క్లీనర్ 18.52 లక్షలతో పరారయ్యాడు. దీంతో నందిగామ పోలీసులకు లారీ డ్రైవర్ ఫిర్యాదు చేశారువెంటనే అప్రమత్తమైన పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. నందిగామ ఆటో స్టాండ్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న క్లీనర్ కోటేశ్వరరావును పట్టుకుని నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు నందిగామ స్టేషన్ ఎఫ్ఐఆర్ నమోదు.ఇంత కథ నడిచిన తరువాత అసలు విషయం బయటకు వచ్చింది.నిందితుడు పల్లెపోగు చోరీ చేసిన సొత్తు రూ.25లక్షలని విచారణలో వెల్లడ యింది.మిగిలిన సొమ్ము ఏమైందని ఆరా తీస్తే నిందితున్ని చెక్ పోస్టు దగ్గర పట్టుకున్న పోలీసు సిబ్బంది రూ.6లక్షలు కాజేసి తమ జేబుల్లోకి తోసేసారు.మొత్తం అయిదుగురు పోలీసు అధికారులు కంచె చేను మేసిన చందంగా వ్యవహరించరన్న నగ్న సత్యం వెల్లడి కావడంతో ఏసీపీ రవికిరణ్ ముక్కున వేలేసుకున్నారు.విషయం బయటకు పొక్కటంతో డబ్బు నొక్కేసిన పోలీసు చోరాగ్రేసులు ఆ మొత్తాన్ని తిరిగి ఇచ్చేసారు. దీంతో చోరీ సొత్తు మొత్తం రూ.25లక్షలు స్వాధీనం అయింది. సాంకేతికంశాలను పరిశీలించిన మీద ఈ మొత్తాన్ని బాధితులకు అందజేస్తామని ఏసీపీ రవికిరణ్ వెల్లడించారు.ఈ కేసులో ఘనత వహించిన పోలీసులపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేసారు.

## రూ.18.52 లక్షలతో పారిపోతున్న నిందితుడిని పట్టుకున్న పోలీసులు

**విజయవాడ ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామ వద్ద చోరీ సొత్తుతో పరారవుతున్న లారీ క్లీనర్‌ను పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి నుంచి రూ.18.52 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నందిగామ పోలీస్ స్టేషన్‌లో నిందితుడిని ఏసీపీ రవికిరణ్ మీడియా ముందు ప్రవేశపెట్టారు. అనంతరం ఏసీపీ కేసు వివరాలను వెల్లడించారు. తెలంగాణలోని మధిర నుంచి ఈ నెల 17న లారీలో 300 బస్తాల మిర్చిని చత్తీస్‌గడ్‌లోని బిలాస్‌పూర్ తీసుకెళ్లారు. అక్కడ విక్రయించిన అనంతరం లారీ డ్రైవర్ షేక్ ఖయ్యూం ఆ డబ్బుతీసుకుని క్లీనర్ పల్లెపోగు కోటేశ్వరరావుతో కలిసి బయల్దేరాడు. అనంతరం క్లీనర్ 18.52 లక్షలతో పరారయ్యాడు. దీంతో నందిగామ పోలీసులకు లారీ డ్రైవర్ ఫిర్యాదు చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. నందిగామ ఆటో స్టాండ్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న క్లీనర్ కోటేశ్వర రావును పట్టుకుని నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేశారు అని ఏసీపీ తెలిపారు.

## నేడు ఘనంగా జాతీయ స్పేస్ దినోత్సవం

### - ఇస్రో కేంద్రాలతో పాటు పలుచోట్ల కార్యక్రమాలు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 22 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చంద్రయాన్-3 ప్రయోగ విజయాన్ని జాతీయ స్పేస్ దినోత్సవంగా ప్రకటించిన తర్వాత ఇప్పటికే వాడవాడలా విజయోత్సవాలు నిర్వహించారు. సరిగ్గా గత ఏడాది ఆగస్టు 23న చంద్రయాన్-3లోని ల్యాండర్, రోవర్‌లు చంద్రుని దక్షిణ ధ్రువంపై కాలుమోపిన సమయం గుర్తుంచుకొని జాతీయ స్పేస్ దినోత్సవాన్ని ప్రధాని మోడీ ప్రకటించారు. అనంతరం పార్లమెంటుకు ఎన్నికలు జరగడం, తిరిగి మోడీ ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కొలువుదీరడంతో భారత అంతరిక్ష పరిశోధనపై మరింత దృష్టి పెట్టారు. ఒకవైపు రాకెట్ ప్రయోగాలు, మరోవైపు గగన్‌యాన్ ఏర్పాట్లు, పరిశోధనలతో పాటు చంద్రయాన్-3 విజయోత్సవాలు నిర్వహించారు. సాధారణంగా ఇస్రో ఆధ్వర్యంలో అక్టోబర్ మాసంలో అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా జరిగే కార్యక్రమం అయితే మన సత్తా చంద్రుని దక్షిణ ధ్రువంపై చాటి చెప్పడంతో భారత అంతరిక్ష పరిశోధన తలెత్తుకొని తిరిగేలా చేసింది. ఈ రోజును గుర్తుంచుకొని శాస్త్రవేత్తలకు దేశమంతా సలాములు కొడుతూ విజయోత్సవాలు జరిపారు. ఇందుకోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి ఆయా ఇస్రో కేంద్రాల డైరెక్టర్ల ఆధ్వర్యంలో ఎంపిక చేసిన పట్టణాలు, నగరాలు, విశ్వవిద్యాలయాల్లో దేశ వ్యాప్తంగా వందల కార్యక్రమాలు జరిపారు.

# తిరుమల సమాచారం

## ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు కోటి విరాళం



**తిరుమల,ఆగస్ట్ 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకువచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా నాణ్యతతో అన్నప్రసాదాలు వడ్డిస్తున్న ఎస్వీఅన్న ప్రసాదం ట్రస్ట్‌కు దాత కోటిరూపాయలు విరాళమిచ్చాడు. గురువారం ఉదయం కాకినాడకు చెందిన ప్రసన్నకోట విరూపా పవర్ ప్రాజెక్ట్సు ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు 1,00,01,116 రూపాయలు చెక్కును టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి:మంత్రి ఆనంరామనారాయణ



**తిరుమల,ఆగస్ట్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా, సస్యశ్యామలంగా ఉండాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి ఆనంరామనారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాన్, మంత్రి నారాలోకేశ్ ఆధ్వర్యంలో అన్ని సంక్షేమం దిశగా అడగులు వేస్తున్నారన్నారు. గురువారం వేకువజామున సినీనటుడు చిరంజీవితో కలసి మంత్రి ఆనం ఆలయంలోనికి చేరుకున్నారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## శ్రీవారి సన్నిధిలో సినీనటుడు చిరంజీవి

### పుట్టిన రోజున స్వామివారి ఆశీస్సులందుకోవడం సంతోషం



**తిరుమల,ఆగస్ట్ 22ప్రభాతవార ప్రతినిధి:** సినీనటుడు, మాజీ కేంద్ర మంత్రి పద్మవిభూషణ్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా గురువారం వేకువజామున కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులందుకున్నారు. వేకువజామున నటుడు చిరంజీవి, తల్లి అంజనాదేవి, సతీమణి సురేఖ, కుమార్తె శ్రీజ, మనవరాళ్ళతో కలసి ఆలయంలోనికి చేరుకుని స్వామివారి సుప్రభాతసేవలో పాల్గొన్నారు. చాలాకాలం తరువాత శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకోవడంతో సంతోషంగా ఉందని చిరంజీవి తెలిపారు. టిటిడి ఆలయ అధికారులు,తిరుపతి ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు, జనసేననేత డాక్టర్ హరిప్రసాద్, కిరణ్‌రాయల్ స్వాగతం పలికారు, టిటిడి డిప్యూటీ ఇఒ భాస్కర్, విఎస్ఒ అల్లంసురేంద్ర, ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి శేషవస్త్రం,శ్రీవారి చిత్రపటం బహుకరించారు. దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చిన చిరంజీవిని చూసేందుకు భారీగాఅబిమానులు ఎగబడ్డారు. ఆయనతో కలసి సెల్ఫీలు తీసుకునేందుకు భక్తులు ,అభిమానులు ఆసక్తిచూపారు. తిరుమల డిఎస్పీ విజయశేఖర్,1టౌన్ సిఐ విజయకుమార్, 2టౌన్ సిఐ సత్యనారాయణ గట్టి భద్రత కల్పించారు.

## శ్రీవారి సేవలోనందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర



**తిరుమల,ఆగస్ట్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు సంతోషంగా ఉండాలని, అందరికీ శ్రీవారి ఆశీస్సులు మెండుగా కలగాలని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో సినీనటుడు ,ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, సినీనటి దివి, చిరంజీవి కుమార్తె శ్రీజ కుటుంబంతో కలసి వేంకటేశ్వరస్వామిని వేర్వేరుగా దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.


## తెలుగు ప్రజలు సంతోషంగా ఉండాలి :ఎంపి కలిశెట్టి , జయరాం



**తిరుమల,ఆగస్ట్ 22ప్రభాతవార్త పతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని గురువారం ఉదయం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, మాజీ ఎంఎల్‌సి బాబూరాజేంద్రప్రసాద్, మాజీమంత్రి జయరాం కుటుంబం దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శిల్పగురు అవార్డు గ్రహీత విదేశ పర్యటన

### దేశం నుంచి ఐదుగురు కళాకారుల ఎంపిక



**శ్రీకాళహస్తి,ఆగస్టు 22 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలను మిక్కిలి ఇనుమడింపజేసిన కలంకారి కళాకారుడు శిల్పగురు అవార్డు గ్రహీత వేలాయుధం శ్రీనివాసులురెడ్డికి విదేశీపర్యటన అవకాశం లభించింది.ఈ మేరకు భారత ప్రభుత్వం భారతదేశం నుంచి ఐదు మంది హస్తకళల కళాకారులకు విదేశీ పర్యటన అవకాశం లభించింది. కళాకారులను ఫ్రాన్స్ దేశంలోని విల్లిపింట్‌కు పంపుతున్నారు. భారత దేశం హస్తకళలకు నిలయం. మన పురాతన సంప్రదాయం,సంస్కృతికి అద్దం పట్టే కళలు విరాలజిల్లుతున్నాయి. భారత ప్రభుత్వంతో పాటు తెలుగురాష్ట్రాలు కళాకారులను ప్రోత్సహించుటకు కళలను ఆదరించుటకు ప్రతిఏడాది ప్రోత్సహాక అవార్డులతో సత్కరిస్తున్నారు.ప్రతిఏడాది కేంద్ర ప్రభుత్వం జాతీయ అవార్డు,పద్మశ్రీ,పద్మభూషణ అవార్డులను ప్రకటిస్తూ కళాకారులను ఆదరించే వారు.దాంతో కళాకారులు తమ కళల పట్ల ఇనుమడింపజేసే ఉత్సాహంతో కొత్త కొత్త ఆవిష్కరణలకు తెరతీస్తున్నారు. భారత దేశం నుంచి ఐదుగురు కళాకారులకు విదేశీ పర్యటన అవకాశం కల్పించారు.విదేశీపర్యటనకు ఆంధ్ర ప్రదేశ్ నుంచికలంకారి కళాకారునికి కర్నాటక నుంచి ఉడ్‌కార్వింగ్ కళలకు, జమ్మూ-కాశ్మీర్ నుంచి శాలువలు, జైపూర్ నుంచి ఇత్తడిపై నగిషిలకు హర్యాన నుంచి లేస్ కళాకారులకు అవకాశం కల్పించారు.కళాకారులు శ్రీనివాసులురెడ్డి,గజేంద్రసోని,శివకుమార్ పరశురామయ్య, ఇజాజ్ అహ్మద్‌జూ, రాజేంద్ర ప్రసాద్‌బుందేవాల్‌లను ఎంపిక చేసినట్లు ఉత్తర్వులు జారి చేసారు.

వార్త

అసంభవమైన గొప్ప వాగ్దానం కంటే చిన్నచిన్న మంచి పనులు మెరుగైనవి.

- మెకాలే

# భద్రతలోపం.. కార్మికులకు శాపం!

పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగులకు ఉపాధి కల్పనపెరుగుతుందని, ఉత్పత్తిరంగం వృద్ధితోనే ఆదేశం అయినా ఏరాష్ట్రం అయినా అభివృద్ధి పథంలోకి వెళుతుందన్న నినాదంతో వస్తున్న ప్రభుత్వాలు పరిశ్రమల్లో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. పెట్టుబడులతో రావాలని, తమరాష్ట్రంలో అపార అవకాశాలున్నాయని చెప్పే ప్రభుత్వాలు తీరా అత్యంతప్రమాదకర పరిశ్రమల ఏర్పాటులో తగిన భద్రతా ప్రమాణాలు పాటించక పోవడంవల్ల తరచూ ప్రమాదాలు జరగడం, విలువైన కార్మికుల ప్రాణాలుగాలిలో కలిసిపోవడం జరుగుతోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లా అచ్యుతా పురం సెజ్‌లో జరిగిన రియాక్టర్ పేలుడు ఈ కోవకు చెందినదే. ఫార్మా సెజ్‌లో ఉన్న ఎస్సెన్షియా ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిపోవడంద్వారా భారీ పేలుడు సంభవించి ఆ ధాటికి భవనం సైతం చెల్లాచెదరయింది. శిథిలాలకింద చిక్కుకుని 17 మంది కార్మికుల విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. మరో 60 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద తీవ్రతకు కార్మికుల శరీరాలుముక్కలయి గాలిలోకి ఎగిరాయి. ఆప్రాంతంలోని చెట్లపై వేలాడాయి. మరికొన్ని శిథిలాల కింద పడి ఉన్నాయి. భద్రతా లోపాలవల్లనే ఇలాంటిప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. నాలుగేళ్లక్రితం విశాఖలోని ఎల్జీపాలిమర్స్ లో కూడా ఇదేతరహా ఘటన జరిగి 12 మంది మృతిచెందారు. ఆతర్వాత అప్పటి ప్రభుత్వం పారిశ్రామిక భద్రతపై ప్రత్యేక కమిటీ వేసి నివేదిక తెప్పించింది. మొత్తం 121 పరిశ్రమల్లో భద్రతాపరమైన లోపాలున్నట్లు తేలింది. నోటీసులు జారీచేసి 29 పరిశ్రమలపై కేసులునమోదుచేసినా పరిస్థితి మళ్లీ యథా తథంగానే కొనసాగుతోంది. ఇందుకు సంబంధించి 20 సూత్రాల ఫార్ములాను అమలుచేస్తూ 16 పాయింట్లకు పైగా వస్తేనే సంతృప్తికరంగా ఉన్నట్లు తేల్చింది. కానీ ఇపుడు ఇతరసెజ్‌ల్లో కూడా అవేమీ కనిపించడంలేదు. అత్యంత కీలకమైన, ప్రమాదకరమైన రసాయనాలు, ఫార్మా పరిశ్రమల్లో పనిచేసే ఉద్యోగులకు, కార్మికులకు ఆరోగ్యకరమైన పనివాతావరణం కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యాలదే. అందుకు సంబంధించి ప్రభుత్వ పరిధిలోని కార్మిక సంక్షేమశాఖ కీలక బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. తెలంగాణలో సైతం షాద్ నగర్, హత్నూర ఫ్యాక్టరీల్లో ఇలాంటిప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కార్మికశాఖతో పాటు ఫ్యాక్టరీలు, బాయిలర్స్ పరిశ్రమలు వంటివి కూడా వీటిని పర్య వేక్షిస్తాయి. ప్రత్యేకించి ఫార్మా, కెమికల్ పరిశ్రమల్లో రియాక్టర్లవద్ద ఉష్ణోగ్రతలు, గేజ్‌లు సక్రమంగా పని చేస్తున్నాయో లేదో తప్పని సరిగా సమీక్షించాలి. కీలకమైన ప్రాంతాల్లో నిపుణులకే బాధ్యతలు అప్పగించాలి. ఇతర రాష్ట్రాలనుంచి వచ్చినవారే ఇపుడు ఇలాంటిపరిశ్రమల్లో ఎక్కువ మంది పనిచేస్తున్నారు. కొత్తవారికి ఈ విధులు ఇవ్వడం మానుకోవాలి. సుమారుగా 2012 నుంచి కూడా ఎక్కువగా రసాయన పరిశ్రమల్లోనే ఈప్రమాదాలు సంభవిస్తు న్నాయి. జీవనోపాధికోసం వచ్చిన కార్మికులు, ఉద్యోగుల విలువైన ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. కేవలం పరిహారం ఇచ్చేసి చేతులు దులిపేసుకోవడానికే పరిమితం అవుతున్న ప్రభుత్వాలు ఈప్రమాదాలకు మూల కారణాల ను అన్వేషించడంలేదనే స్పష్టం అవుతోంది. హెచ్‌పిసి ఎల్, ఎల్జీపాలిమర్స్, ఎస్సెన్షియా ఇలా చెప్పుకుంటూ పోతే అన్నీ ఫార్మా సెజ్‌లలోనే జరుగుతున్నాయి. ఔష ధాల తయారీకి వినియోగించే రసాయనాల మిశ్రమం ప్రక్రియలోనే ఈ రియాక్టర్లు పేలుతున్నాయి. ప్రమాద తీవ్రతను పరిగణన లోనికి తీసుకుని ఫ్యాక్టరీ బయటి ప్రాంతంలో కూడా నిర్దిష్టమైన దూరం వరకూ జాగ్రత్తలు పాటిస్తారు. కానీ అవన్నీ గాలిలో కలిసిపోయాయి. దీనికి తోడు జిల్లాల విభజనతో నైసర్గిక స్వరూపమే మారి పోయింది. ఆఫ్‌సైట్ అత్యవసర ప్రణాళికలు ఇప్పటికీ సక్రమంగా లేవనే తెలుస్తోంది. ప్రమాదాల సమయంలో సరైన వైద్య చికిత్సలకోసం కెజిహెచ్‌కే రావాల్సి వస్తోంది. ఇలాంటి ప్రమాదకర రసాయనాల ప్రాంతంలో ప్రభుత్వాలు విధిగా అన్నివసతులతో కూడిన ఆసుపత్రులు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు అటకెక్కిపోయాయి. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న చందంగా అటు అధి కార యంత్రాంగం ఇటు పాలక ప్రభుత్వాలు కూడా వ్యవహరిస్తున్నాయి. ఈపార్టీ ఆపార్టీ అని కాదు ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఇదే తంతు కొనసాగుతోంది. ప్రమాదాలు కూడా ఎక్కువగా ఉమ్మడి విశాఖ జిల్లాలోనే జరిగాయి. వరుసగా చూస్తే అచ్యుతాపురం, పరవాడ సెజ్‌లలోనే అందులోనూ ఫార్మా సెజ్‌లలోనే చోటుచేసు కున్నాయి. భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమలనుంచి వివరణ కోరడంతోపాటు అవసరమైతే వాటి లైసెన్సులు రద్దుచేయాలి. ఫ్యాక్టరీలు మూసివేత దిశగా కఠిన కార్యా చరణ అమలుచేయకపోతే సమీప నివాసిత ప్రాంతా ల్లోని ప్రజలకు సైతం జీవన భద్రత కొరవడుతుంది. ఇప్పటికే ఈరసాయనాల కారణంగా ఊపిరితిత్తుల వ్యాధులు, ఇతరత్రా అపస్మారక స్థితికి చేరుకుని అనేక శారీరక రుగ్మతలకు లోనవుతున్న ప్రజలు కోకొల్లలు. ఇందుకు ప్రభుత్వాలే బాధ్యత వహించాలి. కేవలంపరిహారంతో సరిపెట్టుకోకుండా ముందు పరిశ్రమల ప్రాంతాల్లో ఏర్పాటయిన భద్రతాప్రమాణాలపై సమీక్ష చేయాలి. కనీసం ఇప్పటినుంచయినా పాలక ప్రభుత్వాలు ఈ ప్రత్యేక సెజ్‌లలోని పరిశ్రమల్లో అమలుచేస్తున్న భద్రతాప్రమాణాలపై దృష్టిసారించాలి. లేనిపక్షంలో ఆ పరిశ్రమల చుట్టూ 30 కిలోమీటర్లవరకూ కాలుష్యంతో ప్రజల మనుగడ సైతం కష్టం అవుతుందని గ్రహించాలి.

ఒక వ్యక్తి పవిత్రమైన ఆలోచనలతో మాట్లాడినా, లేక పనిచేసినా ఎప్పటికీ అతనిని విడువని నీడలాగా ఆనందం అతని వెన్నంటే ఉంటుంది.



గౌతమ బుద్ధుడు

ఒక పని అంటే గానీ, లేదా దాని వల్ల కలిగే ఫలితాలంటే గానీ భయపడి, ఆ పని చేయడాన్ని మానుకోవడం చాలా చిన్నతనం.



మహాత్మాగాంధీ

# ప్రజావాక్కు



## సురక్షితమైన ఆస్పత్రులు సామాజిక బాధ్యత

కోల్‌కత్తాలో ప్రభుత్వ వైద్య కళాశాలలో డ్యూటీలో ఉన్న వైద్యురాలిహత్యోదంతంపైసుప్రీంకోర్టు తనకుతానే సుమోటోగాస్పందించడం,వైద్యులరక్షణాంశంపై జాతీయ టాస్క్ ఫోర్స్ నియమించడం ముదావహం. హీనమైన నేరంపై సత్వరందర్యాప్తు జరిపి, దోషుల్ని బోనెక్కించడం, బాధిత కుటుంబానికి ఊరట నివ్వడం ఎంతముఖ్యమో, ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా నివారణా చర్యలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యం. వైద్యులు, ఆస్పత్రి సిబ్బందిపై దాడుల్ని నివారించేలా కఠినమైన చట్టాలు ఉండడంతోబాటు, ఆ చట్టాల ద్వారా వెంటనే న్యాయం జరుగుతుందని, తప్పు చేసిన వారికి శిక్ష పడక తప్పదని వ్యవస్థ తన పనితీరుద్వారా హెచ్చరించాలి. పరిస్థితి చక్కదిద్దడానికి సమగ్రమైన కార్యాచరణకావాలి. ఇది సామాజికబాధ్యత.అందులోపెద్దపాత్రకేంద్ర,రాష్ట్రాలప్రభుత్వాలది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం అచ్చుతాపురం ఫార్మాసెజ్‌లో రియాక్టర్ పేలిన ఘటనలో 18 మంది మృతి చెందడం బాధాకరం. ఫార్మా సెజ్‌లోని ఎసెన్షియా అడ్వాన్స్‌డ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. రసాయనం లీక్ అయి ద్రావకం ఎలక్ట్రిక్ ప్యానల్ మీద పడి సుమారు ఇరవై మంది కార్మికులు మరణించడం అందరినీ కలచివేస్తోంది. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలి. మృతుల కుటుంబాలకు కోటి వరకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## క్రీడా యూనివర్సిటీ గొప్ప నిర్ణయం

గతంలో ఎన్నడూలేనివిధంగా ఈ ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీటవేసింది. రాష్ట్రంలో క్రీడాయూనివర్సిటీ స్థాపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించడం జరిగింది. దీంతో మన దేశంలో,రాష్ట్రంలోఎందరో క్రీడాకారులను వెలికితీయవచ్చు. వారిని మరింత మెరుగులు దిద్దవచ్చు. ఇది నిరుపేద క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

-శ్రీష్టి శేషగిరి, సికింద్రాబాద్

## బలవంతపు బదలీలు వద్దు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధ్యాయుల పని సర్దుబాటు అసమంజసంగా, తప్పుల తడకగా జరుగుతోంది. కొన్ని మండలాల్లో ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు ఉపాధ్యాయులు మిగులు ఉన్నప్పటికీ వారిని డివిజన్ స్థాయిలో సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేయకుండా, మెదడాలజీ ఉన్నది అనే సాకుతో ఎస్జిటిలనుబలవంతంగా హైస్కూల్స్‌కు పంపటం అనేది సమంజసం కాదు. ఉన్నత తరగతుల బోధన అనుభవం లేని ఎస్జిటి ఉపాధ్యాయులు ఇప్పటికిప్పుడు ఉన్నత తరగతులు బోధించడం కష్టం. ఉపాధ్యాయుల ఐచ్ఛికాన్ని పరిగణనలోకి తీసుకోకుండా మేధడాలజీ ఉన్నదన్న కారణంతో బలవంతంగా ఆప్షన్ తీసుకోవాల్సిందేనని అధికారులు హుకుం జారీ చేయడం న్యాయ సమ్మతంకాదు. కాబట్టి ప్రస్తుతం పనిసర్దుబాటు ఆపివేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## పరీక్షా విధానంలో లోపాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిబిఎస్‌ఈ పరీక్షా విధానాన్ని పునఃపరిశీలించాలని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయసంఘాలు కోరుతున్నాయి. ఇంకో ఆరు నెలల్లో వెయ్యి పాఠశాలలో సిబిఎస్‌ఈ విధానంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షిస్తామంటూ ఇటీవల విద్యాశాఖ అసంబద్ధ ప్రయోగాలు చేస్తుంది.విద్యార్థుల సామర్థ్యాలు అంచనాకుట్యాబ్లో పరీక్ష నిర్వహణకోసం చేసిన ఏర్పాట్లు ప్రారంభంలో విఫలమయింది. గత పదిరోజులుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ట్యాబ్‌లో ఉన్న సాంకేతిక సమస్యలు అర్థం చేసుకొని, ప్రోగ్రాం ఇన్స్టాల్ చేసుకుని, ట్రెయిల్ రన్, నెట్వర్క్ ఎర్రర్, వంటి అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. సిబిఎస్‌ఈ పరీక్షవిధానాన్ని రద్దుచేసి ఒకే పబ్లిక్‌పరీక్ష విధానాన్ని ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల్లో నిర్వహించాలి.

-బి. తిలక్, శ్రీకాకుళం జిల్లా

## సమానత్వం అవసరం

తెలంగాణలో శ్రామిక రేటు 66.5 శాతం ఉన్నది. అది భారత దేశంలో 61 మాత్రమే. గ్రామీణ ప్రాంతాలలో పురుషులు 83 మంది పాల్గొంటే స్త్రీలు 62మంది మాత్రమే పాల్గొన్నారు. పట్టణాలలో అది 79, 30గా ఉంది. మహిళా సమానత్వం కోసం బిల్లులు తేవాలంటున్నాం కానీ దానిని అమలుపరిచే ఉద్దేశ్యం స్త్రీలు కూడా పనిలోభాగస్వామ్యమయ్యేలా ప్రభుత్వ విధానాల రూపకల్పన జరపాలి. అమలు చేయాలి.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# చదువే కాదు సామాజిక బాధ్యతనూ నేర్పాలి

**తల్లిదండ్రులు మొదలుకొని కుటుంబ సభ్యులు, ఉపాధ్యా యులు, సమాజం వరకు అన్నిచోట్ల కూడా సామాజిక బాధ్యతను పెంపొందించే అంశాలను పిల్లలకు నేర్పాలి. తమ వారితోపాటు ఇరుగుపొరుగు కష్టసుఖాల్లో కూడా పాలుపంచుకునే సహాయ గుణం పిల్లలకు అలవడాలి. పేద, ధనిక తేడా లేకుండా అందరూ సమానులే అనే సమానత్వ భావన పెంపొందించబడాలి. అంటరానితనపు ఛాయలు కనబడకుండా కుల, మత, వర్గరహిత వాతావరణం ఇంటా బయటా నెలకొల్పబడాలి. అంధవిశ్వాసాలకు ఆస్కారం లేకుండా వాస్తవిక దృక్పథం అలవర్చే కరికులంతో కూడిన విద్యావిధానం రావాలి. పాఠ్యాంశాలతోపాటు సామాజిక విలువలు, శాస్త్రీయ ఆలోచనలు, హేతువాద దృక్పథం పెంపొందించేలా బోధన కొనసాగాలి. అప్పుడే కుటుంబం, పాఠశాల, సమాజం అనే కర్మాగారాల్లో ఉత్పత్తి చేయబడే విద్యార్థులు అనబడే నాణ్యమైన సరుకులు ఈ సమాజానికి, ఈ దేశానికి ఉపయోగపడే ఉన్నతమైన పౌరులుగా రూపొం దించబడతారు. మనుగడ సాగించగలుగుతారు.**

వరగంటి అశోక్

వినయం లేని విద్య, సుగుణం లేని రూపం, ఉపయోగం లేని ధనం, శౌర్యం లేని ఆయుధం, ఆకలి లేని భోజనం పరోపకారం చేయని జీవితం వ్యర్థమైనవి అంటారు భారతీయ తత్వవేత్త స్వామి వివేకానంద. మనిషి అనే వాడు రూపంలో, జ్ఞానంలో, సంపదలో ఎంత ఉన్నత స్థాయిలో ఉన్నప్పటికీ గుణం, వినయం, ఉపకార భావన, మానవతా విలువలు లేకపోతే ఆ మనిషి అధముడే. నేర్చుకున్న జ్ఞానం మనిషికి ఉపాధిని ఇవ్వడమేకాదు. తన వ్యక్తిత్వం ఉన్నతంగా రూపుదిద్దుకోవడానికి, సమాజం పట్ల సానుకూల దృక్పథం ఏర్పడడానికి దోహదపడేదిగా ఉండాలి. సంపాదించిన డబ్బుతో విలాసవంతమైన జీవనం గడపడమే పరమావధికాకుండా ఆకలితో అలమటిస్తున్న పేదల క్షుద్బాధ తీర్చేదిగా, అవసరమైన వారికి ఆపన్నహస్తం అందించేందుకు సిద్ధం చేసేదిగా ఉండాలి. మనిషి సంఘజీవి. పుట్టుక నుండి మొదలు పెట్టి కుటుంబం, స్నేహితులు, పాఠశాల, సమాజం, ప్రకృతి పరిసరాలు తదితరుల నుండి నిరంతరం ఎంతో కొంత నేర్చుకుంటూ తన ప్రయాణం సాగిస్తాడు. ఈ నేర్చుకునే క్రమంలో విద్యార్థి అభ్యసన సరైన దృక్పథంతో సాగితే ఉత్తమ పౌరులు, సమాజ శ్రేయస్సు కోరే మనుషులు ఆవిష్కృతమవుతారు. అభ్యసన సరైన దిశగా సాగకపోతే స్వార్థపరులు, మూఢులు, వినాశకారులు తయారవుతారు. అందుకే విద్యను అందించే కేంద్రాలు విద్యార్థిని సంపూర్ణవంతమైన పౌరుడిగా రూపొందించే కర్మాగారాలుగా పరిణామం చెందాలి. చదువుతోపాటు సామాజిక విలువలను అలవర్చే ఉత్పత్తి కేంద్రాలుగా రూపాంతరం చెందాలి. ఈ మార్పు కుటుంబం నుండి మొదలై సమాజం వరకు వ్యాపించాలి.పుట్టిన బిడ్డకు మొదటి గురువులు అమ్మానాన్నలే. మాటలు, నడక, నడవడిక నేర్పించాల్సిన ఆదిగురువులు తమ సంతతిని ప్రతీ అంశాన్ని, అనుభవాన్ని వాస్తవిక దృష్టితో చూసే విధంగా తయారు చేయాలి. భౌతికవాద దృక్పథాన్ని అలవర్చుకునేలా ప్రేరేపించాలి. అబద్ధాలు, అర్ధసత్యాలు, ఊహాగానాలతో కూడిన కాకమ్మ కథలు, మాయలు, మంత్రాలు, దైవిక, అదైవిక, అభూత కల్పనల వంటి అంశాలు చెప్పి పిల్లల మనస్సులో అవాస్తవపు బీజాలు నాటే పురాతన సంస్కృతి నుండి బయటపడాలి. అనంతమైన సృష్టి రహస్యాలు, చరాచర పదార్థాల గమనం, జీవుల పరిణామక్రమం, మానవ ఆవిర్భావం, చారిత్రక ఆధారాలు, సాంకేతిక అభివృద్ధి వంటి అంశాలను పిల్లల స్థాయికి అనుగుణంగా కథనాలుగా చెప్పాలి, వివరించాలి. అంటరానితనం, అస్పష్టత అంటే ఏంటో పిల్లలకు తెలియకుండా, వారి దరిదాపుల్లోకి రాకుండా ఉండేవిధంగా తమ నడవడిక ఉండాలి. ఇంట్లో పెద్దలపట్ల తల్లిదండ్రుల ప్రవర్తన, పిన్నలపైన వారు చూపే ఆప్యాయత ఆదర్శప్రాయంగా ఉండాలి. ఇరుగుపొరుగు వారితో చూపే సఖ్యత, కుల, మతాల అంతరాలు లేకుండా సోదరభావంతో మెలిగే తీరు పిల్లలకు మార్గదర్శకంగా ఉండాలి. ఇక పాఠశాలకు వచ్చే విద్యార్థికి చదువుతోపాటు క్రమశిక్షణ అలవడేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి. కుటుంబ వ్యవస్థ, సమాజంపట్ల



సానుకూలమైన ఆలోచనలు రేకెత్తించాలి. ప్రకృతి నియమాలు, చలన సూత్రాలపై సునిశితమైన వైఖరిని నేర్పించాలి. మన సంస్కృతి, సంప్రదాయాలలో అంతర్లీనంగా దాగి ఉన్న శాస్త్రీయ ఆలోచనలు, ప్రజలు పాటిస్తున్న మూఢాచారాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలి. పిల్లలు శారీరకంగానూ, మానసికంగానూ దృఢత్వం పొందేలా తర్ఫీదునిచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి ఉపాధ్యాయులు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం, కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న అభాగ్యులకు ఆసరాగా నిలవడం పిల్లలకు అలవడాలి. ఆరోగ్యానికి హానికరమైన సమాజానికి చీడగా దాపురించిన దురలవాట్ల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకొని ఆచరించాలి. మార్పుదిశగా ఆలోచించాలి. వీటన్నింటి కోసం పాఠశాల, ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలి. విద్యార్థుల భావి జీవితానికి భరోసానిచ్చేలా, ఉపాధి కల్పనకు అవకాశం కల్పించేలా సిలబస్ రూపొందించబడాలి. అంధ విశ్వాసాలు, అభూత కల్పనలను ప్రోత్సహించే పాఠ్యాంశాలను తొలగించి వాస్తవిక దృక్పథం, శాస్త్రీయ ఆలోచనలు, రాజ్యాంగ లక్ష్యాలను పెంపొందించే అంశాలను పాఠ్యాంశాలుగా పెట్టాలి. చదువే చదువు పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాదు స్వయం ఉపాధిని పొందేలా ప్రభుత్వాలు సిలబస్‌లో తగు మార్పులు చేయాలి. విద్యారంగానికి బడ్జెట్లో పుష్కలమైన నిధులు కేటాయించి పురోగామి లక్షణాలు కలిగిన భావిభారత నిర్మాతల అంకురార్పణకు పునాది వేయాలి. స్నేహితులు, యువకులు, పెద్దలు, సమాజం కూడా పిల్లలపై గణనీయమైన ప్రభావం చూపుతుంది. తమకన్నా వయసులో పెద్దవారైన గ్రామం లోని యువకుల నడవడిక, అలవాట్లు, తమ కుటుంబం లేదా ఇరుగుపొరుగు ఇళ్లల్లోని పెద్దల నిత్యకృత్యాలు పిల్లల మనస్తత్వం, ప్రవర్తనలో మార్పును చూపిస్తాయి.పెద్దలు, యువకులు దురలవాట్లకు బానిసై తమ ఆరోగ్యం, కుటుంబ జీవనాన్ని నాశనం చేసుకుంటుంటే అదిచూసి వారి అడుగుజాడల్లో నడిచే పిల్లలు కూడా సమాజానికి చీడ పురుగులుగా ఉద్భవిస్తారు. అలా కాకుండా సన్మార్గంలో పయనిస్తూ, సమాజ శ్రేయోభిలాషులుగా వ్యవహరిస్తుంటే బాధ్యతను ప్రదర్శిస్తుంటే ముందు తరాలకు సలక్షణాలు, సామాజిక బాధ్యత కలిగిన వారసత్వాన్ని అందించినవారు అవుతారు. విద్య విద్యార్థులను వారి సంస్కృతి, సామాజిక వాస్తవికత నుండి దూరం చేయకూడదు. బంధాన్ని బలోపేతం చేయాలి. పౌర బాధ్యతలను అందించాలి.సామాజిక సామరస్యాన్ని పెంపొందించాలి అని అంటారు జాతిపిత మహాత్మాగాంధీ. తల్లిదండ్రులు మొదలుకొని కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సమాజం వరకు అన్నిచోట్ల కూడా సామాజిక బాధ్యతను పెంపొందించే అంశాలను పిల్లలకు నేర్పాలి. తమ వారితోపాటు ఇరుగుపొరుగు కష్టసుఖాల్లో కూడా పాలుపంచుకునే సహాయ గుణం పిల్లలకు అలవడాలి. పేద, ధనిక తేడా లేకుండా అందరూ సమానులే అనే సమానత్వ భావన పెంపొందించబడాలి. అంటరానితనపు ఛాయలు కనబడకుండా కుల, మత, వర్గరహిత వాతావరణం ఇంటా బయటా నెలకొల్పబడాలి. అంధ విశ్వాసాలకు ఆస్కారం లేకుండా వాస్తవిక దృక్పథం అలవర్చే కరికులంతో కూడిన విద్యావిధానం రావాలి. పాఠ్యాంశాలతోపాటు సామాజిక విలువలు, శాస్త్రీయ ఆలోచనలు, హేతువాద దృక్పథం పెంపొందించేలా బోధన కొనసాగాలి. అప్పుడే కుటుంబం, పాఠశాల, సమాజం అనే కర్మాగారాల్లో ఉత్పత్తి చేయబడే విద్యార్థులు అనబడే నాణ్యమైన సరుకులు ఈ సమాజానికి, ఈ దేశానికి ఉపయోగపడే ఉన్నతమైన పౌరులుగా రూపొందించబడతారు. మనుగడ సాగించగలుగుతారు. ●

# తిరుమల పవిత్రత అందరి బాధ్యత

అడపా నాగదుర్గారావు

పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడుకోవాల్సిన అవసరం ప్రభుత్వంతోపాటు ప్రతి ఒక్క భక్తుడి మీద ఉంది. తిరుమల శ్రీవారి ఆలయ నిర్వహణలో ప్రభుత్వం చిత్తశుద్ధి, భక్తి శ్రద్ధలతో వ్యవహరించడంతోపాటు మితిమీరిన రాజకీయ జోక్యం తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా తిరుమల శ్రీవారి ఆలయం చుట్టూ ప్రభుత్వ తప్పిదాలు, కొందరి అత్యాశతోపాటు అనేక అంశాలు కారణంగా తిరుమల ప్రతిష్టకు భంగం కలుగుతుంది. ప్రధానంగా సామాన్య భక్తులకు సులభంగా దర్శనభాగ్యం కలిగేలా చూడడం, వసతి సౌకర్యాలు కల్పించడం, దళారీల వ్యవస్థ లేకుండా చూడటంతోపాటు దశాబ్దాలుగా పేరుకుపోయిన పనికిమాలిన సంస్కృతులను ప్రక్షాళన చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. తిరుమల ప్రతిష్టకు భంగం కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై భక్తుల మనోభిప్రాయాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. తిరుమలలో సామాన్య భక్తులకు మెరుగైన, సులభతరమైన దర్శనం జరగాలంటే కొన్ని కార్యక్రమాలు ప్రభుత్వం, టిటిడి కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.దర్శనాల విషయంలో 'విఐపి' అనే పదాన్ని పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉంది. స్వామి వారి చెంత అందరు భక్తులు సమానమైనప్పుడు విఐపి అనే పదం భక్తుల్లో లేనిపోని అంతరాలను సృష్టిస్తోంది. ప్రోటోకాల్ ఉన్నటువంటి భక్తులతోపాటు విఐపి దర్శనాలు మాత్రమే కావాలని కొందరు భక్తులు ఎగబడటం దీనికోసం అడ్డదారులు తొక్కడంతో సామాన్య భక్తులకు నరకయాతన కనిపిస్తోంది. రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులు, ప్రధాన న్యాయమూర్తుల వరకు మాత్రమే ప్రోటోకాల్ దర్శనాలను ఏర్పాటు చేయడం, మిగిలిన హోదాల్లో ఉన్నవారికి నిబంధనలతో దర్శనాలు ఏర్పాటు చేయాలి. రాజ్యాంగబద్ధమైన పదవులు, చట్టసభలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులకు యేడాదికి ఒక్కసారి మాత్రమే ప్రోటోకాల్ దర్శనాలు కల్పించడం, మిగిలిన సమయాల్లో వారు వచ్చినా సామాన్య భక్తుల మాదిరిగానే దర్శనాలు లేదా శ్రీవాణి ట్రస్ట్ సౌకర్యాలను వినియోగించుకునేలా చూడగలిగితే రోజుకు సుమారు 90 వేల నుండి లక్ష మంది సామాన్య భక్తులకు శ్రీఘ్రగతిన దర్శనాలు



చేయడానికి వీలవుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రోటోకాల్ ఉన్నవారు వారానికి ఒకసారి, నెలలో మూడు, నాలుగు దఫాలు తిరుమల స్వామి వారి దర్శనానికి మంది మార్బలంతో రావడం, వచ్చినవారే పదేపదే దర్శనాలకు రావడం సామాన్య భక్తులకు కష్టాలు కొనితెస్తున్నాయి. కొండపై రాజకీయాలు మాట్లాడే నేతల నోటికి తాళం వేసేలా మరోసారి వారికి దర్శనాలకు అవకాశం లేకుండా చేయాలి. టిటిడి అధ్యక్షుడు, పాలక మండలి సభ్యులంటే కేవలం తాము దర్శనాలు చేయించుకోవడానికి, పైరవీలు చేసుకోవడానికి అనే భావన వారిలో నాటుకుపోతుంది. ప్రధానంగా ఛైర్మన్‌గా, సభ్యులుగా పూర్తిగా రాజకీయ నాయకులతో నింపేయడంతో పాలకమండలి భ్రష్టుపట్టుకుపోతుంది. ఆధ్యాత్మికవేత్తలను, ఆలయాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న వారిని, దాతలను హైందవ సమాజం కోసం పాటుపడుతున్న వారిని పాలకమండలిలో తీసుకోవడంవలన మెరుగైన ఫలితాలు సాధించడానికి వీలవుతుంది. కొందరు పాలక మండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు, టిటిడిలో ఉద్యోగులు ముసుగులో ఉన్న దళారీలు దర్శనాల టిక్కెట్ల విషయంలో అక్రమార్జనకు అలవాటు పడిపోయారు. దీనికి చెక్‌పెట్టాలంటే పైన పేర్కొన్నవారిని సభ్యులుగా తీసుకోవడం ద్వారా సత్ఫలితాలను సాధించవచ్చు.నిబద్ధతతో కూడిన సేవా దృక్పథంతో కూడిన ఆధ్యాత్మిక పాలకమండలి ఎప్పుడయితే ఏర్పాటైతే సగం వరకు తిరుమలలో సమస్యలకు అడ్డుకట్టబడుతుంది. బ్రేక్ దర్శనాలను గణనీయంగా తగ్గించి సుపథం లాంటి దర్శనాల టిక్కెట్లను రోజువారి కూడా దొరికేలా ఏర్పాటుచేయాలి. అన్ని ఆన్‌లైన్‌లోనే బుక్ చేసుకోవాలనే నిబంధనలు నిరక్షరాస్యులైన భక్తులకు చుక్కలు కనబడుతున్నాయి. దీనిపై కూడా టిటిడి సమగ్రమైన ప్రణాళిక రూపొందించాలి. ప్రజాప్రతినిధులకు అందిస్తున్న సిఫార్సు లేఖలో కోటాలో కూడా మార్పులు తీసుకురావాలి. స్వామి వారి దర్శనానికి విచ్చేసే పేదసామాన్య భక్తుడి కుటుంబానికి త్వరితగతిన దర్శనం కలిగేలా కనీసం రేషన్‌కార్డు చూపిస్తే సులభంగా దర్శనం చేయించేలా ప్రభుత్వం, టిటిడి చర్యలు చేపట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం, టిటిడి సమిష్టి ఆలోచనలతో కార్యాచరణ ప్రణాళిక సొంత లాభం మానుకొని చిత్తశుద్ధితో ప్రయత్నిస్తే టిటిడిలో అదుపు తప్పిన వ్యవస్థగాడిలో పెట్టడం గగనమేమి కాదు.దీనికి కావల్సిందల్లా తిరుమల శ్రీవారిపై వారికి అచంచలమైన భక్తి, చిత్తశుద్ధి కావాలి. లేకుంటే తిరుమల శ్రీవారిదర్శనమంటే భక్తులుభయంతో వణికిపోయే పరిస్థితి వస్తుంది.అది మార్చగలిగితే తిరుమలకు పూర్వవైభవం రావడంతోపాటు సమాజం సుభిక్షంగావర్ధిల్లుతుంది. ●

# కమ్యూనిజం ఓ కాగితం పూవు!



పుష్పల నరసింహం

పంథొమ్మిదోవ శతాబ్దంలో కారల్ మార్క్స్ ప్రవచించిన కమ్యూనిజం అనే సిద్ధాంతాన్ని సహజ సిద్ధ మానవ ఆవరణలోగాక ఊహాజనిత కృత్రిమ 'ఇంక్యూబేటర్'లో ప్రాణ ప్రతిష్ట చేయడంతో అది సువాసనలు, పరిమళాలు వెదజల్లే అందమైన సాకుమార్య పుష్పంలా గాక ఓ కాగితం పూవులా ఉబికి వచ్చింది. రష్యా కేంద్రంగా 1917 సంవత్సరంలో ఆ కాగితం పూవును సోవియెట్ యూనియన్ మానవాళికి మహాద్భుత వరంగా భావించి, ఆకాగితం పూలే మరో ప్రపంచంగా భ్రమింప చేస్తూ ప్రపంచానికి పరిచయం చేసింది. దానిని ఆకర్షణ కేవలం ఏడుపదులకాలమే కొనసాగడం గమనార్హం. అది మానవాళికి మహాద్భుతవరం. సువాసనల సుమమే అయితే వందల, వేల సంవత్సరాలు వర్థిల్లాలి. కాని అలా జరగలేదు. అంటే ఏమిటి అర్థం? ఆ ఇజం మానవ ఆవరణకు అనుకూలమైన సహజ రీతిలో ఆవిర్భవించలేదనేగా అర్థం. ఒక్క సోవియెట్ యూనియన్ లోనేగాక దానికి అనుబంధంగా కొనసాగిన అనేక తూర్పు యూరప్ దేశాల్లోనూ చివరకు చైనాలోనూ ఈ ఇజం సిద్ధాంతం వ్యవస్థ పేకమేడల్లా కూలిపోయింది. ఎవరో గిట్టని వారు కుట్ర చేసి కూల్చడం కాదు. దాని భారం, బరువు కింద అది కూలి 'సమాధి' అయింది. సోవియట్ యూనియన్ అనేక దేశాలుగా విడిపోయి, విచ్ఛిన్నమైంది. దాంతో కొత్త పొద్దు పొడిచింది. కాగితం పూవు కాస్త కాల గర్భంలో కలిసిపోయింది. రాజ్యం (స్టేట్) ఎప్పుడూ రూపాంతరం చెందుతుందన్న మౌలిక సత్యాన్ని గ్రహించడంలో మార్క్స్ విఫలమయ్యాడు. అలాగే ఆయన అభిమానులు ఆ సిద్ధాంత వీరాభిమానులయితే మార్క్స్ చెప్పిందే వేదం. అదే అంతిమ వాక్కు. దానికి తిరుగులేదు. గిట్టని వారే దుష్ప్రచారం చేస్తారు. చేస్తున్నారని ఇప్పటికీ నమ్మడం. బహిరంగంగా వాదించడం పరమ విడ్డూరం. భారత్‌లోని మావోయిస్టులయితే కుతర్కంతో, మౌఢ్యంతో, పిడివాదంతో ఆ కాగితం పూవు ఎప్పటికైనా గొప్ప సువాసనలు వెదజల్లుతూ పరిమళాల గుబాళింపుతో మానవాళిని కమ్మే స్తుందని నమ్మబలుకుతూ, అత్యంత విలువైన కాలాన్ని ప్రాణాల్ని అడవికాచిన వెన్నెల చేయడం క్షమించరాని నేరం. ఆధునిక తుపాకులు, మందుపాతరలు, రాకెట్ లాంచర్లు, అడవుల్లో టన్నెళ్ల (సొరంగాలు) సాయంతో తాము మార్క్స్, మావోల కలల్ని సాకారం చేస్తామని, కాగితంపూల వనం సోయగాల 'గానం' చేస్తున్నారు.ఆగామి పరిస్థితుల్ని అంచనా వేయగల విజ్ఞులు, అనుభవజ్ఞులు, మేధావులు కొందరు వారికి వంత



పాడటం చూస్తే వారిమేధపై, మేధస్సు పై,విశ్లేషణ పటిమపై సందేహాలు, తలెత్తడం సహజం. వారి విజ్ఞతపై అనుమానాలు కలగడం సహజాతి సహజం. విఫలమైన ఆ కాగితం పూల సిద్ధాంతానికి వక్రభాష్యం చెబుతూ అది శాస్త్రీయమని డాంబికాలు పలికితేఎలా? దబాయిస్తూ ఆయుధాలకు పని చెబితే ఎలా కుదురుతుంది? తొలి పారిశ్రామికవిప్లవ నేపథ్యంలోని సంక్షోభ పరిస్థితుల్లో వెలుగు చూసిన ఆ 'సిద్ధాంతం' నాల్గవ పారిశ్రామిక విప్లవ నేపథ్యంలోనూ అంతే అర్థవంతంగా, అంతే సాంద్రతతో అన్వయమ వుతుందని మావోయిస్టులు, వారి వీరాభిమానులు తుపాకి పేల్చి మరీ చెప్పడం చారిత్రక తప్పిదం.కొత్తసాంకేతిక విప్లవంలో ఉబికి వచ్చిన శాస్త్రపరిజ్ఞానం ముఖ్యంగా కృత్రిమ మేధ (ఎఐ) సమాజ డైనమిక్స్‌ను సంపూర్ణంగా మారుస్తున్న 'దృశ్యం' స్పష్టంగా కనిపిస్తున్నా, కొత్త సమీకరణలకనుగుణంగా ప్రపంచం సహజ సిద్ధపుష్పంలా వికసించడం కళ్లకు కనిపిస్తున్నా, ఉత్పత్తి సంబంధాల్లో మార్క్స్ ప్రవచించిన వైరుధ్యాలు ఆవిరైనా ఇంకా వర్గకసి, వర్గ వైరుధ్యాలు, వర్గరహిత సమాజం ఏర్పడాలని రంకెలు వేస్తే ఏమిటి ఉపయోగం? ఎవరికి ప్రయోజనం కలుగుతుంది? మానవుడి మేధకన్నా వేల రెట్లు ఎక్కువ సామర్థ్యంతో, కచ్చితత్వంతో కృత్రిమ మేధ పనిచేస్తున్నదని, అన్ని రంగాలలో దాన్ని ప్రవేశపెట్టి అద్భుత ఫలితాలుసాధిస్తూ, తాను సృష్టించిన 'చాట్ జిపిటి' సాధనం ముందు తానే చతికిలపడిన వైనం కనిపిస్తుండగా, మానవాళి నూతన శిఖరాలకు చేరిందన్న విషయాన్ని అందరూ అంగీకరిస్తున్నవేళ మార్క్స్ అభిమానులైన మావోలు దండకారణ్యంలో 'కాగితం పూలవనం' కోసం పరితపించడంలో ఇసుమంత కూడాపసలేదు.ప్రాసంగికత అసలే కనిపించడంలేదు.మనిషి వివేకవంతుడు. విజ్ఞతతో ఆగామి పరిస్థితులపై అంచనాతో అడుగు ముందుకేయడంలోనే విశ్వాసం కనబరుస్తాడు. ఇదిచరిత్ర చాటినసత్యం.దీన్ని కాదని కాగితం పూవు సిద్ధాంతంలో కాగితం పూలవనం సువాసనలు వెదజల్లేలా శ్రమిద్దాం. రక్తం చిందిద్దాంరండి అంటూ దండకారణ్యంలోని ప్రజల్నిఆహ్వానించే మావోయిస్టుల వివేకం,విజ్ఞత, విచక్షణాజ్ఞానంపై పెద్ద ప్రశ్నార్థకం నిలుస్తోంది. ప్రపంచమంతా ప్రజాస్వామ్య పవనాలు వీస్తూ,ప్రజలే కేంద్ర బిందువుగా సంపద సృష్టి జరు గుతుండగా, ప్రజలే పాలకులు, వారిదే రాజ్యం,భోజ్యం అని దిక్కులు పిక్కటిల్లేలా అందరూ నినదిస్తున్న తరుణంలో నియంతృత్వ కమ్యూనిజానికి కాగితం పూల వనానికి స్వాగతం పలుకుదాం రండి అంటూ మరతుపాకులు, మందుపాతరలు పేల్చడం ఎలా ఆమోదయోగ్యమవుతుంది మిత్రమా?ప్రపంచ యుద్ధాల్లో, అంతర్యుద్ధాల్లో ప్రజల ప్రాణాలు పోయి జీవితాలు ఛిద్రమైనా, ఇంకా ఇంకా యుద్ధ పిపాసను రగిలించడం ఎలా ఆహ్వానించదగ్గ అంశమవుతుం ది కామ్రేడ్స్?అంతటా ఉద్రిక్తతలు, సంక్షోభాలు ముసురుకు న్నప్పటికీ మెజార్టీ ప్రజలు శాంతి, సౌభాగ్యాన్ని కోరుకుంటున్న విషయం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజల గొంతు వినబడుతోంది. అది మానవుని డిఎన్ఏలో నిబిఢీకృతమైన, నిక్షిప్తమైన కీలకాంశం. దాన్ని పసిగట్టి ప్రచోదనమయ్యేలా పాటుపడటమే సంస్కారమవుతుంది గాని సాయుధ పోరాటం పేర దండకారణ్యం బాటపట్టడం పరిష్కార మార్గం కాదని మావోలు ఎప్పుడు గుర్తిస్తారో. ●

# శాంతి స్థాపనకు భారత్ మద్దతు

## పోలండ్‌లో ప్రధాని నరేంద్రమోడీ



**వార్సా, ఆగస్టు 22:** ఉక్రెయిన్‌తోపాటు పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభాలు తీవ్ర ఆందోళనకరమని భారత ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. యుద్ధ క్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదన్న ఆయన.. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఈ ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు తాము మద్దతు తెలుపుతామన్నారు. పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయిన తర్వాత మీడియాకు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.

'ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాలు మనందరికీ తీవ్ర ఆందోళనకరం. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకు పరిష్కారం దొరకదని భారత్ బలంగా విశ్వసిస్తుంది. ఏ సంక్షోభంలోనైనా సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం యావత్ మానవాళికే అతిపెద్ద సవాల్. చర్చలు, దౌత్యంతోనే శాంతి, స్థిరత్వా నికి మేం మద్దతిస్తాం. ఇందుకోసం మిత్రదేశా లతో కలిసి అన్నిరకాల మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది' అని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

**పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ..**

రెండు రోజుల పర్యటనలో భాగంగా పోలండ్ వెళ్లిన ప్రధాని మోడీ ఆ దేశ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చించామని.. ఇరు దేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని నిర్ణయించున్నామన్నారు. రష్యా దండయాత్ర సమయంలో భారత విద్యార్థుల తరలింపునకు పోలండ్ ఎంతో సహకరించిందని, అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అంతకుముందు అక్కడి ప్రధానమంత్రి కార్యాలయం 'ఛాన్స్‌లరీ'లో ప్రధాని మోడీకి ఘనస్వాగతం లభించింది.

'భారత్-పోలండ్ భాగస్వామ్యంలో సరికొత్త మైలురాయి. వార్సాలోని ఫెడరల్ ఛాన్స్‌లరీలో భారత ప్రధానికి పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ఘనస్వాగతం పలికారు. 45 యేళ్ల తర్వాత భారత ప్రధాని పోలండ్‌లో చేపట్టిన ఈ పర్యటన ఇరుదేశాల భాగస్వామ్యానికి సరికొత్త ఊపునిస్తుంది' అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ఈ విషయంపై పోలండ్ ప్రధాన టస్క్ స్పందిస్తూ..'చివరకు, 45యేళ్ల తర్వాత.. భారత ప్రధానిని వార్సాలో చూడటం సంతోషంగా ఉంది' అని ఎక్స్‌లో పోస్టులో చేశారు. భేటీలో భాగంగా పలు అంశాలపై ఇరువురు చర్చలు జరిపారు. ఆ తర్వాత పోలండ్ అధ్యక్షుడు ఆంద్రెజ్ సెబాస్టియన్ దుడాతోనూ మోడీ భేటీ కానున్నారు.

**పోలండ్ విదేశాంగ మంత్రితో..**

ప్రధాని మోడీ పోలండ్ పర్యటనలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్.. ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి రాడోస్లావ్ సికోర్స్కితో భేటీ అయ్యారు. ఉక్రెయన్ సంక్షోభం, ఇండో-పసిఫిక్‌లో ద్వైపాక్షిక సహకారంపై చర్చించినట్లు ఎస్.జైశంకర్ పేర్కొన్నారు.



### ఇండియా కూటమి అధికారంలోకి రాగానే

# జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా

## శ్రీనగర్ పార్టీ సమావేశంలో ఎంపి రాహుల్ గాంధీ

**శ్రీనగర్, ఆగస్టు 22:** జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక రాష్ట్రహోదా కల్పిస్తామని, రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా మారిన జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించడంతోపాటు ప్రజలకు స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించడం తమ బాధ్యత అని ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్ గాంధీఅన్నారు. జమ్ముకాశ్మీర్ ప్రజలతో మమేకం అయ్యామని, కాంగ్రెస్ పార్టీకి జమ్ముకాశ్మీర్‌తో ఉన్న బంధం రక్తసంబంధం లాంటిదని అన్నారు. ఇండియాకూటమి నేతగా ఆయన కాశ్మీర్‌లో ఎన్నికల సందర్భంగా తొలిపర్యటన చేసారు. రాష్ట్రహోదాను ఎన్నికలకుముందే ఇస్తారని భావించామని, కానీచేయలేదని ఆయన ఎన్డీయేపై మండిపడ్డారు. ఎన్నికలు ముందే ప్రకటించినందున తమపార్టీప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రహోదా కల్పిస్తామని ప్రకటించారు. వచ్చేనెల 18, 25, అక్టోబరు ఒకటవ తేదీ జరిగే పోలింగ్‌లో జమ్ముకాశ్మీర్ ప్రజలు 2014 తర్వాత మొట్టమొదటి అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొంటున్నారని విద్వేషాన్ని వీడి ప్రేమను పంచే పార్టీలనే ఎన్నుకోవాలని కోరారు. భారత్ జోడో యాత్రలో విద్వేషాల బజారు నుంచి ప్రేమదుకాణాలు తెరుద్దామని చేసిన నినాదాన్ని ఈసందర్భంగా గుర్తుచేసారు. జమ్ముకాశ్మీర్‌ప్రజలంటే తనకు ఎంతో అభిమానమని, తనకు ఈ ప్రజలతో ఎంతో పురాతన సంబంధం ఉందని, రక్తసంబంధం ఉందని అన్నారు. శ్రీనగర్‌లో జరిగిన పార్టీ కార్యక్రమంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేతో కలిసి రాహుల్ సభలో పాల్గొనిప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీకే కాకుండా ఇండియా కూటమి ప్రధాన బాధ్యత అని రాష్ట్రహోదా కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. స్వాతంత్ర్యం తర్వాత అనేక కేంద్ర పాలితప్రాంతాలకు రాష్ట్రహోదాలభించిందని, కేవలం జమ్ముకాశ్మీర్‌కు మాత్రమే జాప్యం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఇండియా కూటమికి జమ్ముకాశ్మీర్‌ప్రజలే ముఖ్యమని ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఇదేమీ రాజకీయాలు చేసేప్రకటన తాను చేయడంలేదని రాహుల్ స్పష్టంచేసారు. 2012లో కూడా జమ్ముకాశ్మీర్‌లో ఒకటన్నెల్ నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా కూడా రాహుల్ ఇదేమాట చెప్పారు. తాను కాశ్మీరీనని జీవితాంతం జమ్ముకాశ్మీర్‌ప్రజలతోనే సంబంధాలు కొనసాగిస్తానని అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్యసభ విపక్షనేత మల్లిఖర్జున్‌ఖర్గే కూడా ఓటర్లు చైతన్యవంతులు కావాలని, సరైననేతలనే ఎన్నుకోవాలనిపిలుపునిచ్చారు.

## బిడ్డలను బంధువులకు అప్పగించినా తండ్రే సంరక్షకుడు: 'సుప్రీం' కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** చిన్నారులైన తన బిడ్డల(మైనర్లు) బాధ్యతల్ని బంధువులకు అప్పగించిన తండ్రే సంరక్షకుడిగా హక్కును కలిగి ఉంటాడని సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. బంధువుల దగ్గర ఉన్న తన కుమార్తెను అప్పగించాలని ఓ తండ్రి వేసిన పిటిషన్‌పై ఈ మేరకు తీర్పు నిచ్చింది. కరోనా సమయంలో గౌతమ్‌కుమార్ దంపతులకు కుమార్తె పుట్టింది. అప్పటికే వారికి ఒక కుమారుడు ఉన్నాడు. కుమార్తె జన్మించిన 10 రోజులకే తల్లి మరణించింది. దాంతో ఆ ఇద్దరు చిన్నారుల సంరక్షణను గౌతమ్‌భార్య అక్కా చెల్లెళ్లకు అప్పగించారు.ఆ తర్వాత మళ్లీ పెళ్లిచేసుకున్న అతని పిల్లలిద్దర్ని తనకు అప్పగించాలని బంధువులను కోరాడు. వాళ్లు కుమారిడిమాత్రమే పంపించారు. కుమార్తెను అప్పగించడానికి నిరాకరించడంతో గౌతమ్‌కుమార్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. పాప బాధ్యతను బంధువులకే న్యాయస్థానం అప్పగించింది. అప్పుడప్పుడు వెళ్లి కుమార్తెను చూసుకొనే అవకాశం కలిగించింది. ఈ తీర్పును ఆయన సుప్రీం కోర్టులో సవాల్ చేయగా విచారణ జరిపిన జస్టిస్ బిఆర్‌గవాయ్ జస్టిస్‌కె.వి.విశ్వనాథన్ ధర్మాసనం తీర్పును వెలువరించింది. కొంతకాలం పిల్లల బాధ్యతలను బంధువులు చూసుకున్నంత మాత్రాన తండ్రికిఉన్న సంరక్షణ హక్కును తిరస్కరించకూడదు. ఢిల్లీలోనే నివసిస్తున్న కుమారుడు, కుమార్తెను చదివించుకునేంత స్తోమత ఉంది.పాపను తండ్రికి అప్పగించాలి. ఆ చిన్నారులను వచ్చి చూసే హక్కు, బంధువులైన ఆ మహిళలకు ఉంటుంది. అని ధర్మాసనం పేర్కొంది.

## ఆ వరదలకు మా డ్యామ్ కారణం కాదు: భారత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** బంగ్లాదేశ్ వరదలకు భారత్‌లోని డ్యామ్ కారణం కాదని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. బంగ్లాదేశ్ భారీ వర్షాలు వరదలతో ఇబ్బంది పడుతోంది. ఆ దేశ తూర్పు ప్రాంతంలోని పలు జిల్లాలోని ప్రాణనష్టం సంభవిస్తోంది. అయితే అక్కడ సంభవించిన వరదలకు భారత్ డ్యామ్ కారణమని ఆరోపణలు వచ్చాయి. దీనిపై కేంద్ర ప్రభుత్వం సవివరంగా స్పష్టత ఇచ్చింది. త్రిపురలోని గోమతి నది ఉన్న డ్యామ్ గేట్లను తెరవడం వల్ల ఈ పరిస్థితి ఎదురైందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపింది. 'భారత్, బంగ్లాదేశ్‌ల్లో ప్రవహిస్తోన్న ఈ నదీపరివాహక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. అయితే బంగ్లాలో వరదలకు దిగువ పరివాహక ప్రాంతాల నుంచి వచ్చిన నీరు కారణం' అని వెల్లడించింది.ఈ డ్యామ్ సరిహద్దు నుంచి చాలా దూరంలో ఉంది. దీని ఎత్తు కూడా తక్కువే. దీని నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో 40 ఎమ్‌డబ్ల్యూ పవర్‌ను బంగ్లాదేశ్ ఉపయోగించుకుంటోంది.

ఇక ఆగస్టు 21 నుంచి త్రిపురతోపాటు బంగ్లాదేశ్‌లోని పలు జిల్లాలో భారీవర్షాలు కురుస్తున్నాయి. డ్యామ్‌లో నీటి ఉధృతిని గురించి సమాచారాన్ని మేం అందించాం. వరదల కారణంగా ఏర్పడిన విద్యుత్ అంతరాయం వల్ల సమాచార పంపిణీలో సమస్యలు ఏర్పాడ్డాయి. ఇతర మార్గాల్లో కమ్యూనికేషన్ కొనసాగించేందుకు మేం ప్రయత్నించాంఅని విదేశాంగ శాఖ పేర్కొంది.ఈ భారీ వర్షాల వల్ల త్రిపురలో కూడా వరదలు సంభవించాయి. ఇప్పటివరకు 34 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఏకధాటిగా కురుస్తున్న వానలతో కొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడడం, నీటిలో కొట్టుకుపోవడం వల్ల 9 మంది ప్రాణాలు కోల్పోయారు. పలు నదులు క్రిటికల్ లెవెల్‌నుదాటి ప్రవహిస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో పలు మరణాలు సంభవించాయి.

## కెనడాలో కీలక రైల్ నెట్‌వర్క్‌ల బంద్..

### ఉత్తర అమెరికాపై తీవ్ర ప్రభావం

**ఒట్టావా, ఆగస్టు 22:** కెనడాలోని రెండు కీలక రైల్ నెట్‌వర్క్‌ల కార్యకలాపాలు నిలిచిపోయాయి. దీంతో ఉత్తర అమెరికా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడనుంది. కెనడా నేషనల్, ది కెనడా పసిఫిక్ కన్సాస్ సిటీ సదరన్ సంస్థలకు చెందిన 9,000 మంది ఉద్యోగులు నేడు సమ్మెకు దిగడంతో ఈ పరిస్థితి నెలకొంది. అమెరికా, కెనడా మధ్య రైల్ మార్గంలో ఎగుమతి అయ్యే సరుకుల్లో మూడోవంతు ఈ సంస్థలే తరలిస్తాయి. ఫలితంగా అమెరికాలోని వ్యవసాయ, ఆటోమొబైల్, గృహనిర్మాణ, ఇంధన పరిశ్రమలకు అవసరమైన ముడిసరుకు సరఫరా చేయడంలో తీవ్రఅవరోధాలు ఏర్పడనున్నాయి. అమెరికా, కెనడా పరస్పరం ఒకదానిపై మరొకటి ఆధారపడటంతో ఈ సమ్మె ప్రభావం ఎక్కుగా ఉండే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు అంచనావేస్తున్నారు. ఇంజిన్లు, ట్రాన్స్‌మిషన్లు, ఇతర పరికరాల సరఫరా తగ్గితే అమెరికాలోని ఆటోమొబైల్ పరిశ్రమలు కూడా తాత్కాలికంగా మూతపడే అవకాశంఉంది. ముఖ్యంగా అమెరికా రైతులు ఎరువుల కొరత ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక కెనడా సరిహద్దుల్లో నిర్వహించే వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు క్లోరిన్ సరఫరా కూడా నిలిచిపోనుంది. రోడ్డుమార్గంలో ఈ సరకును రవాణా చేయడానికి తగినన్ని ట్రక్కులు అందుబాటులోలేవు. అండర్సన్‌ఎకనామిక్ గ్రూప్ అంచనాల ప్రకారం మూడు రోజుల్లో 300 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని అంచనా వేసింది. ఈ సంస్థలు సమ్మెలోకి వెళ్లనున్న నేపథ్యంలో గతవారంనుంచే ప్రమాకరమైన కెమికల్స్ సరఫరా ఆర్డర్లను తీసుకోవడం మానేసినట్లు తెలుస్తోంది. కెనడా నేషనల్, ది కెనడా పసిఫిక్ కన్సాస్‌సిటీ సదరన్‌సంస్థలు ఏకకాలంలో సమ్మెకుదిగడం ఇదేతొలిసారి. 2022లో సిపికెసి సంస్థ 60 గంటలు మూతపడింది. ఈ సమ్మెను ఆపేందుకు ఇప్ప టికే కెనడా కార్మిక శాఖ మంత్రి, ఆ సంఘాలు, సంస్థలయాజమాన్యాలతో చర్చలు జరుపుతున్నారు.



## మహిళలపై లైంగిక దాడుల నియంత్రణకు కఠిన చట్టం

### ప్రధాని మోడీకి బెంగాల్ సిఎం లేఖ

**కోల్‌కతా, ఆగస్టు 22:** దేశవ్యాప్తంగా మహిళలు, బాలికలు, చిన్నారులపై లైంగిక దాడులు ఆందోళన రేకెత్తిస్తున్నాయని, వీటి నియంత్రణకు కఠిన చట్టాన్ని తీసుకురావాలని కోరుతూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ.. ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాశారు. కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటన కలకలం రేపిన క్రమంలో మోడీకి దీదీ లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశవ్యాప్తంగా రోజూ దాదాపు 90 లైంగిక దాడుల కేసులు నమోదవడం భయోత్పాతం కలిగిస్తోందని ప్రధానికి రాసిన లేఖలో మమతాబెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారని పశ్చిమబెంగాల్ సిఎం ముఖ్యసలహాదారు అలపన్ బందోపాధ్యాయ్ గురువారం వెల్లడించారు. దేశవ్యాప్తంగా మహిళలపై పెరుగుతున్న అరాచకాలు సమాజంలో విశ్వాసాన్ని, మనస్సాక్షిని ప్రభావితం చేస్తున్నాయని ఈ లేఖలో ఆమె పేర్కొన్నారు. మహిళలు భద్రతతో విశ్వాసంతో జీవించేలా చూసేందుకు ఈ అరాచకాలకు చరమగీతం పాడేందుకు పూనుకోవడం మన కర్తవ్యమని దీదీ లేఖలో ప్రస్తావించారు. అత్యంత హేయమైన ఈ తరహా నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా కేంద్రం చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి కేసుల్లో 15 రోజుల్లోనే విచారణ ముగిసేలా చూడాలని లేఖలో అభ్యర్థించారు.

## రైతు సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు

### -సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, ఆగస్టు 22 :** శంభుప్రాంత సరిహద్దు వద్ద జాతీయ రహదారి ఏర్పాటు చేసిన బారికేడ్లు తొలగించడంపై సుప్రీంవిచారణ జరిపింది. హరియాణాలోని అంబాలా సమీపంలోని శంభూ వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లను వారం రోజుల్లోగా తొలగించాలని హైకోర్టు ఇచ్చిన హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ హరియాణా ప్రభుత్వం సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం రైతుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించేందుకు బహుళ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. రైతులు ఎదుర్కొంటున్న తాత్కాలిక సమస్యలను ఆ కమిటీకి తెలపాలని పంజాబ్, హరియాణా ప్రభుత్వాలను కోరింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్వల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తెలిపింది.రైతులు ఎదుర్కొంటున్న తాత్కాలిక సమస్యలను ఆ కమిటీకి తెలపాలని పంజాబ్, హరియాణా ప్రభుత్వాలను కోరింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంక్ దత్తా, జస్టిస్ ఉజ్వల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తెలిపింది. ఆగస్టు 12న అత్యున్న న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల మేరకు నిరసన తెలుపుతున్న రైతులతో తాము సమావేశం నిర్వహించామని పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకు తెలియజేసింది.

అంతేగాక, జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన బారికేడ్లను పాక్షికంగా తొలగించేందుకు అంగీకరించినట్లు వివరించింది. ఈ ఏడాది ఫిబ్రవరి రైతు ఉద్యమం సందర్భంగా 'చలో ఢిల్లీ'ని అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం బారికేడ్లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే వాటిని వారంలోగా తొలగించాలని పంజాబ్ -హరియాణా హైకోర్టు ఆదేశించింది.

## మాజీ ప్రధాని షేక్ హసీనా దౌత్య పాస్‌పోర్టు రద్దు!

### 40కి పైగా కేసులు నమోదు!



**ఢాకా, ఆగస్టు 22 :** మాజీ ప్రధాని షేక్ హసీనా దౌత్య పాస్‌పోర్టును ప్రభుత్వం రద్దు చేసింది. హసీనా హయాంలో ఎంపీలకు జారీ చేసిన ఈ దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లా హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పాస్‌పోర్ట్ ఉన్న వారు కొన్ని నిర్దిష్ట దేశాలు వీసాలేకుండా ప్రయాణించే వీలుంటుంది. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో ప్రధానిగా ఉన్న షేక్ హసీనా పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. ఆగస్టు 5 నుంచి ఆమె భారత్ ఆశ్రయం పొందుతున్నారు.

మరోవైపు దేశధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన యంత్రాంగానికి సారథిగా నియమితులయ్యారు. ఈ ప్రభుత్వమే పాస్‌పోర్టును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దాంతో ఆమెకు దౌత్యపరంగా ఉన్న అన్ని వెసులుబాట్లు లేకుండా పోతాయి. ఆ పాస్‌పోర్టు వల్లే ఆ భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్నారు. హసీనా పాలనపై తీవ్ర నిరసన వ్యక్తం చేసిన విద్యార్థి సంఘాలు ఆమె భారత్‌లో ఉండటాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇదిలా ఉంటే చట్ట బద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషలిస్ట్ పార్టీ భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. బంగ్లాలో చోటు చేసుకున్న హింసాఆకండకు సంబంధించిన హసీనాపై హత్య అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయి.

ఈవిషయంలో విచారణ జరిపేందుకు హసీనాను తమ దేశానికి అప్పగించాలని తాజాగా బీఎన్‌పీ సెక్రటరీ జనరల్ మీర్జా ఫఖ్రుల్ ఇస్లామ్ అలంగిర్ డిమాండ్ చేశారు.

## రాజకీయం చేయకండి..చట్టం తనపనిచేస్తుంది!

### బెంగాల్ టిఎంసి సర్కారు, కేంద్రానికి సుప్రీం చురకలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** చట్టం తనపని తాను చేసుకుని పోతుందని, కేంద్రం,పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు కోల్‌కత్తా డాక్టర్ హత్యాచారం సంఘటనను రాజకీయం చేయవద్దని సుప్రీం చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ చురకలువేసారు. భారత సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతా, బెంగాల్‌ప్రభుత్వ కౌన్సెల్ కపిల్ సిబాల్‌లు కేసు విచారణలోజరిగిన వాదనల్లో ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలుచేసారు. సిబాల్ ఈ కేసులో ఎలాంటి రెచ్చగొట్టేప్రకటనలు చేయవద్దని ఆదేశాలివ్వాలని కోరారు. దీనిపై మెహతా స్పందిస్తూ ఎవ్వరూ కూడా ఎలాంటి ప్రకటనలు చేయకూడదని అన్నారు.

బెంగాల్‌లో రాష్ట్రమంత్రి చేసిన ప్రకటన మావద్ద ఆధారాలతో ఉందని, ఈ ప్రకటనను తీవ్రంగా పరిగణించాలని పేర్కొన్నారు. తమ నాయకురాలిపై ఎవరైనా వేలుచూపించి మాట్లాడితే ఆ వేళ్లు విరిచేస్తామని చేసిన ప్రకటన విడియోను మెహతా ప్రస్తావించారు. ఇందుకు ప్రతిగా తాను సైతం విపక్ష నాయకుల ప్రకటనలను చూసాంని, అవసరమైతే బుల్లెట్లుకూడా పేలతాయని సువేందు అధికారి చేసిన ప్రకటనను కోర్టు దృష్టికి తెచ్చారు. వెంటనే సుప్రీం చీఫ్‌జస్టిస్ జోక్యంచేసుకుని రాజకీయం చేయవద్దని, చట్టం తనపని తానుచేసుకుపోతుందని, సత్వర విచారణ తర్వాత ఖచ్చితమైన నిర్ణయం వెల్లడిస్తామని తెలిపారు. ప్రధానప్రతిపక్షంగా ఉన్న బిజెపి బెంగాల్‌లో నిరసన ప్రదర్శనలుచేస్తూ టిఎంసిని టార్గెట్‌చేసిన సంగతి తెలిసిందే. మమతా ఆధ్వర్యంలోని టిఎంసి కూడా అందుకు ప్రతిగా విమర్శలుచేస్తోంది. బిజెపి కల్లబొల్లి ఆరోపణలు చేస్తూ రాష్ట్రప్రభుత్వ ప్రతిష్టను మంటగలుపుతోందని అన్నారు. బెంచ్‌పై ఉన్న మరో ఇద్దరు న్యాయమూర్తులు జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలు కూడా డాక్టర్ల భద్రత, రక్షణకు ప్రాధాన్యం ఇచ్చారు.

కేవలం మార్గదర్శకాలు మాత్రమే కాదని, ఖచ్చితంగా పాటించేవిధంగా ఉత్తర్వులు ఇస్తామని బెంచ్ ప్రకటించింది. న్యాయం, వైద్యం సమ్మెలోకి వెళ్లకూడదని బెంచ్ ప్రకటించింది. వైద్యులు వెంటనే తమ విధుల్లోకి చేరాలని, దేశంలోని నిరుపేదల ఆరోగ్యాన్ని మరింత అధ్వాన్న స్థితికి చేర్చకూడదని అన్నారు. కొన్ని ప్రాంతాల్లోప్రజలు వైద్యుల నియామకాలకోసం రెండేళ్లకుపైగా వేచి ఉన్న సందర్భాలున్నాయని చెపుతున్న సుప్రీం కోర్టు ఇందుకోసం నేషనల్ టాస్క్‌ఫోర్స్‌ను సిఫారసుచేసింది. అలాగే కమిటీలో సభ్యులను కూడా ప్రకటించిన సంగతి తెలిసిందే.

## మమతతో మేనల్లుడికి అభిప్రాయ భేదాలు!

**కోల్‌కతా, ఆగస్టు 22:** కోల్‌కతాలో ఆర్జికాం వైద్యకళాశాలలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో, ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీ విభేధిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. సిబిఐ వెంటనే దర్యాప్తు చేసి బాధితురాలికి న్యాయం చేయాలంటూ సిఎం చేస్తున్న ర్యాలీలకు అతడు దూరంగా ఉండటం ఈ వాదనలకు మరింత బలం చేకూరుస్తోంది. ముఖ్యంగా ఆర్జికార్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌పై ఆరోపణలు వచ్చిన వెంటనే అతడిని సస్పెండ్ చేయడం ఆపై కలకత్తా నేషనల్ మెడికల్ కాలేజీలో అతడికి పోస్టింగ్ ఇవ్వడంపై అభిషేక్ అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. సాధారణంగా తన క్లీన్ ఇమేజ్‌ను కాపాడుకొనేందుకు ఇష్టపడే మమతా బెనర్జీ ఆర్జికార్ మెడికల్ కాలేజీ విషయంలో మాత్రం కఠిన చర్యలు తీసుకోలేదని అభిషేక్ బెనర్జీ అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. సిఎంతో సన్నిహితంగా ఉండే ఓ చిన్న డాక్టర్ల బృందం సహకారం ఘోష్‌కు ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ ఇమేజ్‌ను ప్రజల్లో కాపాడాలంటే కఠిన వైఖరిని అనుసరించాలని అభిషేక్ అభిప్రాయపడుతున్నట్లు సమాచారం.

వాస్తవానికి ఆగస్టు 14న కొందరు గూండాలు కళాశాలలో చొరబడి అరాచకం సృష్టించినపుడు కూడా అభిషేక్ తక్షణమే పోలీస్ కమిషనర్‌తో మాట్లాడి కఠిన చర్యలు తీసుకోవాలని కోరాడు. ఇక సుప్రీంలో విచారణ జరుగుతున్న సమయంలోను మమతానే నేరుగా మీడియాతో సంబంధాలను పర్యవేక్షించారు. అభిషేక్ బెనర్జీ మీడియా బృందాన్ని ఆమె పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. పశ్చిమబెంగాల్ హత్యాచార ఘటనలో గతవారం ఆర్‌జికార్ ఆసుపత్రిపై జరిగిన విధ్వంసానికి సంబంధించి ముగ్గురు పోలీసు అధికారులు సస్పెండ్ అయ్యారు. ఆసుపత్రిపై విధ్వంసం జరిగిన సమయంలో అక్కడే విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు అసిస్టెంట్ పోలీస్ కమిషర్లను, ఒక ఇన్‌స్పెక్టర్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణలతో వారిపైచర్యలు తీసుకొన్నట్లు కోల్‌కతా పోలీస్ విభాగం వెల్లడించింది. ఈ విషయంపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపింది. ఇక మాజీ ప్రిన్సిపల్ సందీప్‌పై ఉన్న అవినీతి ఆరోపణలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. ఆయన అనాథ శవాలనుకూడా విక్రయించేవాడని, బంగ్లాదేశ్‌కు అక్రమంగా ఔషధాలు ఎగుమతి చేసావాడని, ఆర్థిక అక్రమాలకు పాల్పడుతున్నాడంటూ గతేడాది విజిలెన్స్ కమిషన్, ఎసిబి, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లకు ఆర్‌జికార్ మాజీ వైద్యుడు , ప్రస్తుత ముర్షిదాబాద్ వైద్య కళాశాల డిప్యూటీ సూపరిటెండెంట్ అక్తర్ అలీ ఫిర్యాదు చేశారు. దీనిపై కూడా ప్రభుత్వం దృష్టిపెట్టింది.

## అధ్యక్ష ఎన్నికల పోటీ నుంచి వైదొలగనున్న రాబర్ట్ కెన్నడీ జూనియర్



**వాషింగ్టన్, ఆగస్టు 22:** అమెరికా అధ్యక్ష ఎన్నికల పోరు నుంచి స్వతంత్ర అభ్యర్థి రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్ వైదొలగనున్నారు. ఈ విషయాన్ని గురువారం అమెరికా మీడియా సంస్థలు న్యూయార్క్‌టైమ్స్, సిఎన్ఎన్ వెల్లడించాయి. ప్రస్తుతం కెన్నడీకి దేశవ్యాప్తంగా 8.7 శాతం ఓటర్ల మద్దతు ఉన్నట్లు ది హిల్ పత్రిక నిర్వహించిన సర్వే పేర్కొంది. ఆయన భవిష్యత్తులో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు మద్దతు ఇవ్వనున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్‌లో ట్రంప్-హారిస్ మధ్య తీవ్రమైన పోటీ ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా కెన్నడీ మద్దతు ఆయనకు లభించడంతో స్వింగ్ స్టేట్స్‌లో ఎన్నికల ఫలితాలను ఇది ప్రభావితం చేసే అవకాశం ఉంది.

అమెరికాలోని ప్రముఖ రాజకీయ కుటుంబ వారసుడిగా, లాయర్‌గా జూనియర్ కెన్నడీ సుపరిచితం.ఆయన కూడా ట్రంప్, కమలాకు పోటీగా ఎన్నికల బరిలోకి దిగారు. కానీ, ప్రచారంలో అనుకున్నంత దూకుడు లేదు. ఈ నేపథ్యంలో ఆయన శుక్రవారం అమెరికాలోని అరిజోనా నుంచి దేశప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని ఆయన ప్రచార బృందం వెల్లడించింది. అదే సమయంలో ఆయన తన ప్రచారాన్ని కూడా సస్పెండ్ చేయవచ్చని సిఎన్ఎన్ అంచనా వేసింది. మరోవైపు రిపబ్లికన్ రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ కెన్నడీని పొగడ్తలతో ముంచెత్తారు. 'అతడో బ్రిలియంట్. అతడితో నాకు చాలారోజులుగా పరిచయం ఉంది. ఆయన వైదొలగుతున్నారనే విషయం నాకు తెలియదు. ఒకవేళ ఆయన ఆ దిశగా ఆలోచిస్తే.. స్వాగతిస్తాను' అని పేర్కొన్నారు.

# సిఎం చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

## కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 22, ప్రభాతవార్త:** అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఈనెల 23న కొత్తపేట మండలం వానపల్లి్లలో జరిగే ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్లో ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో అమలు చేసే ఉపాధి హామీ పనులను రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 23న గ్రామసభలు నిర్వహించి నిర్ణయించనున్నారని, ఆ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కొత్తపేట మండలం వానపల్లిలో జరిగే గ్రామ సభలో పాల్గొనడానికి జిల్లాకు వస్తున్నారన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. గ్రామంలోని పళ్ళాలమ్మ అమ్మవారి గుడి దగ్గర ఏర్పాటు చేసు్తన్న కార్యక్రమంలో సభా వేదిక ఏర్పాట్లు కొత్త్తపేట రెవెన్యూ డివిజినల్ అధికారి పర్యవేక్షించాలన్నారు. సభా వేదిక పరిసర ప్రాంతాల్లో చక్కని పారిశుద్ధ్యం నిర్వహించడం, గ్రామసభను మార్గ దర్శకాల ప్రకారం నిర్వహించేలా జిల్లా పంచాయతీ అధికారి చర్యలు తీసుకో వాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా అధికారులు కార్య క్రమంలో అందరికీ తాగునీరు అందేలా చూడాలన్నారు. విద్యుత్ అధికారులు విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట జనరేటర్లను ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారులు గ్రామసభ జరిగే సమయంలో స్నాక్స్, రీ ఫ్రెష్మెంట్స్‌ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సభా ప్రాంగణంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి డాక్టర్లు, అత్యవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని 104, 108 వెహికల్స్‌ను సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్యాధికారులకు తెలిపారు. ముఖ్యమంత్రి కాన్వాయ్‌కి వాహనాలు ఏర్పాటు, పార్కింగ్ ప్రదేశాల్లో టోయింగ్ వేయకలను ఏర్పాటు చేయాలని జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ ఏర్పాటు, గ్రీన్ రూమ్, వీవీఐపీల సీటింగ్ ఏర్పాట్లను ఆర్అండ్‌బి అధికారులు, అమలాపురం రెవెన్యూ డివిజినల్ అధికారి పర్యవేక్షించాలన్నారు. సభా ప్రాంగణంలో అగ్నిమాపక వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు. సభా ప్రాంగణానికి చేరుకునే వాహనాలకు పార్కిం గ్ ఏర్పాట్లు, ప్రింట్ మరియు ఎల క్ట్రానిక్ మీడియాకి మీడియా పాసులు, సిబ్బందికి డ్యూటీ పాసులను కొత్త్తపేట రెవెన్యూ డివిజినల్ అధికారి ఏర్పాటు చేయాల న్నారు. సౌండ్ సిస్టమ్, ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాట్లు, మీడియా కోఆర్డి నేన్, కార్యక్రమాన్ని లైవ్ కవరేజ్ చేయడం తదితర అంశాలను జిల్లా పౌర సంబంధాల అధికారి పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, అమలాపురం ఆర్‌డిఓ జి.కేశవర్ధన్ రెడ్డి, కొత్తపేట ఆర్డీఓ, అధికారులు తదితరులు

# వేదోక్తంగా సంకష్టహర చతుర్థి



గణేశహోమం నిర్వహిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 22, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో సంకష్టహర చతుర్థి పూజాదికాలు వేదోక్తంగా అర్చకస్వాములు గురువారం నిర్వహించారు. వేదపండితుల మంత్రోఛ్చారణల నడుమ పంచద్రవ్యాలతో అభిషేకం పూర్తిచేసి సుగంధ పరిమళ పుష్పాలతో చూడముచ్చటగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**- శ్రీ దక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు:** గురువారం సందర్భంగా శ్రీ దక్షిణామూర్తి స్వామివార్లకు దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోఛ్చారణల నడుమ పంచ ద్రవ్యాలతో అభిషేకం పూర్తిచేసి సుగంధ పరిమళ పుష్పాలతో చూడముచ్చటగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

**- దుర్గమ్మ సేవలో వ్యాసాశ్రమ పీఠాధిపతి:** దుర్గమ్మను గురువారం ఏర్పేడుకు చెందిన శ్రీ వ్యాసాశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పరిపూర్ణానంద గిరి స్వామీజి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదస్వస్తి పలికారు.

**- దుర్గమ్మ సేవ లో జమ్ము కాశ్మీ ర్ అధికారి:** దుర్గమ్మను గురువారం జమ్ము అండ్ కాశ్మీర్ పబ్లిక్ సర్వీస్ కమీషనర్ సతీష్ చంద్ర దంపతులు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసా దం, శేష వస్త్రం, మె మొం టోలను అందిం చారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



కాశ్మీర్ పబ్లిక్ సర్వీస్ కమీషనర్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందచేస్తున్న ఆలయ సిబ్బంది

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న శాశ్వత అన్నదాన పథకానికి రు.1,00,011లను విరాళంగా బుధవారం విజయవాడకు చెందిన రాయప్రోలు బేబి సరోజిని విరాళంగా అందించారు. కొత్తపల్లి వెంకటకృష్ణ పేరిట అన్నదానం జరుపుటకు ఆలయ ఇఓ కెఎస్ రామారావుకు ఈ విరాళందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు ఇఓ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- క్యూలైన్లలో ఈఓ తనిఖీలు :** దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తుల క్యూలైన్లను ఇఓ కెఎస్ రామారావు గురువారం తనికీ చేశారు. స్కానింగ్ పాయింట్ వద్ద ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు.

# జమ్ముకాశ్మీర్‌లో పొత్తులు ఖరారు

## నేషనల్ కాన్ఫరెన్స్‌తో కలిసి పోటీకి కాంగ్రెస్ రెడీ

**శ్రీనగర్, ఆగస్టు 22:** జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగడంతో కాంగ్రెస్ పార్టీ కసరత్తులు వేగవంతం చేసింది. స్థానికంగా మంచి పట్టుఉన్న పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తులకు వచ్చింది. అవగాహనతో కూడిన పోటీ చేసేందుకు నిర్ణయించింది. ఎన్నికలకు పార్టీకేడర్‌ను చైతన్యం చేసేందుకు ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలు శ్రీనగర్‌లో ఏర్పాటయిన కాంగ్రెస్ కేడర్ సమావేశంలో పాల్గొని ఎన్నికల్లో మనదే విజయం అంటూ పార్టీపరమైన హామీలు కూడా గుప్పించారు. ఇదిలా ఉంటే మరోపక్క నేషనల్ కాన్ఫ రెన్స్‌తో కూడా సంప్రదింపులు జరిపింది. సీనియర్ నాయకులు మాజీ ముఖ్యమంత్రులు ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా ఇతర సీనియర్లతో జరిపిన చర్చలు ఫలవంతం అయ్యాయి. మొత్తం 90స్థానాల్లో ఏఏ స్థానాల్లో పోటీచేయాలన్నది కూడా ఖరారుచేసుకున్నట్లు సమాచారం. కాశ్మీర్‌లోయలో 12 స్థానాల్లో కాంగ్రెస్ పోటీచేయాలనినిర్ణయించింది. జమ్ముడివిజన్‌లో నేషనల్ కాన్ఫరెన్స్‌కు 12 సీట్లను కూడా ఆఫర్‌చేసినట్లు సమాచారం. ఇటీవలజరిగినలోక్‌సభ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తుపెట్టుకుని కాంగ్రెస్ పోటీచేసింది. జమ్ములోని రెండు లోక్‌సభ స్థానాలు, లడక్‌లోని ఒక స్థానం నుంచి పోటీ చేసింది. కాశ్మీర్‌లోని మూడు స్థానాలనుంచి ఎన్సీ ముగ్గురిని పోటీకి దించింది. ఎన్సీ రెండు చోట్ల గెలుపొందగా కాంగ్రెస్ మూడు స్థానా ల్లోను ఓటమి పాల యింది. 90 స్థానాల్లో జమ్ము డివిజన్‌లో 43, కాశ్మీర్ డివిజన్‌లో 47 స్థానాలున్నాయి. వచ్చేనెల 18,25,అక్టోబరు ఒకటవ తేదీన మూడుదశల్లోజరిగే ఎన్నికలకుగాను ఇప్పటి నుంచే కాంగ్రెస్ తన ఎన్నికల వ్యూహాలను అమలుచేస్తోంది. 2014 తర్వాత జరుగుతున్న తొలి ఎన్నికలు కావడంతో కాంగ్రెస్ ఫోకస్ పెంచింది.

చివరి ఎన్నికల్లో 87 స్థానాలకు పోటీచేయగా పిడిపి 28 సీట్లు గెలిచింది. బిజెపి 25 సీట్లు గెలిచింది. నేషనల్‌కాన్ఫరెన్స్ 15 సీట్లు, కాంగ్రెస్ 12 సీట్లు గెలిచాయి.

ఎన్కిల ఫలితాల్లో మెజార్టీకి అవసరమైన 44 సీట్లు మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో పిడిపి, బిజెపిలు కూటమిగా వచ్చి ముఫ్తీమహ్మద్ సయీద్ నాయకత్వంలోప్రభుత్వం ఏర్పాటుచేసినా మూన్నాళ్లముచ్చటగానే మిగిలింది. ప్రభుత్వాన్ని రద్దుచేసి రాష్ట్రపతి పాలనను విధించారు. ఇపుడు తొలి అసెంబ్లీ ఎన్నికల్లో పాగా వేసేందుకు బిజెపి కూడా సమాయత్తం అవుతోంది. స్థానిక పార్టీలు, కాంగ్రెస్ జమ్ము డివిజన్‌లో బిజెపిని 29 సీట్లకు తగ్గించాలని చూస్తున్నాయి. ఆతర్వాత ఎన్నికయి స్థానిక పార్టీలతోకలిసి ప్రభుత్వం ఏర్పాటుకు నిర్ణయించింది. బిజెపినుంచి పలువురు స్థానిక నాయకులు పార్టీని వీడివెళ్లి పోయారు.

# నేటి నుంచి రాష్ట్రం మీదుగా కొచ్చిన్-షాలిమార్ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 22 ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ నేటి నుంచి రాష్ట్రం మీదుగా కొచ్చిన్-షాలిమార్-కొచ్చిన్‌ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కొచ్చిన్ నుంచి షాలిమార్ వెళ్లే నెంబర్ 06081 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ నేటి నుంచి (ఈ నెల 23 సెప్టెంబర్ 13 వరకు) ప్రతి శుక్రవారాల్లో సాయంత్రం 4:20 గంటలకు కొచ్చిన్ నుంచి బయల్దేరి, ఆదివారం మధ్యాహ్నం 01:40 గంటలకు షాలిమార్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో షాలిమార్ నుంచి కొచ్చిన్‌కు బయల్దేరి నెంబర్ 06082 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 26 నుంచి సెప్టెంబర్ 16 వరకు ప్రతి సోమవారం మధ్యాహ్నం 2:20 గంటలకు షాలిమార్ నుంచిబయల్దేరి బుధవారం తెల్లవారుజామున 4:20 గంటలకు కొచ్చిన్ చేరుకుంటుంది. ఈ రైలు సర్వీసులు రాష్ట్రంలో రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, దువ్వాడ, విజయనగరంలతో పాటు, కేరళ, తమిళనాడు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలోని ముఖ్యమైన రైల్వే స్టేషన్‌లలో నిలుస్తాయి.

# శాంతి భద్రతల విషయంలో చంద్రబాబు విఫలం

## - ప్రజాస్వామ్య బద్ధంగానే టిడిపి దౌర్జన్యాలను ఎదుర్కొంటాం
## - ఎస్పీని కలిసి జిల్లాలో శాంతిభద్రతలపై ఫిర్యాదు చేసిన వైఎస్సార్సీనేతలు

**అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త బ్యూరో** మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్తే.. దాడులకు పాల్పడే ప్రయత్నం చేస్తున్నారని పెద్దారెడ్డి తాడిపత్రి నియోజకవర్గానికి వెళ్తే తప్పేంటని మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితులపై తాడిపత్రిలో ఇటీవల జరిగిన ఘటనలపై జిల్లా ఎస్పీ జగదీష్‌ను వైసీపీ ముఖ్య నేతలు కలిసి వివరించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి శంకర్‌నారాయణ, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, కార్పొరేటర్ సాకే చంద్రశేఖర్, జేసీఎస్ కన్వీనర్ శివారెడ్డిలు గురువారం కలిశారు. ఈ సందర్భంగా తాడిపత్రిలో ఇటీవల మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై దాడికి యత్నించడమే కాకుండా వైసీపీ నేత నివాసంపై జరిగిన దాడులను, ఆస్తుల ధ్వంసాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. టిడిపి నేతలు అప్రజాస్వామికంగా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా వైసీపీ నేతలకు రక్షణ కల్పించాలని ఎస్పీకి వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితిపై ఎస్పీతో వారు చర్చించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ అనుమతితో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లారన్నారు. అయితే తాడిపత్రికి మాజీ ఎమ్మెల్యే వెళ్లేందుకు అధికార పార్టీ నేతలు అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. తాడిపత్రిలో వైసీపీ కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయిందని, వైసీపీ శ్రేణులపైనే దాడులు చేసి తిరిగి వారిపైనే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు నాయకత్వంలో వ్యవస్థలకు రక్షణ లేకుండా పోతోందని ఒక మాజీ ఎమ్మెల్యేకు రక్షణ లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో 1995 నాటి ముఖ్యమంత్రిని చూస్తారని చంద్రబాబునాయుడు మాట్లాడుతున్నారని 1995 నాటి పరిస్థితులు అంటే జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితి ఘోరంగా ఉండేదని, తిరిగి అలాంటి పరిస్థితులను తీసుకొస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడుతామని శాంతి భద్రతలు శాంతియుతంగా తమ ప్రయత్నం చేస్తున్నామని వైసీపీ నేతలకు రక్షణ లేకుంటే తామే రోడ్లపైకి వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని స్పష్టం చేశారు.



ఎస్పీని కలిసిన అనంతరం విలేకర్లతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, వైఎస్సార్సీ నేతలు

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలో ఉండే పరిస్థితి కల్పించాలని లేదంటే తామే తాడిపత్రికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. కేవలం అధికార పార్టీకి సమయం ఇవ్వాలన్న భావనతోనే తాము ఉన్నామని అయితే టిడిపి నేతలు దీనిని అలుసుగా తీసుకుంటే తాము కూడా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య క్విడ్ ప్రోకో

## చీకటి ఒప్పందానికి రాజ్యసభ అభ్యర్థే సాక్షి
## 38 మంది ఎమ్మెల్యేలున్నా బిఆర్ఎస్ నామినేషన్ ఎందుకు వేయలేదు?
## అదానీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ధర్నా చేయడం సిగ్గుచేటు
## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొద్ది రోజులుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలు తెలంగాణ ప్రజలకు నష్టం చేకూరేలా ఉన్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం ఒకన ప్రకటన విడుదల చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు 420 హామీల అమలు కోసం రాష్ట్ర ప్రజలంతా గంపెడు ఆశతో ఎదురుచూస్తున్నారన్నారు. ముఖ్యంగా రైతులందరికి రుణమాఫీ చేశామని ప్రభుత్వం చెబుతున్నా మాటలకు క్షేత్రస్థాయి అమలైన తీరుకు పొంతనే లేదన్నారు. నూటికి 70 శాతం మంది రైతులు రుణమాఫీ అందక తీవ్ర ఆందోళనతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే తులం బంగారంతో పాటు స్కూటీతో పాటు ప్రతి మహిలకు రూ.2,500ల చొప్పున నెలనెల నగదు ఇస్తామని హామీలను నమ్మి ఓటిసిన మహిళలంతా వాటి కోసం గత ఎనిమిది నెలలుగా ఆశగా ఎదురుచూస్తు న్నాన న్నారు. ఒక్కో నిరుద్యోగికి ప్రతినెల రూ.4,000 నిరుద్యోగ భృతి, వృద్దులకు నెలనెలా రూ.4,000 చొప్పున ఆసరా పెన్షన్ అందిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన మాటలను నమ్మి రాష్ట్రంలోని నిరుద్యోగులు, వృద్దులు ఆశతో ఉన్నారన్నారు. ఎనిమిది నెలలు అయినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ప్రధానప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ అందుకు భిన్నంగా వ్యవహరించడం విస్మయం కలిగిస్తోందన్నారు. అధికార పార్టీతో బిఆర్ఎస్ కుమ్మక్కైందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయడం సాధ్యం కాదని తేలిపోయిందన్నారు. అధికార కాంగ్రెస్‌పార్టీ బిఆర్ఎస్‌తో కలిసి ప్రజల చర్చను పక్కదారి పట్టిస్తున్నాయన్నారు. ఇద్ద మధ్య క్విడ్ ప్రోకో (నీకింత నాకింత లాభం) ఒప్పందంలో భాగంగా కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, మియాపూర్ భూములు, నయీం డైరీ కేసులను పూర్తిగా నీరుగార్చారన్నారు. కెసిఆర్ కుటుంబాన్ని జైలుకు వెళ్లకుండా తప్పించారన్నారు. లిక్కర్ కేసులో అడ్డంగా దొరికి జైలు పాలైన కెసిఆర్ కుమార్తె కవితకు బెయిలు ఇప్పించేందుకు స్వయంగా కాంగ్రెస్ నేత కోర్టులో విశ్వప్రయత్నం చేస్తూ వాదనలు వినిపించారన్నారు. అందుకు ప్రతిఫలంగా బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సీటుకు మద్దతు ఇచ్చిందన్నారు.

బాధ్యతాయుతమైన అధికార, ప్రతిపక్ష పార్టీలు ఆడుతున్న డ్రామాలను, ఇద్దరి మధ్య కొనసాగుతున్న చీటకి ఒప్పందాలను బిజెపి ఒప్పందాలను బిజెపి కొనసాగుతున్న చీకటి ఒప్పందాలను బిజెపికి ఎప్పటికప్పుడు బట్టబయలు చేస్తుండంతో ఓర్వలేని కాంగ్రెస్, బిఆర్ పార్టీలు రెండు కుమ్మక్కై ప్రజలకు ప్రయోజనం లేని అంశాలపై లొల్లి చేస్తూ చర్చను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. అదేవిధంగా బిజెపిని బదనాం చేసేందుకు అదానీ, సెబీ అంశాలను సిఎం రేవంత్‌రెడ్డితో సహా కాంగ్రెస్ నేతలు తెరపైకి తీసుకొచ్చి పక్కదాని పట్టిస్తున్నారన్నారు. దావోస్ వెళ్లినప్పుడు ఆదానీ గ్రూప్ చైర్మన్ ఆదానీ గ్రూప్ చైర్మన్ గౌతం ఆదానీతో సమావేశమై రూ.12400కోట్ల ఒప్పందాలు కుదర్చుకున్నారన్నారు. గ్యారెంటీలు, రుణమాఫీపై దృష్టిసారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నేను ప్రజల మనిషిని.. సెక్యూరిటీ అవసరం లేదు

## మంత్రి పదవిపై ఎలాంటి చర్చ జరగలేదు
## నిరంకుశ పాలనను అంతమొందించేందుకే
## కాంగ్రెస్‌తో పొత్తు: మీడియాతో ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ఇటీవల గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్షుడు ప్రొ.కోదండరాం తనకు కేటాయించిన సెక్యూరిటీని నిరాకరించారు. తాను ప్రజల మనిషినని, సెక్యూరిటీ ఉండటం వల్ల ప్రజలతో తనకున్న సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ప్రొ.కోదండ రాం గురువారం మీడియా ప్రతినిధులతో పలు అంశాలపై చిట్‌చాట్ నిర్వహిం చారు. ఎమ్మెల్సీగా తన పాత్ర కొత్తగా ఉందనీ, వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజలు సమస్య లపై విజ్ఞాపన పత్రాలు ఇస్తున్నారనీ, వాటిని పరిశీలించి పరిష్కా రానికి సంబంధిత అధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎలాగైతే ప్రజల మధ్యన ఉన్నామో ఇప్పుడు కూడా అదే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరిస్తాననీ, ఈ శని ఆదివారాల్లో శిక్షణా



తరగతులు ఏర్పాటు చేసుకున్నామని వెల్లడించారు. తనకు మంత్రి పదవి ఇచ్చే విషయంపై ఎలాంటి చర్చ జరగలేదనీ, కానీ విస్తృతమైన పాత్ర పోషించాలని కోరుతున్నారని తెలిపారు. ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అభివృద్ధి కోసం మరో పోరాటం చేయాలని జయశంకర్ సార్ చెప్పేవారనీ, ఇప్పుడు అదే విధంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ప్రజల సమస్యలను తెలిపేందుకు అవకాశం ఉండేది కాదనీ, నిరసన కార్యక్రమాలు చేపడితే ముందస్తు అరెస్టులు నిర్బంధాలతో అప్రజాస్వామికంగా వ్యవహరించే వారని అలాంటి పరిస్థితుల్లో ఐక్య పోరాటాల ద్వారా నిరంకుశ పాలనను ఓడించడానికి తప్పని పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకున్నట్లు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలలో టీజేఎస్ పార్టీ చేసే అంశంపై రాష్ట్ర కమిటీలో చర్చించాలనీ, డబ్బుల రాజకీయాల్లో వెనకబడి ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ ఒక నైతిక శక్తిగా నిలబడ్డామన్నారు. ఒకేసారి పెద్ద మొత్తంలో రుణమాఫీ చేయడం సాహసోపేత నిర్ణయమనీ, కొద్ది మంది రైతులకు రుణమాఫీ జరగలేదనీ, గత ప్రభుత్వంలో రేషన్ కార్డు పంపిణి జాప్యం వల్ల రుణమాఫీలో ఇబ్బందులు తలెత్తాయని స్పష్టం చేశారు. పదేళ్ల మున్సిపల్ శాఖ మంత్రిగా చేసిన కేటీఆర్ అక్రమ కట్టడాలను ఎందుకు కూలగొట్టలేదనీ, అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్ లీజుకు తీసుకున్నానని చెప్పడం సిగ్గుచేటని పేర్కొన్నారు. పదేళ్ల తెలంగాణను విధ్వంసం చేసిన వాళ్లే నీతి మాటలు మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి ఎమ్మెల్సీ కోదండరాం విమర్శించారు.

# గ్రేటర్ హైదరాబాద్ శివార్లలో మరో హత్య

## బిటెక్ విద్యార్థిని కత్తులతో పొడిచిన నిందితులు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఆగస్టు 22, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగర శివార్ల లో ఓ బిటెక్ విద్యార్థి దారుణ హత్యకు గురయ్యాడు. స్నేహితులతో కలిసి హోటల్‌కు వచ్చిన సదరు విద్యార్థిపై కత్తులతో ప్రత్యర్థులు దాడి చేసి కడతేర్చారు. ఈ సంఘటన నగరానికి కూతవేటు దూరంలో ఉన్న బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. గత పక్షం రోజుల్లో ఇదే పిఎస్ పరిధిలో ఈ హత్య రెండవది కావడం గమనార్హం. సరిగ్గా రెండు వారాల క్రితం బాలాపూర్ ఆర్‌సిఐ రోడ్డులో రౌడీషీటర్ రియాజ్‌ను ప్రత్యర్థులు కారుతో ఢీకొట్టి రివాల్వర్‌తో కాల్పులకు తెగబడి రాడ్లు, కర్రలతో మోది హత్య చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇంతలో ఇదే పిఎస్ పరిధిలో మరో హత్య జరగడం కలకలం రేపుతోంది. ఇటీవల కాలంలో బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తరచుగా హత్యలు జరుగుతుండడం అటు పోలీసుల్లో ఇటు ప్రజల్లో కలవరం రేకిత్తిస్తు న్నది. గురువారం సాయంత్రం జరిగిన హత్యాస్థలిని మహేశ్వరం డిసిపి సునీతారెడ్డి సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. తాజాగా జరిగిన బిటెక్ విద్యార్థి హత్యకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా మధిర ప్రాంతానికి చెందిన శాంతయ్య కుటుంబం చాలా సంవత్సరాల క్రితం బాలాపూర్ ప్రాంతానికి వచ్చి నివసిస్తున్నది. అయితే శాంతయ్య కొడుకు మోండ్రు ప్రశాంత్ (21) నాదర్‌గుల్‌లోని ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో బిటెక్ రెండవ సంవత్సరం చదువుతు న్నాడు. అయితే గురువారం సాయంత్రం కాలేజీ నుండి బాలాపూర్‌కు వచ్చిన ప్రశాంత్ స్థానికంగా ఉన్న మండి 37 అరేబియన్ రెస్టారెంట్‌కు వచ్చాడు. అక్కడ పాన్‌షాప్ వద్ద ఏదో విషయంలో గొడవ జరగగా అక్కడే ఉన్న నలుగురిలో ఒకడు కత్తితో దాడి చేసి విచక్షణారహితంగా పొడిచాడు. దీంతో తీవ్ర గాయాల పాలైన విద్యార్థి విలవిలలాడుతూ అక్కడికక్కడే మృతి చెందాడు.

# ప్రపంచంలో రెండో అతిపెద్ద వజ్రం లభ్యం

## 2,492 క్యారట్ల విలువైనదిగా కంపెనీ వెల్లడి

**గాబొరోన్(బోట్స్‌వానా), ఆగస్టు 22:** బోట్స్‌వానాలోని కరోవే గనిలో 2492 క్యారట్ల అత్యంత విలువైన వజ్రం లభిం చింది. ప్రపంచంలోనే ఇది రెండో అతి పెద్ద వజ్రమని లుకారా డైమండ్ కార్పొరేషన్ గురువారం వెల్లడించింది. కరోవే గనిలో ఏర్పాటుచేసిన ఎక్స్‌రే డిటెక్షన్ టెక్నాలజీ ఆధారంగా ఈ వజ్రాన్ని గుర్తించినట్లు కంపెనీ తెలిపింది.

1905లో దక్షిణా ఫ్రికాలో వెలికితీసిన 3106 క్యారెట్ల కల్లినల్ వజ్రయం ప్రపంచంలోనే అతిపెద్దది. అయితే తాజాగా లభించిన ఈవజ్రం రెండో అతిపెద్ద వజ్రంగా నిలిచిందని కంపెనీ వివరించింది. ఈ వజ్రం విలువ, నాణ్యత విషయాలను మాత్రం కంపెనీ వెల్లడించలేదు. ఈ అసాధారణమైన 2,492 క్యారెట్ల వజ్రాన్ని గుర్తించడం ఎంతోసంతోషంగా ఉందని లుకారా కార్పొరేషన్ అధ్యక్షుడు విలియం లాంబ్ వ్యాఖ్యానించారు.

# నెల్లికల్లు ఎత్తిపోతల పథకానికి ఏప్రిల్ ఆఖరుకల్లా భూసేకరణ పూర్తి చేయాలి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 22,ప్రభాతవార్త:** నెల్లికల్లు ఎత్తి పోతల పథకానికి భూసేకరణ ఎట్టి పరిస్థితిలో అడ్డు కాకూడదని, వచ్చే యేడాది ఏప్రిల్‌కల్లా పూర్తి చేయాలని నీటి పారుదలశాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులకు హితవు చెప్పారు. గురువారం సెక్రటేరియట్‌లో నల్లగొండ లోకసభ సభ్యుడు కుందూరు రఘువీర్‌రెడ్డి, శాసనసభ్యులు కుందూర్ జయధీర్‌రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిలతో పాటు ఇఎన్‌సి అనిల్‌కుమార్, నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, చీఫ్ ఇంజనీర్లు అజయ్ కుమార్, నాగేశ్వరావు తదితరులు పాల్గొని నల్లగొండ జిల్లా లోని నెల్లికల్లు ఎత్తిపోతల పథకం పురోగతి, నీటివనరుల అభివృద్ధి, మరమ్మతులపై కార్యచరణపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్య క్షతన సమీక్ష చేశారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ భూసేకరణ విషయంలో భూములు కోల్పోతున్న రైతులతో త్వరితగతిన సంప్ర దింపులు జరపాలని సూచించారు. అటవీశాఖ భూములకు అదనంగా చెల్లించాల్సిన చెల్లింపుల విషయంలో కూడా ప్రతపాదనలు చేయాలని కోరారు. పెండిగ్‌లో ఉన్న 23 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాలని సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో కొత్తగా నిర్మించ తలపెట్టిన చెక్‌డ్యామ్ నిర్మాణానికి పాలనపరమైన అనుమతులు తీసుకోవడంతో పాటు మొత్తం ఐదు చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి టెండర్ ప్రక్రియ నిర్వ హణ మొదలు పెట్టామని తెలిపారు.

ఎంఆర్‌పి పరిధిలోని లోలెవల్ కెనాల్‌లో జంగల్ కటింగ్ వెంటనే మొదలుపెట్టాలని సూచించారు. నాగా ర్జునసాగర్ కెనాల్ పరిధిలోని కాలువలు మరమ్మతు చేయాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి సూచించారు.

# పేరుకుపోతున్న ధరణి దరఖాస్తులు

## కారణాలు లేకుండానే ఎక్కువ శాతం తిరస్కరణ

## ముందుకు సాగని ప్రభుత్వ లక్ష్యం

## డెడ్‌లైన్ దాటినా కొనసాగుతున్న పాత పరిస్థితి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ప్రజలు ఎదుర్కొంటున్న ధరణి సమస్యల పరిష్కారం రోజురోజుకూ క్లిష్టతరంగా మారుతోంది. ధరణి సమస్యల పరిష్కారం లక్ష్యంగా ప్రభుత్వం ఆప్షన్లు సవరించినప్పటికీ ఫలితం ఉండటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత నెల 16న ధరణి సమస్యల పరిష్కారంపై సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.

అంతకుముందు ధరణిపై నిర్వహించిన సమావేశంలో దృష్టికి వచ్చిన అంశాలపై పరిష్కారాలను సిఎం రేవంత్ కలెక్టర్లకు సూచించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి కలెక్టర్లు అధిక ప్రాధాన్యం ఇవ్వాలనీ రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లను ఆదేశించింది. ఇందుకు ఆగస్టు 15ను డెడ్‌లైన్‌గా నిర్దేశించింది. దీంతో త్వరితగతిన ధరణి దరఖాస్తులను క్లియర్ చేయాలన్న ఉద్దేశంతో అధికారులు వాటిని పరిశీలించకుండానే తిరస్కరిస్తున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందుతున్నట్లు సమాచారం. జిల్లాల్లో ధరణి పెండింగ్ దరఖాస్తులను అకారణంగా తిరస్కరిస్తున్నట్లు సిసిఎల్ఎకు ఫిర్యాదులు అందుతున్నట్లు తెలిసింది. ధరణి దరఖాస్తులను ఎందుకు తిరస్కరిస్తున్నారు అనే కారణాన్ని రైతులకు రాతపూర్వకంగా తెలియజేయాల్సి ఉండగా ఆ నిబంధనను పట్టించుకోవడం లేదన్న ఆరోపనలు వెల్లువెత్తుతున్నాయి.

రాష్ట్రంలో మిగతా జిల్లాలతో పోలిస్తే మేడ్చల్ జిల్లా అతి చిన్నది. ఈ జిల్లా కేవలం 5 రూరల్ మండలాలతో విస్తరించి అతితక్కువ భూసమస్యలున్న చిన్న జిల్లా. కానీ, యేడాది కాలంగా ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న కేవలం 4,361 ధరణి దరఖాస్తులు కూడా పరిష్కారానికి నోచుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాల్లో ప్రతీరోజు పదుల సంఖ్యలో భూ సమస్యలు పరిష్కారం అవుతుండగా, ఇంతకు రెట్టింపు సంఖ్యలో ప్రజావాణి, ఇన్‌వార్డుల ద్వారా ప్రభుత్వానికి అందుతున్నాయి. జిల్లా అధికారులకు అందిన దరఖాస్తులు యేళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోకపోవడంతో కొందరు బాధితులు నేరుగా ప్రజాభవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తున్నారు. మండల స్థాయిలో దరఖాస్తుల పెండింగ్‌కు రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలన చేయక పోవడంతో పైరవీలు, ముడుపులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని పెద్దఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, వ్యవసాయ భూసమస్యల పరిష్కారం నిర్వహణకు గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ఆశించిన మేర ఫలితాలు ఇవ్వక పోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది.

గతంలో మాదిరి కలెక్టర్ల స్థాయిలో కాకండా తహసీల్దార్లు, ఆర్డీవోలకు దరఖాస్తుల పరిష్కార బాధ్యతలు అప్పగించింది. మండల స్థాయిలో పరిష్కారమయ్యే వాటిని తహసీల్దార్ల వద్దనే చేసేలా అక్కడ కానివి మాత్రమే ఆర్డీవో, కలెక్టర్‌స్థాయి అధికారులకు పంపించేలా ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ ధరణి దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లోనే ఉండటంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించినట్లయితే మండల స్థాయిలోనే అధిక శాతం దరఖాస్తులు క్లియర్ అయ్యే అవకాశం ఉందనీ, అందుకు భిన్నంగా అధికారులు వ్యవహరిస్తుండటంతో ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



గురువారం గాంధీభవన్‌లో మీడియాతో సిడబ్ల్యుసి మెంబర్ సల్మాన్‌ఖుర్షిద్

## అదానీకి ప్రధాని మోడీ మద్దతు..

# ఆ మద్దతుతో కోట్లకు పడగలెత్తిన సెబీచైర్మన్

## సిడబ్ల్యుసి సభ్యుడు సల్మాన్‌ఖుర్షిద్

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** అదానీకి ఎల్లప్పుడు ప్రధాని మోడీ మద్దతు ఇస్తారని, ఆయన అండదండలతో కొవిడ్ సమయంలో ప్రపంచమే ఆర్థికంగా చతికిలపడినా మోడీని నమ్మిన బంట్లుగా ఉండే కొద్దిమంది వ్యక్తులు అక్రమంగా డబ్బులు పోగేసుకున్నారని సిడబ్ల్యుసి మెంబర్ సల్మాన్‌ఖుర్షిద్ ఆరోపించారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో జాతీయ నాయకుడు గురుదీప్‌సింగ్ సప్పల్‌తో కలిసి మాట్లాడారు. దేశంలోనే ఇది అత్యంత ఘోరమైన ఆర్థిక కుంభకోణమని దీనిపై ఇడి దృష్టి సారించడం లేదని, అందుకే దేశవ్యాప్తంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ పక్షాలు ఆందోళన చేస్తున్నాయని ఆయన వివరించారు. సెబి చైర్‌పర్సన్ వెంటనే ఆ పదవి నుంచి రాజీనామాచేయాలని ఆయన డిమాండ్ చేశారు. జాయింట్ పార్లమెంట్ కమిటీ ఏర్పాటుతోనే దేశ ప్రజలకు నిజనిజాలు తెలుస్తాయని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం ఏజన్సీల పేర్లతో అదానీకి లాభాలు తెస్తుందని ఆయన అన్నారు. అదానీ కంపెనీలో షేర్లు ఇన్వెస్ట్ చేసి సెబీ చైర్‌పర్సన్ 3.71 కోట్లు సంపాదించారని ఇప్పుడు అదానీ కంపెనీతో ప్రస్తుతం ఎలాంటి సంబంధాలు లేవని నమ్మబలుకుతున్నారని ఖుర్షీద్ ఆరోపించారు.

# నేటితో ముగియనున్న ఎడ్‌సెట్ దరఖాస్తు గడువు

## రేపటి నుంచి 26 వరకు వెబ్‌ఆప్షన్లు

## 30న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా దరఖాస్తు చేసుకోవడానికి నేడు(శుక్రవారం ఆగస్టు 23) తుది గడువు. రేపటి(శనివారం) నుంచి ఈ నెల 26 వరకు వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. ఎడ్‌సెట్-2024 కౌన్సెలింగ్‌కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జులై 31న జారీ చేయగా.. అభ్యర్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవడానికి ఈ నెల 8 నుంచి 23 వరకు అవకాశం కల్పించారు. దరఖాస్తు సమయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కూడా నిర్వహించనున్నారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను నేడే ప్రకటిస్తారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 24 నుంచి 26 తేదిల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. 27న వెబ్ ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం కల్పించారు. మొదటి విడత సీట్ల కేటాయింపు ఈ నెల 30న చేపట్టనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఈ నెల 31 నుంచి సెప్టెంబర్ 4 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది.

# గర్భిణికి ఆర్టీసీ బస్సులో పురుడు పోసిన నర్సింగ్ అధికారి

## మంత్రి దామోదర రాజనర్సింహ అభినందన



**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** నిండు గర్భిణికి ఆర్టీసీ బస్సులో పురుడుపోసిన వనపర్తి జిల్లా మాతాశిశు సంరక్షణ కేంద్రంలో పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మను మంత్రి దామోదర రాజనర్సింహ అభినందించారు. కుటుంబ సంక్షేమ శాఖ పరంగా రూ.1000 క్యాష్ ప్రైజ్‌తో ఆమెను సన్మానించారు. ఇటీవల జోగులాంబ గద్వాల జిల్లా కొండపల్లి గ్రామానికి చెందిన గర్భిణి సంధ్య ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో నొప్పులు రావడంతో అదే బస్సులో ప్రయాణం చేస్తున్న నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ సాధారణ ప్రసవం చేసి తల్లీబిడ్డలను కాపాడారు. ఈ సమాచారం తెలుసుకున్న మంత్రి ఆమెను రూ.1000తో సన్మానించారు.

## త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డితో గుజ్జుల భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోనత్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డిని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి మర్యాపూర్వకంగా కలిసారు. గురువారం రాజ్‌భవన్‌కు వెళ్లిన ప్రేమేందర్‌రెడ్డి ఇంద్రసేనారెడ్డి మర్యాదపూర్వకంగా పలు అంశాలపై చర్చించారు.

# పప్పుధాన్యాల సేకరణపై సందిగ్ధం

## వానకాలం కొనుగోళ్లపై మల్లగుల్లాలు

## మిగులు దిగుబడులపైనే దృష్టి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం సాగుకు సంబంధించి మార్కెటింగ్, కొనుగోళ్ల విషయంలో కేంద్రం ఇంత వరకూ ఎటువంటి స్పష్టత ఇవ్వలేదు. ప్రధానంగా పప్పు ధాన్యాలను మద్దతు ధరలకు ఏ మేరకు కేంద్రం తీసుకుంటుందనేది సందిగ్ధత ఏర్పడింది. కేంద్రం సేకరించగా, మిగిలిన దిగుబడులను ఏం చేయాలనేదానిపై మార్కెటింగ్, వ్యవసాయ శాఖల్లో అయోమయం నెలకొంది. ప్రధానంగా కంది, పెసర, మినుము, సోయాబీన్ తదితర పప్పు ధాన్యాల విషయంలో కూడా కేంద్రం ఆచి తూచి వ్యవహరిస్తోంది. ఆయా పప్పు ధాన్యాలను మద్దతు ధరలకు అనుమతించాలని ఇప్పటికే కేంద్రానికి మార్కెటింగ్ శాఖ అధికారులు లేఖ రాయగా వాటిని పరిమితంగానే తీసుకుంటామని స్పష్టం చేయడం అధికారులను మరింత గందరగోళానికి దారితీసింది. మినుము, సోయా పంటల దిగుబడిలో సైతం 25 శాతం చొప్పున కొనుగోలు చేసేందుకు కేంద్రం నుండి గ్రీన్‌సిగ్నల్ రావచ్చని సహకార మార్కెటింగ్ సమాఖ్య అధికారులు భావిస్తున్నారు.

ఈ వానకాలం సీజనులో పప్పు ధాన్యాలు పరిమితంగా కొంటామని కేంద్రం సంకేతాలు ఇవ్వడంతో మిగిలిన దిగుబడిని ఏం చేయాలనేదానిపై ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు. తెలంగాణలో ప్రస్తుత వానాకాలం సీజనులో పప్పు ధాన్యాల సాధారణ విస్తీర్ణం 8,52,677 ఎకరాలకు గాను, ఇప్పటి వరకూ 5,27,288 ఎకరాల్లో పప్పు ధాన్యాలు సాగయ్యాయి. ఈ ఏడాది సాగైన వాటిలో కంది 4,42,837 ఎకరాల్లో సాగు చేయగా, తద్వారా దాదాపు 34 నుండి 37 లక్షల క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుందని అంచనా. అలాగే 64,057 ఎకరాల్లో పెసర పంట సాగు చేయగా సుమారు 1.60 లక్షల నుండి 3.60 లక్షల క్వింటాళ్ల వరకూ దిగుబడి రావచ్చని వ్యవసాయ శాఖ అంచనా. ఈ వానాకాలంలో కేంద్రం పప్పు ధాన్యాలను 30 నుండి 35 శాతం వరకూ మద్దతు ధరలకు కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నట్లు అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి.

కేంద్రం సేకరించగా పోను మిగిలిన దిగుబడిని ఏం చేయాలనేదానిపై మార్కెటింగ్ శాఖ అధికారులు ఎటువంటి నిర్ణయానికి రాలేకపోతున్నారు. ఇదే విధంగా మినుము, సోయా చిక్కుడు, కంది, వేరుశెనగ పంటల విషయంలోనూ కేంద్రం ఇవే మార్గదర్శకాలను అమలు చేస్తున్నందున మిగిలిన 70 నుండి 60 శాతం పంటల ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సి ఉండగా, దానిపై అధికారులు ఇంకా ఎటూ తేల్చుకోలేక పోతున్నారు.

# భారత్‌లో మాత్రమే పంటలకు మద్దతు ధరలు

## ప్రారంభమైన జాతీయ సదస్సులు

## కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ముఖ్య ఆర్థికవ్యవహారాల సలహాదారు డాక్టర్ దేవాజీత్‌కౌండ్



జాతీయ సదస్సులో పాల్గొన్న పలువురు అతిథులు

**హైదరాబాద్ (అత్తాపూర్) ఆగస్టు 22, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ పథకం జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో నిర్వహిస్తున్న ఈ సదస్సును కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ముఖ్య ఆర్థిక వ్యవహారాల సలహదారు డాక్టర్ దేవాజీత్ కౌండ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించే వ్యవస్థ ఉన్న ఏకైక దేశం భారత్ అని అన్నారు. రైతులకు వివిధ పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటిం చడంలో కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ పథకంలో పనిచేస్తున్న అధికారులే చాలా కీలకమని అన్నారు. రైతుల నుంచి పంటల సాగు ఖర్చుల వివరాలు ఎంత నాణ్యతతో సమాచారం సేకరిస్తే.. రైతులకు కనీస మద్దతు ధరలతో అంతే మేలు జరుగు తుందని ఆయన అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ పథకం సలహాదారు డాక్టర్ ధనుంజయ ప్రసాద్ శ్రీవత్సవ మాట్లాడుతూ.. పంటల సాగు ఖర్చుల వివరాలు సేకరించనిదే పంటలకు ఖరీఫ్, రబీ సీజన్‌లో కనీస మద్దతు ధరలు ప్రకటించడం సాధ్యపడదని ఆయన చెప్పారు. వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రఘురామిరెడ్డి ప్రసంగిస్తూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో పంటలకు మద్దతు ధరలు ఎంతో కీలకంగా మారయని ఆయన అన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ స్కీం సంచాలకులు డాక్టర్.సుహాసిని ఈ పథకం వివరాలను వివరించారు. 19 రాష్ట్రాల్లో 8,100 మంది ఎంపిక చేసిన రైతుల నుంచి పంటల సాగు ఖర్చులను చాలా పకడ్బందీగా సేకరిస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ పథకం పిజెటిఎస్ఎయు స్పెషల్ ఆఫీసర్ డా.శ్రీనివాస్‌రెడ్డి స్వాగతం ఉపన్యాసం చేశారు. రెండు రోజులపాటు జరగనున్న ఈ జాతీయ సదస్సులో 19 రాష్ట్రాలకు చెందిన 150 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు.

# అప్రజాస్వామికంగా దేశ సంపదను కొల్లగొడుతున్నారు

## అవినీతికి పెద్దన్నగా వ్యవహరిస్తున్న ప్రధాని మోడీ

## మంత్రి పొన్నం విమర్శ

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** పారిశ్రామికవేత్త ఆదానీ అప్రజాస్వామికంగా దేశ సంపదను కొల్లగొడుతున్నారని రాష్ట్ర రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఆదానీ రూ.లక్షల కోట్లు దాచుకునే కుట్ర వెనుక ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నారని విమర్శించారు. ఈమేరకు గురువారం మంత్రి పొన్నం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆదానీ అక్రమ ఆస్తులపై జాయింట్ పార్లమెంటరీ కమటీ వేసి విచారణ జరిపించాలనీ, ఆదానీ అక్రమాలపై విచారణ జరిపించాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎప్పుడో డిమాండ్ చేశారని గుర్తు చేశారు. ఆనాటి నుంచే ఆదానీ, మోదీ స్నేహాన్ని రాహుల్ గాంధీ బయటపెట్టారని పేర్కొన్నారు. ఆదానీ అక్రమాలపై జేపీసీ వేస్తే వచ్చే ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. ఆదానీ ఆస్తులపై ఇప్పటికైనా సమగ్ర విచారణ జరిపించాలనీ, లేదంటే ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు ఆదాని అవినీతి వ్యవహారంపై జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తున్నాయనీ, అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానికి అప్పగిస్తున్నారని విమర్శించారు. ఆదానీకి వ్యతిరేకంగా మాట్లాడితే సిబిఐ, ఈడీచే దాడులు చేయిస్తున్నారనీ, మన రాష్ట్రానికి చెందిన జీవీకే లాంటి సంస్థలను కూడా వేధించారని పేర్కొన్నారు. ఆదానీపై జాయింట్ పార్లమెంటు కమిటీ వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనీ, ఈడీ వంటి సంస్థలను కూడా ప్రధాని మోదీ రాజకీయ అవసరాల కోసం దుర్వినియోగం చేస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి పొన్నం విమర్శించారు.

# జనాన్ని తప్పుదోవ పట్టించేందుకు హిండెన్‌బర్గ్ వార్తలు

## బిజెపి ఎంపి రఘునందన్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** వ్యాపార ప్రయోజనాల కోసం ఉద్దేశ పూర్వకంగా ఇన్వెస్టర్లను, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు హిండెన్ బర్గ్ రాసిన వార్తలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలు ఖండిస్తున్నానని బిజెపి ఎంపి రఘునందన్‌రావు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తన తమ్ముళ్ల దందాలు చేసుకోవచ్చు, కానీ సెబి చైర్‌పర్సన్ ఆదానీ సంస్థలో షేర్లు కొనుక్కోవద్దా? అని ప్రశ్నించారు. భారత్ స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి షేర్స్ తీసుకోవడంపై అభ్యంతరం ఎందుకు అన్నారు. హిండెన్ బర్గ్ సంస్థ రాసిన వార్తలపై సుప్రింకోర్టు విచారణ జరిపి తీర్పు ఇచ్చిందన్నారు. వచ్చిన వార్తల్లో వాస్తవికత లేదని సర్వోన్నత న్యాయ స్థానం తేల్చి చెప్పిందన్నారు. విదేశీ జర్నలిస్టులు రాసే వార్తలే నిజమంటూ రాహుల్ భావిస్తున్నారన్నారు. ఎన్నికల్లో చావుదెబ్బ తిన్న అహంకారపూరితంగా దేశంలోని వ్యవస్థల మీద దాడిని రాహుల్‌గాంధీ కొనసాగించాలను కుంటున్నారన్నారు. మరి బ్లిట్జ్ మ్యాగజైన్‌లో వచ్చిన వార్తలపై రాహుల్‌గాంధీ ఎందుకు స్పందించడం లేదన్నారు. ఆదానీని రాష్ట్రంలో ఎందుకు పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారన్నారు. బ్లిట్స్‌లో వచ్చిన వార్తకు రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలన్నారు. ఆ ఫోటోలో ఉన్నది రాహుల్‌గాంధీ సతీమణి కాదా చెప్పాలన్నారు. దాని నుంచి డైవర్ట్ చేయడానికి హిండెన్ బర్గ్ చేస్తున్న కుట్రలకు అనుబంధంగా రాహుల్ చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో బ్లిట్జ్ పేపర్‌పై సిబిఐ విచారణ జరపాలని ముఖ్యమంత్రులతో లేఖలు రాయించగలరా అంటూ ప్రశ్నించారు. ఆదానీ-హిండెన్ బర్గ్ కేసుల్లో సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును ఇప్పటికైనా గౌరవించాలని, లేదంటే రానున్న రోజుల్లో జవాబుదారిగా నిలబడాల్సి వస్తుందన్నారు.



గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి ఎంపి రఘునందన్‌రావు

# సమగ్ర కులగణన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి

## సిఎం దృష్టికి తీసుకువెళతా: మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సమగ్ర కులగణన జరిగిన తరువాతే గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని అఖిలపక్ష పార్టీలు, బిసి కుల సంఘాల సంయుక్త సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. జాతీయ బిసి సంక్షేమ సంఘం, బిసి కుల సంఘాల జెఎసి ఆధ్వర్యంలో గురువారం లక్డికాపూల్‌లో సమగ్ర కుల గణన వెంటనే ప్రారంభించి, బిసి రిజర్వేషన్‌లను 42 శాతానికి పెంచాలనే ప్రధాన డిమాండ్‌పై ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల వెంకటేష్ అధ్యక్షత వహించగా, టి-పిసిసి కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు, రాష్ట్ర అసెంబ్లీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూధనాచారి, మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ బిసిలు తరతరాలుగా తమ హక్కుల కోసం పోరాడుతున్నారని, కాని వారిలో ఐక్యత లేదని విచారం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కులగణన జరిపే విషయంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎంతో స్పష్టతతో ఉన్నారని, సిఎం రేవంత్‌రెడ్డి కూడా చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కులగణన విషయంలో సిఎం ఢిల్లీ నుంచి రాగానే తాను స్వయంగా ఆయన దృష్టికి తీసుకు వెళతానన్నారు. వి.హనుమంతరావు మాట్లాడుతూ బిసిల భావి తరాల భవిష్యత్తు బాగుండాలంటే అందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు. కులగణన జరిగేంత వరకు పోరాటం కొనసాగించాలని పిలుపు నిచ్చారు. సిరికొండ మధు సూదనాచారి మాట్లా డుతూ కులగణనపై దేశవ్యాప్తంగా చర్చ జర గాలన్నారు. వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కులగణన చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగిన తరువాత రిజర్వేషన్‌లను పెంచితే ఫలితం ఏముంటుందని, ఎన్నికల ముందే జరపాలని డిమాండ్ చేశారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సమగ్ర కులగణన చేసి బిసిలకు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముట్టడి, సెప్టెంబరు 6న హైదరాబాద్ నగరంలో బిసి కులగణన మార్చ్ కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చిరంజీవి, బిసి నాయకులు బాలగొని బాలరాజ్‌గౌడ్, విక్రమ్‌గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్ తదితరుల పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న మహేష్‌కుమార్‌గౌడ్, వి.హెచ్, మధుసూధనాచారి, శ్రీనివాస్‌గౌడ్, జాజుల శ్రీనివాస్‌గౌడ్, వేముల వెంకటేష్ తదితరులు



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

# వాగ్దానాల అమలుకు సర్కారు కృషి చేయాలి

## ప్రజాస్వామికవాది ప్రొఫెసర్ హరగోపాల్

## సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 22, ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, తక్షణమే వాటి అమలుకు కృషి చేయాలని ప్రజాస్వామికవాది ప్రొఫెసర్ హరగోపాల్ సూచించారు. రుణమాఫీని అర్హులైన రైతులందరికీ అందించాలని, ఆరు గ్యారంటీలను ప్రజలకు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు నుండి ఇందిరాపార్కు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిధిగా హాజరై హరగోపాల్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో అసమాన తలు పెరిగిపోయాయని, వ్యవసాయరంగం రోజురోజుకు సంక్షోభంలోకి వెళుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలుచేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తొమ్మిది నెలలు గడుస్తున్నా కేవలం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప ఏమీ అమలు చేయకపోవటం శోచనీయమన్నారు. అన్ని రంగాలలో కార్మికులు తీవ్ర నిరాశా నిస్పృహలతో జీవనం సాగిస్తున్నారని, తక్షణమే ప్రభుత్వం వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే.జీ.రామచందర్, కే.రమ, గుమ్మడి నర్సయ్య, జి.వెంకేశ్వరరావు, వి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ప్రోత్సాహంతో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

## విద్యార్థుల ఆలోచనలకు కార్యరూపం ఇవ్వాలి

## ప్రభుత్వ టి-వర్క్స్ సిఇఒ జోగేశ్వర్ తనికెళ్ల

**శంషాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** పరిశ్రమను స్థాపించాలనే ఆలోచనతో ఉన్న విద్యార్థులు తమ ఆలోచనలు కార్యరూపం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వ టివర్క్స్ సీఈవో జోగేశ్వర్ తనికెళ్ల సూచించారు. శంషబాద్‌లోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీలో రెండు రోజులపాటు జరిగే టీ సమ్మేట్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. సీఈవో పద్మిని వర్ధమాన్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రవీంద్ర రాహుల్ రావు వెన్నెపల్లి చరణ్ లక్కరాజులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సమ్మేట్‌ను ప్రారంభించారు. గురు,శుక్రవారం రెండు రోజులపాటు జరిగే ఈ సమ్మేట్‌లో జోగేందర్ మాట్లాడుతూ పరిశ్రమలను స్థాపించడం అంటే ఒకేసారి వందలాదిమంది కార్మికులతో ఏర్పాటు చేయడం కాదని తమ ఆలోచనలకు నుగుణంగా ముగ్గురు నలుగురు కలిసి ప్రాథమిక స్థాయిలో పరిశ్రమను ఏర్పాటు చేసి అంచలంచల్గా ఎదిగేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పలు పథకాలను రూపొందించిందని వాటిని ఆసరాగా చేసుకుని అచలంచలుగా ఎదగాలని జోగేందర్ సూచించారు. విద్యార్థులకు తమ ఆలోచనలకు కార్యరూపం ఇస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో పద్మినితోపాటు అనుపమ్ పాండే డాక్టర్ నందితాసేథి తదితరులు పాల్గొన్నారు.

## 'కల్యాణలక్ష్మి'కి రూ.1,225 కోట్లు విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** కల్యాణ లక్ష్మి పథకం కోసం మొదటి దశలో భాగంగా 1,225.43 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. పెండింగ్‌లో ఉన్న వాటితో పాటు, కొత్తగా కల్యాణ లక్ష్మి కోసం దరఖాస్తు చేసుకున్న వాటికి ఈ నిధులను విడుదల చేసింది. 2024-25 వార్షిక బడ్జెట్లో ఈ పథకానికి 2,175 కోట్ల రూపాయలను కేటాయించింది. ఈ పథకానికి మొత్తం 65,026 దరఖాస్తులు రాగా, గత ఏప్రిల్ నుండి ఇప్పటి వరకూ 33,558 దరఖాస్తులు వచ్చాయని బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి వరకూ 31,468 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ఎమ్మార్వో వద్ద 28,225 దరఖాస్తులు, ఆర్డీవో వద్ద 12,555 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, 208 వివిధ కారణాలతో రిజక్ట్ అయినట్లు పేర్కొన్నారు. పెండింగ్ దరఖాస్తులు పోగా మిగిలిన 24,038 దరఖాస్తులకు నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు.

# 'ఎంత పని చేశావ్ చంటి' ట్రైలర్

పి.జె.కె.మూవీ క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నంబర్-1గా తెరకెక్కిన విభిన్న కథాచిత్రం 'ఎంత పని చేశావ్ చంటి'. 'తస్మాత్ జాగ్రత్త' చిత్రంతో దర్శకుడిగా పరిచయమై, తన ప్రతిభను ప్రకటించుకున్న యువ ప్రతిభాశాలి ఉదయ్ కుమార్ దర్శకత్వంలో లడ్డే బ్రదర్స్ నిర్మించిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో ఎంత పని చేశావ్ చంటి ట్రైలర్ రిలీజ్ వేడుక హైదరాబాద్, నిర్మాతల మండలి హాల్‌లో ఘనంగా జరిగింది. సంచలన దర్శకులు త్రినాథరావు నక్కిన ముఖ్య అతిథిగా విచ్చేసి, ట్రైలర్ రిలీజ్ చేసి, వైజాగ్‌కు



చెందిన కళాకారులు, సాంకేతిక నిపుణులు రూపొందించిన ఈ చిత్రం ఘన విజయం సాధించి, మరింత మందికి స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో చిత్ర కథానాయకుడు శ్రీనివాస్ ఉలిశెట్టి, హీరోయిన్లు దియారాజ్, నీహారిక శాంతిప్రియ, నిర్మాతలు లడ్డే బ్రదర్స్, డి.ఒ.పి.సంతోష్, నటుడు త్రినాథ రావు, కో-డైరెక్టర్ బత్తిన సూర్యనారాయణ పాల్గొని, తమచిత్రం ట్రైలర్ విడుదల చేసి, విషెస్ తెలిపిన త్రినాథరావు నక్కినకు కృతజ్ఞతలు తెలిపారు. చిత్ర దర్శకుడు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, ఎంతపనిచేశావ్ చంటి చిత్రాన్ని మగవాళ్లు చూడకూడదని, ఈ చిత్రం కేవలం ఆడవాళ్లకు మాత్రమేనని పేర్కొన్నారు. జబర్దస్త్ అప్పారావు, భాస్కరాచారి, అమ్మరాజా, నవ్వుల దామోదర్, ఎం.టి.రాజు తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రానికి స్టిల్స్: రామకృష్ణ-లోకేష్, మేకప్ చీఫ్: ఎం.డి.మల్లిక, పాటలు: తుంబలి శివాజీ, సంగీతం: పవన్-సిద్ధార్థ్, కొరియోగ్రఫీ: మురళీకృష్ణ-నిహారిక, ఎడిటర్: శ్యామ్ కుమార్, సినిమాటోగ్రాఫర్: సంతోష్ డి.జెడ్, కో-డైరెక్టర్:బత్తిన సూర్య నారాయణ, కథ-మాటలు: ప్రసాదుల మధుబాబు, సహనిర్మాత: రాము.

# 'విశ్వంభర' ఫస్ట్ లుక్

మెగాస్టార్ చిరంజీవి హాలీ యాంటిసిపేటెడ్ క్రేజీ సోషియో-ఫాంటసీ ఎంటర్‌టైనర్ 'విశ్వంభర' మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేసి బిగ్ మాస్ బొనాంజాతో ముందుకు వచ్చారు. వండర్‌ఫుల్ పోస్టర్‌లో మెగాస్టార్ చిరంజీవి ఒక రాతిపై కూర్చొని, ప్రత్యేక శక్తులతో కూడిన త్రిశూలాన్ని పట్టుకుని పవర్‌ఫుల్‌గా కనిపించారు. మెగాస్టార్ చరిష్మాటిక్ లుక్, కొండ నుంచి ఉద్భవించిన ప్రకాశవంతమైన దైవిక శక్తి, ఉరుములు మెరుపులతో కూడిన ఈ ఫస్ట్ లుక్ అదిరిపోయింది. చిరంజీవి త్రిశూలం వైపు ఇంటెన్స్ లుక్స్‌తో చూస్తూ యూత్‌ఫుల్ అండ్ డైనమిక్‌గా కనిపించారు.



విజువల్‌గా అద్భుతమైన ఈ ఫస్ట్‌లుక్ స్ట్రాంగ్ బజ్‌ని క్రియేట్ చేసింది. సినిమాపై అంచనాలను పెంచింది. తన డెబ్యూ మూవీ బింబిసారతో బ్లాక్ బస్టర్ అందించిన దర్శకుడు వశిష్ట తన అభిమాన హీరో చిరంజీవితో కలిసి 'విశ్వంభర'ను అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా తీర్చిదిద్దుతున్నారు. మూవీ కోసం ఒక ఫాంటసీ ప్రపంచాన్ని సృష్టించారు. ఇది టాప్-నాచ్ విఎఫ్ఎక్స్, హై-ఆక్టేన్ యాక్షన్ ఎపిసోడ్‌లు, అద్భుతమైన డ్రామాతో విజువల్ వండర్‌గా ఉంటుందని హామీ ఇస్తోంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను బ్లాక్‌బస్టర్ ప్రొడక్షన్ హౌస్ యువి క్రియేషన్స్ నిర్మిస్తోంది. ఇందులో ప్రముఖ తారాగణం, టాప్ క్లాస్ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. త్రిష కృష్ణన్, ఆషికా రంగనాథ్ హీరోయిన్స్ నటిస్తుండగా, కునాల్ కపూర్ పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్‌ని చాలా గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఎంఎం కీరవాణి సంగీతం అందించగా, ప్రముఖ డిఓపి చోటా కె నాయుడు సినిమాటోగ్రాఫర్. విశ్వంభర 2025 జనవరి 10న విడుదల కానుంది.

# 'ఎం4ఎం' షూటింగ్ పూర్తి




మల్లెపువ్వు, మెంటల్ కృష్ణ, కలవరమాయే మదిలో వంటిచిత్రాలను నిర్మించిన మోహన్ వడ్లపట్ల దర్శకుడిగా రూపొందిస్తున్న చిత్రం ఎం4ఎం(మోటివ్ ఫర్ మర్డర్'). సంబీత్ ఆచార్య, జో శర్మ జంటగా నటిస్తున్నారు. ఈ సినిమాలోని మ్యూజిక్‌పై స్పెషల్ విడియో చేశారు మోహన్ వడ్లపట్ల. వసంత్ ఇసైపెట్టై అందించిన ఈ సినిమా మ్యూజిక్ చాలా బాగుందని ప్రశంసలు కురిపించారు. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా నెక్స్ట్ లెవల్‌లో ఉంద న్నారు. ఇలాంటి ట్యూన్స్ ఇప్పటి వరకు చూసి ఉండరని చెప్పారు. ఈ సందర్భంగా తనకు ఇంత పెద్ద అవకాశం ఇచ్చిన మోహన్ వడ్ల పట్లకు మ్యూజిక్ డైరెక్టర్ వసంత్ ఇసైపెట్టై కృతజ్ఞతలు తెలిపారు. తన ప్రయత్నానికి సహకరించినందుకు రుణపడి ఉంటానని చెప్పారు. ఈ సినిమా మ్యూజిక్ లవర్స్‌కి బాగా నచ్చుతుందని తెలిపారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం ఇలా ఐదు భాషల్లో విడుదలకు సిద్ధం అవుతోంది. తాజాగా ఐదు భాషలలో రిలీజ్ అయిన టీజర్స్‌కు ఇసైపెట్టై ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందరినీఆకట్టుకుని అంచనాలు పెంచేసింది. ప్రస్తుతం వసంత్ ఇసైపెట్టై నేతృత్వంలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తుది మెరుగులు దిద్దుకుంటోంది. షూటింగ్ పూర్తి చేసుకున్న ఎం4ఎం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటుంది.

# 'అహో! విక్రమార్క' ట్రైలర్ విడుదల

బ్లాక్ బస్టర్

'మగధీర'తో సహా పలు దక్షిణ భారత చిత్రాలలో విభిన్న పాత్రలు, ఆకర్షణీయమైన నటనతో దేవ్‌గిల్ అందరినీ ఆకట్టుకున్నారు. ఆయన హీరోగా దేవ్ గిల్ ప్రొడక్షన్స్ రూపొందుతోన్న పాన్ ఇండియా చిత్రం 'అహో! విక్రమార్క'. ఆగస్టు 30న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మల యాళ భాషల్లో సినిమా రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ఈ సినిమా ట్రైలర్ విడులైంది. ట్రైలర్‌ను గమనిస్తే.. అసుర అనే విలన్ ఓ ప్రాంతాన్ని తన కంట్రోల్‌లో పెట్టుకుని ఉంటాడు. అక్కడి ప్రజలు అతను చెప్పింది వినాల్సిందే. లేకుంటే వారికి చావేగతి. అలాంటి వాడిని ఎదిరించడానికి పోలీసులకే గుండె ధైర్యం ఉండదు. కానీ చెడుని అంతమొందించటానికి మంచి ఏదో ఒక రూపంలో వస్తుంది. అలాంటి అసురుడిని అంతమొందించటానికి ఆ ప్రాంతంలోకి పవర్‌ఫుల్ పోలీసు ఆఫీసర్ వస్తాడు. తనేం చేశాడు..ఎలా విలన్స్ భరతం పట్టాడు.. అనేది తెలుసు కోవాలంటే ఆగస్ట్ 30న విడుదలవుతున్న సినిమా చూడాల్సిందే. ఈ సందర్భంగా దేవ్ గిల్ మాట్లాడుతూ 'అహో! విక్రమార్క'తో, మహారాష్ట్ర పోలీసుల ధైర్యాన్ని, అంకితభావాన్ని ఆకర్షణీయంగా, ప్రభావవంతంగా ప్రదర్శించమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆగస్ట్ 30న సినిమా పాన్ ఇండియా లెవల్లో భారీ లెవల్లో విడుదల చేస్తున్నాం. ఇప్పటి వరకు నాలోని నటుడిని ఓ కోణంలో చూసిన ప్రేక్షకులు మరో కోణాన్ని వెండితెరపై చూస్తారు' అని పేర్కొన్నారు. దర్శకుడు పేట త్రికోటి మాట్లాడుతూ 'అహో! విక్రమార్క' ద్వారా, భాష, సంస్కృతులను, వీరత్వం, త్యాగం సారాంశాన్ని చిత్రీకరించడానికి మేము ప్రయత్నిస్తున్నాం. పోలీసుల పవర్‌ను తెలియ జేసేలా సినిమాను అనుకున్నంత ప్లానింగ్ ప్రకారం రూపొందించాం. సరికొత్త దేవ్ గిల్‌ను చూస్తారు అని అన్నారు. నటీనటులు: దేవ్‌గిల్, సాయాజీ షిండే, ప్రవీణ్, తేజస్వా పండిట్, చిత్రశుక్లా, ప్రభాకర్, విక్రమ్ శర్మ.



సమంత నయా లుక్



# 'డీమాంటీ కాలనీ 2' ప్రీ రిలీజ్

బ్లాక్ బస్టర్ హారర్ థ్రిల్లర్

'డీమాంటీ కాలనీ 2' ఈ నెల 23న తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. నైజాం మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ సంస్థ పంపిణీ చేస్తోంది. ఈ సినిమాను శ్రీ బాలాజీ ఫిలింస్ బ్యానర్‌పై ఎన్ శ్రీనివాస్ రెడ్డి సమర్పణలో ప్రొడ్యూసర్స్ బి సురేష్ రెడ్డి, బి మానసరెడ్డి తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సినిమాలో అరుల్ నిధి, ప్రియ భవానీ శంకర్ జంటగా నటించారు. అన్తి జాస్కెలైనెన్, సెరింగ్ డోర్జీ, అరుణ్ పాండియన్ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. దర్శకుడు అజయ్ ఆర్ జ్ఞానముత్తు రూపొందించారు. ఈ రోజు హైదరాబాద్‌లో 'డీమాంటీ కాలనీ 2' ప్రి రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకులు రామ్‌గోపాల్ వర్మ, అజయ్ భూపతి, నిర్మాత బెక్కెం వేణుగోపాల్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. నిర్మాత బి. సురేష్‌రెడ్డి మాట్లాడుతూ, నాకు 'డీమాంటీ కాలనీ 2' సినిమా బాగా నచ్చింది.'డీమాంటీ కాలనీ 2' అనౌన్స్ అయినప్పటి నుంచి డైరెక్టర్ అజయ్ జ్ఞానముత్తుతో ట్రావెల్ అవుతున్నాను. వీఎఫ్ఎక్స్ వల్ల మూవీ రిలీజ్ కొంత డిలే అయ్యింది. తమిళంలో బిగ్ హిట్ అయ్యిందీ సినిమా. తెలుగులోనూ అంత కంటే పెద్ద విజయం సాధిస్తుందని ఆశిస్తున్నా. అని అన్నారు. నిర్మాత బెక్కెం వేణు గోపాల్ మాట్లాడుతూ, నిర్మాత సురేష్ రెడ్డి నాకు మిత్రుడు. ఆయన 'డీమాంటీ కాలనీ2' సినిమా తీసుకుంటున్నానని చెప్పినప్పుడు మంచి సినిమా చేయండి అని చెప్పాను. ఒక మంచి టీమ్ వర్క్‌తో దర్శకుడు అజయ్ ఈ సినిమా రూపొందించారు. థియేటర్‌కు వెళ్లి చూడాలని అనిపించే చిత్రమిది. తమిళంలో పెద్ద విజయాన్ని సాధించింది. ప్రేక్షకులు ఆదరిస్తారని అనుకుంటున్నానని అన్నారు. ప్రియా భవానీశంకర్ మాట్లాడుతూ, 'డీమాంటీ కాలనీ2' మూవీకి తెలుగు ప్రొడ్యూసర్స్ నుంచి వస్తున్న సపోర్ట్‌కు థాంక్స్. ఈ కార్యక్రమం మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ శశి మాట్లాడుతూ,'డీమాంటీ కాలనీ2' సినిమా నైజాం డిస్ట్రిబ్యూషన్ మాకు ఇచ్చిన నిర్మాత సురేష్‌కి, డైరెక్టర్ అజయ్ ఆర్. ఆర్ జ్ఞానముత్తుకి థాంక్స్. ఈ నెల 15న తమిళంలో ఈ సినిమా విడుదలైంది అక్కడ ఘన విజయాన్ని సాధించింది. మేము విమల్ థియేటర్‌లో సినిమా చూశాం. ఫోన్స్ కూడా పక్కన పెట్టి చూసేంత ఇంట్రెస్టింగ్‌గా వుంది. తప్పకుండా తెలుగులోనూ 'డీమాంటీ కాలనీ 2' సక్సెస్ అందుకుంటుంది అన్నారు. హీరోయిన్ ప్రియ భవానీశంకర్ మాట్లాడుతూ, 'డీమాంటీ కాలనీ2' మూవీ తెలుగు ప్రొడ్యూసర్స్ నుంచి వస్తున్న సపోర్ట్‌కు థాంక్స్. ఈ కార్యక్రమానికి వచ్చిన గెస్ట్‌లు అందరికీ థాంక్స్ చెబుతున్నాం. మా సినిమా స్పెషల్ ప్రీమియర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. మీ దగ్గర నుంచి వచ్చిన ఆదరణ సంతోషాన్నిస్తోంది. తమిళంలో మా మూవీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. తెలుగులో కూడా అలాంటి విజయాన్ని అందిస్తారని కోరుకుంటున్నాం. మీరు ఈ నెల 23న 'డీమాంటీ కాలనీ 2' సినిమాను థియేటర్స్‌కు వెళ్లి చూస్తారని ఆశిస్తున్నాం అన్నారు. డైరెక్టర్ అజయ్ ఆర్ జ్ఞానముత్తు మాట్లాడుతూ, 'డీమాంటీ కాలనీ 2' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చిన మీడియా మిత్రులకు, దర్శకులు ఆర్జీవీ, అజయ్ భూపతికి



మిగతా గెస్టులకు థాంక్స్. ఈ సినిమాను నేను ప్రొడ్యూస్ చేసే డైరెక్ట్ చేశాను. ఈ సినిమాను 2023 జనవరిలోనే కంప్లీట్‌చేశాం. 'డీమాంటీ కాలనీ 2' తమిళంలో మంచిహిట్‌అయింది. తెలుగు ఆడియెన్స్ కూడా బాగా రిసీవ్ చేసుకుంటారని కోరుకుంటున్నామని అన్నారు. డైరెక్టర్ అజయ్ భూపతి మాట్లాడుతూ, నేను దర్శకుడిగా అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న సమయంలో 'డీమాంటీ కాలనీ 2' సినిమా రిలీజైంది. ఈ సినిమాను ల్యాప్ టాప్‌లో ఎన్నోసార్లు థ్రిల్ ఆయ్యాను. సగంసగం సినిమా ఒక గదిలో జరుగుతుంది. కానీ మనల్ని డైరెక్టర్ ఎంగేజ్ చేయగలిగాడు. 'డీమాంటీ కాలనీ 2' సినిమా తీసుకుంటున్నా అని నా మిత్రుడు సురేష్ చెప్పినప్పుడు సజెష్ చేశాను. 'డీమాంటీకాలనీ 2' ప్రీమియర్ చూసినప్పుడు ఎంతో థ్రిల్‌గాఫీలయ్యాం. ఆర్టిస్టుల పర్‌ఫార్మెన్స్‌లు, సస్పెన్స్, మ్యూజిక్ ఆకట్టుకున్నాయి. 'డీమాంటీ కాలనీ 1' కంటే 'డీమాంటీ కాలనీ 2' పెద్ద విజయాన్ని సాధిస్తుందని నమ్ముతున్నానని అన్నారు. డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ, నేను ఇరవై ఏళ్ల క్రితం భూత్ అనే సినిమాను చేశాను. అది అపార్ట్‌మెంట్‌లో జరుగుతుంది. ఈ సినిమా రిలీజ్ అయ్యాక అపార్ట్‌మెంట్స్‌లోకి వెళ్లేందుకు కొంత కాలం భయపడి చాలా మంది వెళ్లలేదు. డీమాంటీ కాలనీ రిలీజ్ అయ్యాక ఆ కాలనీ పేరు పెట్టినందుకు కాంట్రవర్సీ జరిగిందనిదర్శకుడు అజయ్ జ్ఞానముత్తు నాతో చెప్పారు. ఈసినిమా ఆల్రెడీ సక్సెస్ ఫుల్ ఫిల్మ్. ఇప్పుడు మరో భాషలోకి వస్తోంది అంతే.

# 'మారుతినగర్ సుబ్రమణ్యం' ప్రి రిలీజ్ ఈవెంట్

క్రియేటివ్ జీనియస్

సుకుమార్ భార్య తబిత సమర్పణలో ఆగస్టు 23న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సినిమా 'మారుతినగర్ సుబ్రమణ్యం' ఇందులో రావు రమేష్ కథానాయకుడు.లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మించారు. రావు రమేష్ సరసన ఇంద్రజ.. అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి మరో జంటగా, హర్షవర్ధన్ కీలక పాత్రలో నటించారు. హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ ముఖ్య అతిథిగా, సుకుమార్ విశిష్ఠ అతిథిగా విచ్చేశారు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఫస్ట్ టికెట్ అల్లు అర్జున్‌కి ప్రజెంట్ చేశారు. 'టికెట్ ఎంత పట్టి కొంటున్నారు? అని సుమ అడగా..'సుకుమార్ సినిమా. కోటి రూపాయలు అయినా పెడతా'చెప్పారు అల్లు అర్జున్. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ.. 'నా ఫ్యాన్స్ అంటే నాకు పిచ్చి. నేను ఎప్పుడూ అంటూ ఉంటాను.. హీరోని చూసి అందరూ ఫ్యాన్స్ అవుతారు, నేను నా ఫ్యాన్స్‌ను చూసి హీరో అయ్యా. సినిమా వచ్చి మూడేళ్ళు అవుతుంది. మిమ్మల్ని ఇంకోసారి ఇంత ఇంత ఇబ్బంది పెట్టను. ఎక్కువ సినిమాలు చేస్తా. సుకుమార్‌కి వైఫ్ తబితా సుకుమార్ ప్రొడ్యూస్ చేశారు. 'పుష్ప2' క్లైమాక్స్ షూట్ చేస్తున్నప్పుడు వచ్చి ఒక్కడే మాట అడిగారు. బన్నీ నేను సినిమా ప్రొడ్యూస్ చేస్తున్నా. ఎలాగో సుకుమార్ వస్తారు. మిమ్మల్ని కాకుండా నేను ఇంకెవరిని అడుగుతాం అన్నారు. ఆ మాట తర్వాత డిస్కషన్స్ లేవు, మాటల్లేవ్, మాట్లాడుకోడాలు లేవు. నాకు సుకుమార్ అంటే ఎంత ఇష్టం అనేది చెబితే స్టుపిడ్‌గా ఉంటుంది. ఇప్పటి వరకు క్లైమాక్స్‌లతో పోలిస్తే మోస్ట్ డిఫికల్ట్ క్లైమక్స్. ఆ పరిస్థితుల్లో కూడా వస్తున్న తబిత అని చెప్పా. అంకిత్, రమ్య, ఇంద్రజ, టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. క్రియేటివ్ జీనియస్ సుకుమార్ మాట్లాడుతూ, మా ఆవిడ ఫస్ట్ టైం ప్రజెంట్ చేస్తుంది. ఇక్కడ ఈవెంట్ దగ్గర ఎవరికైనా ఇబ్బంది కలిగితే ఏమీ అనుకోవద్దు. మా ఆవిడ సినిమా చూసింది. పగలబడి నవ్వింది. మా ఫ్యామిలీ, తన ఫ్రెండ్స్ అందరినీ తీసుకు వెళ్లింది. అందరికీ నచ్చింది.నేను హోమ్ థియేటర్లోచూశా.నాకు చాలా నచ్చింది అని అన్నారు. రావు రమేష్ మాట్లాడుతూ, నువ్వు కలిసి ప్రతి వ్యక్తి జీవితంలోనో, జీవితంలోనో పోరాటం చేస్తూ ఉంటాడు, వాళ్ల పట్ల దయతో ఉండండి. నేను ఇది చెబితే సీరియస్‌గా ఉంటుంది. ఇందులో నా కొడుకు క్యారెక్టర్ చూస్తే మా నాన్న అల్లు అరవింద్ మా అన్నయ్య అల్లు అర్జున్ అటువంటే



అతడిదొక యుద్ధం. కానీ, అతనితో దయతో ఉండాలి. మారుతీనగర్ సుబ్రమణ్యానిది ఓ యుద్ధం.అతను ఓ నూతిలో కప్ప. అన్నీ తెలుసునన్నట్లు కనిపిస్తాడు. కానీ ఏమీ తెలియదు. నన్ను అప్డేట్ చేయమని కొడుకును అడుగుతాడు. ఇటువంటి అద్భుతమైన ప్రపంచాన్ని దర్శకుడు లక్ష్మణ్ కార్య సృష్టించాడు. దయచేసి 23న థియేటర్లకు వచ్చి సినిమా చూడండి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ చేసి చిత్రమిది అని అన్నారు.

# 'రుద్ర గరుడ పురాణం' టీజర్

రిషి, ప్రియాంక కుమార్ జంటగా కేవస్ నందీష్ దర్శకత్వంలో రూపొందుతోన్న కన్నడ చిత్రం 'రుద్ర గరుడ పురాణం'. అశ్విన్ ఆర్ట్స్ బ్యానర్‌పై అశ్విన్ విజయ్ లోహిత్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బైలింగ్వల్ మూవీగా తెరకెక్కించి నాలుగు భాషల్లో సినిమా రిలీజ్ చేస్తున్నారు. ఈ చిత్ర టీజర్ రిలీజైంది.ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నిర్మాత మధురశ్రీధర్ అశ్విన్ ఆర్ట్స్ బ్యానర్స్ లోగోను లాంచ్ చేయగా, హీరో సోహైల్ తెలుగు టీజర్‌ను విడుదల చేశారు. హీరో సోహైల్ మాట్లాడుతూ.. 'కన్నడ మూవీని తెలుగులో కూడా రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. ఈ మూవీ టైటిల్‌తో పాటు టీజర్ చాలా బావుంది. కొత్త కంటెంట్‌ను తెలుగు ఆడియెన్స్ ఎప్పుడూ ఆదరిస్తూనే ఉన్నారు. కేజీయఫ్ ప్రేక్షకులుగా మేం హిట్ చేశాం. కాంతారా దగ్గర నుంచి రీసెంట్‌గా వచ్చిన లవ్ టుడే, మహారాజా, 777 ఛార్లీ మంజుమ్మల్ బాయ్స్ లాంటి కంటెంట్ బెస్ట్ సినిమాలను తెలుగు ప్రేక్షకులుగా మేం హిట్ చేశాం. ఈ మూవీ టీజర్ చూశాక సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌లా అనిపిస్తుంది. తెలుగు ప్రేక్షకులను కచ్చితంగా ఆకట్టుకుంటుంది. నందీశ్వర్ చాలా బాగా తీశారు. రిషిగారి హైట్, పర్సనాలిటీకి ఇది కరెక్ట్ సినిమా. నాలుగు భాషల్లో ఈ సినిమా సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నా' అంటూ ఆల్‌ది బెస్ట్ చెప్పారు. నిర్మాత మధుర శ్రీధర్ మాట్లాడుతూ 'రిషి నటించిన కన్నడ సినిమాలు కొన్ని చూశారు. ఆయన టెర్రిఫిక్ ఆర్టిస్ట్ తనతోపాటు టీమ్ అందరికీ ఈ సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నా' అని అన్నారు. చిత్ర హీరో రిషి మాట్లాడుతూ 'కొత్త లాంటెంట్‌ను ఎంకరేజ్ చేసే మధర శ్రీధర్‌కి, సపోర్ట్ చేయడానికి వచ్చిన సోహైల్‌కి ధన్యవాదాలు. దర్శకుడు మహివి రాఘవ 'సైతాన్' ద్వారా తెలుగు ఆడియెన్స్‌న్ను పరిచయం చేశారు. గరుడ పురాణం ఎలిమెంట్స్ బేస్ చేసుకుని రూపొందిస్తున్న చిత్రమిది. రుద్ర అనే పవర్‌ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నా. 25 ఏళ్ల క్రితం యాక్సిడెంట్ అయిన ఒక బస్.. దానిలో చనిపోయిన వారంతా తిరిగి వచ్చిన తర్వాత ఏం జరిగిందనేది ఆసక్తికరంగా సినిమా ఉంటుంది. చాలా ఫ్యాషనేట్‌గా నందీష్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తెలుగు ప్రేక్షకులు సపోర్ట్ మరోసారి అందిస్తారనే కోరుకుంటున్నా. ప్రస్తుతం కొన్ని తెలుగు ప్రాజెక్టులుచేస్తున్నాను. హీరోయిన్ ప్రియ మాట్లాడుతూ,'ఈ చిత్రంలో భాగమవడం చాలా హ్యాపీగా ఉంది. మంచి కంటెంట్‌ను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఇష్టపడతారు. ఈ సినిమా కూడా అందరికీ నచ్చేలా ఉంటుంది' అని చెప్పారు. దర్శకుడు నందీష్ మాట్లాడుతూ, మమ్మల్ని సపోర్ట్ చేయడానికి వచ్చిన నిర్మాత మధుర శ్రీధర్‌కి, హీరో సోహైల్‌కి స్పెషల్ థాంక్స్. మా హీరో రిషి ఇప్పటికే ఓ తెలుగు సినిమా చేశారు. ఈ చిత్రాన్ని కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో రిలీజ్ చేస్తున్నాం. టీజర్ లాంచ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో చేయాలనుకున్నాం. దర్శకుడిగా నాకు, నిర్మాతగా లోహిత్‌కి ఇది మా ఫస్ట్ మూవీ. టీజర్ అందరికీ నచ్చిందనుకుంటున్నా' అన్నారు. నిర్మాత విజయ్‌లోహిత్ మాట్లాడుతూ, మా బ్యానర్ అశ్విన్ ఆర్ట్స్‌లో నిర్మిస్తున్న మొదటి సినిమా ఇది. బైలింగ్వల్ మూవీ తెరకెక్కిస్తున్నాం. నాలుగు భాషల్లో రిలీజ్ చేస్తున్నాం. ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నా' అన్నారు.



# ఉద్యమం గొంతుకై..




'నమస్తే.. మీరు వింటున్నదీ.. రేడియో వినేవారెవరికైనా ఈ మాటలు పరిచయమే! కానీ ఇవే మాటలు ఒకప్పుడు స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాయని తెలుసా? దాని వెనక ఉన్నది ఉషా మెహతా. ఎనిమిదేళ్ల వయసులోనే దేశం, స్వాతంత్ర్యం అన్న మాటల్ని నరనరానా ఎక్కించుకున్నారు. సైమన్ గో బ్యాక్ అంటూ బ్రిటిషర్లకు వ్యతిరేకంగా నినదించారు. అంతేకాదు అతనిపైకి రాళ్లనీ రువ్వారు. దూకుడున్న అమ్మాయి తరవాత గాంధేయ మార్గంలోకి వెళ్లారు. ఎవరికీ తలొగ్గని మనస్తత్వం ఆవిడ సొంతం. ఉష గుజరాత్‌లోని సరస్‌లో జన్మించారు. తరవాత వీళ్ల కుటుంబం ముంబయికి మారాక.. ఎక్కడ స్వాతంత్ర్య పోరాట సమావేశాలు జరిగినా వెళ్లేవారు. పాఠశాల, కళాశాలల్లో తోటివిద్యార్థులను కూడగట్టి ఉపన్యాసాలిచ్చేవారు. మనస్తత్వశాస్త్రంలో డిగ్రీ చేసి, లాలో చేరారామె. అది పూర్తయ్యేనాటికి స్వాతంత్రోద్యమం జోరందుకుంది. దీంతో చదువును పక్కన పెట్టారు ఉష. ఆ సమయంలో ప్రధాన నాయకులందరినీ జైల్లో బంధించారు. పత్రికల నోరు నొక్కేశారు. అప్పుడు స్వాతంతోద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత తీసుకున్నారు ఉష. అప్పటికామె వయసు 22 ఏళ్లే. ఒక అండర్ గ్రౌండ్‌లో కాంగ్రెస్ రేడియోని నడిపేవారు. గాంధీ సహా నాయకుల ప్రసంగాలను ఇంగ్లీష్, ఇతర భారతీయ భాషల్లో వినిపిస్తూ భారతీయుల్లో ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించడంలో ప్రధాన పాత్ర పోషించారు. క్విట్ ఇండియా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. నిరంతరం స్థావరాలను మారుస్తుండటంతో ఈమె బృందాన్ని పట్టుకోవడం ఆంగ్లేయులకు పెద్ద తలనొప్పిగా మారింది. చివరికి ఓ వ్యక్తి నమ్మకద్రోహం కారణంగా జైలు పాలయ్యారామె. స్వాతంత్ర్యం వచ్చిక పిహెచ్‌డి చేసి, బాంబే యూనివర్సిటీకి హెచ్‌ఓడిగా పనిచేసే స్థాయికి చేరారు. పద్మవిభూషణ్‌నీ అందుకున్న ఈవిడ 2000వ సంవత్సరంలో కన్నుమూశారు. చివరివరకూ గాంధేయ వాదే! ఖాదీ వస్త్రాలనే ధరించారు విలాసాలకు దూరంగా ఉన్నారు. ఈవిడ కథను సారా అలీఖాన్ ప్రధాన పాత్రదారిగా 'యేవతన్ వేరే వతన్'పేరుతో సినిమాగానూ తీసుకొచ్చారు. ❑

సివిల్స్ సాధించాలన్నది చాలామంది లక్ష్యం. కానీ అందరూ ఈ కల నెరవేర్చుకోలేకపోతారు. దీంతో జీవితం వృథా అన్న నిరాశ ఆవహిస్తుంది. ఇదే నిరాశతో ఒకానొక దశలో తన జీవితాన్నే అంతం చేసుకోవాలనుకుంది కాజల్ శ్రీవాస్తవ. ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా ఆరుసార్లు సివిల్స్ ప్రిలిమ్స్ కూడా దాటలేదామె. దాంతో ఆత్మహత్యా ప్రయత్నం చేసిన కాజల్‌ను చావు కూడా దరిచేర్చుకోలేదు. తనకు పట్టున్న మార్షల్ ఆర్ట్స్‌పై దృష్టి సారించింది. ఈ క్రమంలో తాను కోలుకోవడమే కాదు. ఇదే విద్యను నలుగురికీ పంచుతూ ఎంతోమందికి మానసిక ఆరోగ్యాన్ని చేరువ చేస్తోంది. ఆమె స్ఫూర్తి ప్రయాణమే ఇది!

ఉత్తరప్రదేశ్ చెందిన కాజల్ చిన్నతనం నుంచి తెలివైన విద్యార్థి. సివిల్స్ సాధించి ఐపిఎస్ ఆఫీసర్ కావాలని కలలు కంది. ఈ ఆశయంతోనే ఢిల్లీ యూనివర్సిటీ నుంచి హిస్టరీలో డిగ్రీ పూర్తి చేసింది. ఆపై సివిల్స్ కోచింగ్‌లో చేరింది. ఉదయం 8-11 శిక్షణ పోను. మిగతా సమయమంతా పుస్తకాలతో కుస్తీ పట్టేదామె. ఇలా ఎంతో ఉత్సాహంగా సివిల్స్ పరీక్షలకు సన్నద్ధమైంది కాజల్.

# మానసిక ఆరోగ్యాన్ని చేరువచేస్తూ..





**దురదృష్టం వెంటాడింది !..** మాది మధ్య తరగతి కుటుంబం. పైగా ఆర్థిక పరిస్థితులూ కాస్త ఇబ్బందికరంగానే ఉండేవి అయినా సివిల్స్ కోచింగ్ తీసుకోవాలని ధైర్యం చేశా. ఐపిఎల్ ఆఫీసర్ కావాలనేది నా లక్ష్యం. అమ్మానాన్నలూ ఇందుకు ప్రోత్సహించారు. ఈ క్రమంలోనే కోచింగ్ సెంటర్‌కి దగ్గర్లో ఓ చిన్న గదిలో ఉంటూ పరీక్షలకు సన్నద్ధమయ్యేదాన్ని. 2014లో తొలిసారి సివిల్స్ పరీక్ష రాశాను. కానీ ప్రిలిమ్స్ దాటలేకపోయా. ఆ మరుసటి ఏడాది మరో ప్రయత్నం చేశా. ఈసారీ నిరాశే ఎదురైంది. ఇక మూడోసారైనా సివిల్స్ కొట్టాలని పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉన్నా. కానీ పరీక్షకు ఒక రోజు ముందు తీవ్రమైన కడుపునొప్పి వేధించింది. వెంటనే అపెండిసైటిస్ ఆపరేషన్ చేయాలన్నారు. డాక్టరు, తెల్లారితే సివిల్స్ పరీక్ష. పెయిన్ కిల్లర్స్‌తో ఒక రోజు మేనేజ్ చేయమని వైద్యుల్ని కోరాను. అలా ఆ మాత్రలు వేసుకొని పరీక్ష హాల్ దగ్గరికి వెళ్లానో, లేదో.. స్పృహ తప్పి పడిపోయా వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లడంతో వైద్యులు ఆపరేషన్ చేశారు. అలా ఆ ఏడాదీ వృథా అయింది. ఈ టెన్షన్‌కి తోడు స్థూలకాయం, పిసిఓఎస్, థైరాయిడ్ సమస్యలూ ఒకదాని తర్వాత మరొకటి చుట్టుముట్టాయి. అంటూ తన సివిల్స్ పరీక్షల అనుభవాల్ని పంచుకుంది కాజల్. ఒకానొక సమయంలో సివిల్స్ సాధించకపోతే నా జీవితమే వృథా! అనుకున్న నేను. ఇప్పుడు 'విఫలమైంది సివిల్స్‌లో కాని జీవితంలో కాదు! అనేంత పాజిటివిటీని నాలో నింపుకొన్నా. ఈక్రమంలోనే నాకొచ్చిన కలరిపయట్టు విద్యను నాలా మానసిక సమస్యల్ని ఎదుర్కొనే వారికి పంచాలనుకున్నా. ఈ ఆలోచనతోనే తవసి పేరుతో ఓ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించా. అంటోంది కాజల్.

**.రెండు వేల మందికి శిక్షణ ....** మానసిక సమస్యలు ఎదుర్కొనే వారికి, ఔత్సాహికులకు కలరిపయట్టులో ఉచితంగా శిక్షణ ఇవ్వడమే ఈ ఆన్‌లైన్ వేదిక ముఖ్యోద్దేశం. ఇందులో భాగంగా పిల్లలు, యువత, కార్పొరేట్ ఉద్యోగులు, మహిళల కోసం.. వేర్వేరుగా వర్క్‌షాప్స్ నిర్వహిస్తూ వారికి ఈ మార్షల్ ఆర్ట్‌లో మెలకువలు నేర్పుతోంది కాజల్ ఇలా ఇప్పటివరకు వేలాది మందికి కలరిపయట్టులో శిక్షణ ఇచ్చిన ఆమె. ఎందరికో ఆయా మానసిక సమస్యల నుంచి విముక్తి కల్పించింది. కలరిపయట్టు గురించి నాకు తెలియకపోతే అసలు నేను జీవించి ఉండేదాన్నే కాదు. ఈ కళ నాకు పునర్జన్మనిచ్చింది. జీవితంలో మనం ఎన్నో అనుకుంటాం. అలాగని ప్రతిదీ సాధ్యం కాకపోవచ్చు. అంతమాత్రాన అదే జీవితం కాదు..కాబట్టి దాని కోసం మనసు పాడు చేసుకోవడం, జీవితాన్ని అంతం చేసుకోవడం సరి కాదు.. నా జీవితంలో నేను నేర్చుకున్న పాఠమిదే! అంటోన్న కాజల్.. గతేడాది స్వదేశీ స్పోర్ట్స్ వేర్ పేరుతో జిమ్ వేర్ బ్రాండ్‌ను ప్రారంభించింది. కాటన్, ఖాదీ లినెన్, వంటి సహజసిద్ధమైన ఫ్యాబ్రిక్స్‌తో సౌకర్యవంతమైన జిమ్ వేర్‌ను అందించడమే ఈ ఫ్యాషన్ బ్రాండ్ ముఖ్యోద్దేశం. ❑

# ఐదు వందల అడుగులు వేయాలి..

**మహిళలు ఇంటిపనీ, వంటపనీ, కుటుంబ బాధ్యతల్ని ఎంత గొప్పగా సమన్వయం చేసుకుంటూ్నా..** కాసేపు వ్యాయామం చేయడానికి బద్ధకనఇస్తారట. రోజంతా పనిచేస్తున్నా.. ఇక ప్రత్యేకంగా వ్యాయామం చేయాలా అని కొందరు, బాధ్యతల భారంతో అలసిపోతున్నాం.. అంత ఓపికేఉండటం లేదు అని మరికొందరూ



ఎక్సర్‌సైజ్‌లు చేయడాన్ని తప్పించుకుంటున్నారంటోంది ఓ అధ్యయనం. అయితే, పనెంత చేసినా, ప్రశాంతంగా నడిచే నడక, కసరత్తులే లెక్క అని చెబుతున్నారు నిపుణులు. మరి ఈ పని ఇకనైనా ప్రారంభిద్దాం అనుకుంటేఓ పదిహేను రోజుల పాటు ఓ ఐదు వందల అడుగులైనా నడవండి. అది క్రమంగా అలవాటుగా మారుతుంది అంటున్నారు. అంతేకాదు మరికొన్ని సూచనలూ చేస్తున్నారు. ఉదయం లేచి వాకింగ్ చేసే అలవాటు లేనప్పుడు కనీసం రాత్రి భోజనం చేశాక చేయండి. దీనివల్ల నడుము చుట్టూ ఉన్న కొవ్వు త్వరగా కరుగుతుంది. నిద్రా హాయిగా పడుతుంది. అంతేకాదు, రక్తంలో చక్కె స్థాయులు అదుపులోకి వస్తాయి. ఇన్సులిన్ శాతం పెరుగుతుంది. నడిస్తే రక్తంలో ట్రైగ్లిరాయిడ్లు అదుపులోకి వస్తాయి. ఫ్యాటీ లివర్ వంటి వ్యాధులూ ఇబ్బంది పెట్టవు. కొలెస్ట్రాల్ నియంత్రణలోకి వస్తుంది. మర్నాడు ఉదయమూ ఉత్తేజంగా లేవగలుగుతారట. ఇది ఉత్పాదక సామర్థ్యంపైనా ప్రభావం చూపిస్తుందట. ❑

# మనం తెలుసుకోవాలి..

మన దేశంలో బాలికల కోసం 1847 వరకు ప్రత్యేకంగా పాఠశాల లేదు. బాల్య వివాహాలు, విద్య నిరాకరణకు వ్యతిరేకంగా ఈశ్వరచంద్ విద్యాసాగర్, రాజా రామ్మోహన్ రాయ్ వంటి అభ్యుదయ వాదులు పోరాటం జరిపారు. అలాగే కాళీకృష్ణమిత్ర, విద్యావేత్త పీరీ చరణ్ సర్కార్ బాలికలకు



విద్యనందించాలని ప్రచారం చేశారు. వీటి ఫలితంగా 1847లో బెంగాల్‌లో కాళీకృష్ణ బాలికల ఉన్నత పాఠశాల స్థాపన జరిగింది. ఆ తర్వాత సంఘసంస్కర్తలు జ్యోతిరావ్ పూలే, సావిత్రీబాబు పూలే 1848లో పుణెలో బాలికల పాఠశాలలను ప్రారంభించగా, మరో రెండు బాలికల పాఠశాలలను 1851-52లో తెరిచారు. ❑

# మురిసేలా మందారం..

మన ముంగిట్లో మొక్కలెన్ని ఉన్నా.. మందారం ప్రత్యేకం. రకరకాల వర్ణాలు, ఆకృతుల్లో.. పెద్ద పెద్ద పూలతో నిండుగా విరబూ స్తుంది. నేలలోనే కాదు కుండీల్లోనూ చక్కగా విరబూస్తుంది. మరి దీన్నెలా పెంచాలో చూద్దామా..

ఈ మొక్క ఉష్ణ సమశీతోష్ణ మండల వాతావరణంలో సులువుగా ఎదుగుతుంది. మందారాన్నే దీన్ని చైనీస్ రోజ్ అని కూడా అంటారు. దీని శాస్త్రీయ నామం.. హైబిస్కస్ రోజా సైనేన్సిస్.

ఇది ఎరుపు, పసుపు, తెలుపు, కాషాయం, గులాబీ.. ఇలా బోలెడు రంగులు, వివిధ ఆకృతుల్లో చెట్టు నిండా పూలతో కనువిందు చేస్తుంది. ఈ పూలలోని మకరందం కోసం సీతాకోక చిలుకలు, హమ్మింగ్ బర్డ్స్ దీనిపై వాలుతూ మరింత



ఆకర్షణ తెస్తాయి. ఈ పువ్వు, ఆకుల్లో ఔషధ గుణాలెన్నో అందుకే ఆయుర్వేద వైద్యంలో విరివిగా వాడతారు. మందార మొక్కకు ఆరు నుంచి ఎనిమిది గంటల పాటు నేరుగా సూర్యరశ్మి తగిలేచోట నాటుకోవాలి. కుండీల్లో పెంచాలనుకున్నప్పుడు మూడొంతుల ఎర్రమట్టికి ఒక వంతు వర్మీ



కంపోస్ట్, రెండు టేబుల్ స్పూన్ల వేపపిండి కలిపి కుండీల్లో నింపు కోవాలి. నేలలో పిహెచ్ బ్యాలెన్స్ చేసేందుకు వేర్ల దగ్గర మట్టిని గుల్లచేసి రెండు చెంచాల ఎప్సమ్ సాల్ట్ వేయాలి. ఇలా నెలకోసారి చేస్తే సరి. లేదంటే నిమ్మతొక్కల పొడి, వెనిగర్ వంటివీ చల్లుకోవచ్చు. పూలు ఎక్కువగా రావాలంటే మాత్రం ప్రతి పదిహేను రోజులకోసారి 16:16:16 ఆల్‌పర్పస్ ప్లాంట్ ఫుడ్‌ని అందించాలి. పొటాషియం ఎక్కువగా ఉన్న ఎన్‌పికె ఎరువునీ ఈ కాలంలో వాతావరణంలో వేడి ఎక్కువగా ఉంటుంది కాబట్టి రెండు పూటలా నీళ్లు అందించాలి. ఈ మొక్కకు చీడపీడల సమస్య ఎక్కువ. తెల్లతోమ, పేనుబంక, బూడిద తెగులు వంటివి కనిపిస్తాయి. ప్రారంభదశలో వ్యాధిని గుర్తిస్తే ఆకుల్ని కత్తిరించి దూరంగా పడేయాలి. లేదంటే సబ్బునీళ్లతో బలంగా మొక్కపై నీళ్లను చల్లడం వల్లా ఉపయోగం ఉంటుంది. ఈమొక్కల ముదురు కాండాలను కణుపుల వరకూ కత్తిరించి అంటుకట్టుకుని కూడా పెంచొచ్చు. ❑


# జుట్టుకు సహజ చిట్కాలు !

**జుట్టును స్ట్రైయిట్‌గా, కర్లీగా, అలల మాదిరిగా.. ఇలా ఎలా పడితే అలా మార్చుకోవడానికి ప్రస్తుతం చాలామంది అమ్మాయిలు మార్కెట్లో దొరికే వివిధ రకాల హెయిర్‌స్టైలింగ్ టూల్స్ ఉపయోగించడం పరిపాటే! అయితే వీటి వల్ల జుట్టు అప్పటికప్పుడు అందంగా కనిపించచ్చు..** కానీ వీటి నుంచి వెలువడే అధిక వేడి కారణంగా కుదుళ్లు, జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుందని చెబుతున్నారు నిపుణులు. చివర్లు చిట్లిపోవడం, జుట్టు పొడిబారిపోవడం, గడ్డి లాగా తయారవడం, తెగిపోవడం.. వంటివి జరుగుతూయి. అయితే ఇలా వేడి కారణంగా దెబ్బతిన్న జుట్టును తిరిగి పూర్వపు స్థితికి తెచ్చుకోవాలంటే కొన్ని సహజసిద్ధమైన చిట్కాలు పాటించాలంటూన్నరు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం ...



**కొబ్బరినూనె మాస్క్‌తో...** తేమ కోల్పోయి పొడిబారిన జుట్టును తిరిగి రిపేర్ చేయడానికి కొబ్బరినూనె చక్కటి ప్రత్యామ్నాయం అంటూన్నారు నిపుణులు. ఇది జుట్టు కోల్పోయిన తేమను తిరిగి అందించి వెంట్రుకలు కుదుళ్ల నుంచి బలంగా పెరిగేలా చేస్తుంది. ఇందుకోసం.. ఒక టేబుల్‌స్పూన్ ఆర్గాన్ ఆయిల్, రెండు టేబుల్‌స్పూన్ల కొబ్బరి నూనెలో.. ఒక విటమిన్ 'ఇ' క్యాప్సూల్, కొద్దిగా షియా బటర్ వేసి.. వీటన్నింటినీ బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి గంట తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయాలి. ఇఆ తరచూ చేయడం వల్ల వేడి వల్ల డ్యామేజ్ అయిన జుట్టు తిరిగి తేను సంతరించుకుంటుంది. ఈ చిట్కా జుట్టు రాలడాన్ని తగ్గించడంలోనూ సమర్థంగా పనిచేస్తుంది.

**మీది కర్లీ హెయిరా ? .....** ఉంగరాల జుట్టున్న వారి వెంట్రుకలుసాధారణంగానే పొడిబారినట్లుగా, గడ్డిలాగా కనిపిస్తాయి. అలాంటి వారు తమ జుట్టుకు హీటింగ్ ఉత్పత్తుల్ని వాడితే అది మరింత డ్యామేజ్ అవుతుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందాలంటే ఎప్సంసాల్ట్ చక్కటి ప్రత్యామ్నాయం! ఇందుకోసం.. కండిషనర్, ఎప్సంసాల్ట్..రెండింటినీ సమపాళ్లలో తీసుకొని కొద్దిగా వేడిచేయాలి. షాంపూతో తలస్నానం చేసిన తర్వాత ఈ మిశ్రమాన్ని కుదుల్లు, జుట్టుకు పటించాలి. ఆపై అరగంట పాటు అలాగే ఉంచుకొని చల్లటి నీళ్లతో కడిగేస్తే సరిపోతుంది. ఈ చిట్కా వల్ల పొడిబారిన కుదుళ్లు, జుట్టు తిరిగి తేమను సంతరించుకుంటాయి.



**కెఫీన్‌తో రిపేర్!....** బ్లో డ్రయర్స్, ఇతర హెయిర్‌స్టైలింగ్ టూల్స్ వల్ల జుట్టు చిక్కులు కడుతుంది. ఇలాంటి జుట్టును రిపేర్ చేయడం టీతోనే సాధ్యమంటున్నా నిపుణులు. ఇందుకోసం ముందుగా.. కొన్ని తేయాకులు/టీ పొడిని వేసి మరిగించాలి. ఈ మిశ్రమం చల్లారాక జుట్టు, కుదుళ్లపై నుంచి పోసి.. ఆపై జుట్టుకు టవల్ చుట్టేయాలి. ఇలా ఇరవై నిమిషాల పాటే ఉంచుకొని ఆపై చల్లటి నీటితో తలస్నానం చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. ఈ టీ మిశ్రమంలోని కెఫీన్ జుట్టుకు, కుదుళ్లకు సహజసిద్ధమైన తేమను అందిస్తుంది. తద్వారా జుట్టు సిల్కీగా తయారై.. చిక్కులు కట్టకుండా జాగ్రత్తపడచ్చు. ❑



# సర్వ శుభాల 'శ్రావణం'

**సృష్టి, స్థితి లయకారిణి** అయిన లక్ష్మీదేవి అనంత శక్తిస్వరూపిణి. ఈ ప్రపంచమంతా సర్వం తానై ఇమిడి ఉంది. సకల శుభాలనిచ్చే అమ్మవారు శ్రావణమాసంలో వరలక్ష్మిగా పూజలందుకుంటుంది. శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారంనాడు వరలక్ష్మి వ్రతాన్ని చేస్తారు. వరలక్ష్మి వ్రతం ఆచరించడం వలన సకల పాపాలు తొలగి అమ్మవారి అనుగ్రహం కలుగుతుందని భావిస్తారు. వరలక్ష్మీదేవిని భక్తితో పూజించి, నిష్ఠగా, నైవేద్యాలు సమర్పించిన వారింట లక్ష్మీదేవి కొలువై ఉంటుందని భక్తుల విశ్వాసం. సిరులతల్లి శ్రీమహాలక్ష్మి అనుగ్రహాన్ని అందుకోవాలంటే, ఇంటి ఇల్లాలిని సంతోషంగా ఉండేలా చూసుకోవడం అనివార్యం. అలాగే ఇంటిలో శుచి, శుభ్రత పాటించడం, ఆకలిగొన్న వారికి ఆకలి తీర్చడం, ఎదుటివారిని ప్రేమగా చూసుకోవడం, ఇంటికొచ్చిన అతిథులను ఆదరించడం, పెద్దలను తల్లిదండ్రులను గౌరవించడం చేస్తుంటే, అమ్మవారి అనుగ్రహానికి పాత్రులవుతారు. శ్రావణమాసంలో ప్రతి ఇంటి గడప పసుపు, కుంకుమలతో, ప్రతి గుమ్మం పూలు, మామిడాకులతో కళకలలాడుతూ ఉంటాయి. ఈ మాసంలో వచ్చే మంగళ, శుక్రవారాలే కాకుండా సోమ, శనివారాలు కూడా ఎంతో విశిష్టమైనవి. మంగళవారం మంగళగౌరీ వ్రతం, శుక్రవారాల్లో లక్ష్మీ పూజలు జరుపుకోవడం పరిపాటి. శ్రావణమాసంలో వచ్చే సోమవారాలు శివారాధనకు, శనివారాలు శ్రీ వేకంటేశ్వర స్వామి అర్చనకు అనువైన వారాలు. లక్ష్మీదేవి తమ ఇంట స్థిరంగా ఉండాలని ప్రతి మహిళా కోరుకుంటుంది. ఆదిలక్ష్మి, ధైర్యలక్ష్మి, ధాన్యలక్ష్మి, గజలక్ష్మి, సంతానలక్ష్మి, విజయలక్ష్మి, విద్యాలక్ష్మి, ధనలక్ష్మి అనే ఎనిమిది రూపాలలో అమనమవారిని పూజిస్తారు. ఎనిమిద రకాల సంపదలను తమకు ప్రసాదించమని వేడుకుంటారు.



**- కాయల నాగేంద్ర**

ఆధ్యాత్మికం

# చర్మం మృదువుగా ఉండాలంటే..

ముదురు గులాబీ రంగులో కనువిందు చేస్తూ.. లోపల వెన్నముద్ద పెట్టనట్టుగా ఉండే డ్రాగన్ ఫ్రూట్.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీంట్లో ఎక్కువగా ఉండే విటమిన్-సి రోగనిరోధక శక్తినీ పెంచుతుంది. దీన్ని తరచూ తినడం వల్ల జలుబూ, దగ్గుల నుంచి ఉపశమనం పొందొచ్చు.



✦. దీంట్లోని పోషకాలు రక్తంలోని చక్కెర స్థాయులను నియంత్రించడానికి తోడ్పడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని కణాలను ఫ్రీరాడికల్స్ బారి నుంచి కాపాడటానికి సాయపడతాయి. ✦. దీంట్లో ఉండే పీచు పదార్థం మన పొట్టలోని మంచి బ్యాక్టీరియా ఎదుగుదలా, ఆరోగ్యానికి సాయపడుతుంది. ఈ బ్యాక్టీరియా వివిధ రకాల రోగాల బారి నుంచి మనల్ని కపాడుతుంది. ✦. శరీరానికి అవసరమయ్యే ఐరన్ డ్రాగన్‌లో పుష్కలంగా ఉంటుంది. ఈ పండులో ఎక్కువగా ఉండే మెగ్నీషియం, క్యాల్షియం ఎముకల ఆరోగ్యాన్ని కాపాడతాయి. ✦. మెగ్నీసియం టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడానికి, చర్మ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. చర్మం పొడిబారకుండా మృదువుగా ఉండాలంటే తరచూ ఈ పండును తినాల్సిందే మరి. ❑

### ఛాంపియన్ ట్రోఫీకి..
# టీమిండియాలో కీలక మార్పు
## జట్టులోకి ముగ్గురు ఆటగాళ్లు

**ఢిల్లీ:** టీమిండియాలో పలువురు ఆటగాళ్ల స్థానం ఎప్పుడూ పదిలంగానే ఉంటుంది. ఈ ప్లేయర్లు కచ్చితంగా ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక అవుతారు. అయితే మరికొందరు ఆటగాళ్లను ఎట్ట పరిస్థితుల్లోనైనా ఎంపిక చేయాల్సిన అవసరం తప్పనిసరి కానుంది. దీంతో జట్టులో కీలక మార్పులు చోటు చేసుకునేందుకు దారి దీస్తుంది. వచ్చే ఏడాది జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ జట్టు ఆడాల్సి ఉంది. ఇందుకు టీమిండియా సన్నాహాకానికి ఎక్కువ సమయం లేదు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇంగ్లాండ్‌తో భారత్ కేవలం 3వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడాల్సి ఉండగా, ఈ సిరీస్‌లో తన లోపాలు, బలహీనతలను మెరుగు పరచుకోవాల్సిన అవసరం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీని గెలవాలంటే టీమిండియాకు బలమైన జట్టును ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే టీమిండియాలో ముగ్గురు ప్లేయర్లను ఎంపిక చేయడం అత్యవసరం కానుందనే దిశగా టీమిండియా సెలక్టర్లు ఆలోచన చేస్తున్నారు. ఈ మగ్గురిలో యశస్వీ జైస్వాల్ ఒక్కనిగా ఉన్నాడు. టీ 20ప్రపంచ కప్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఓపెనర్లుగా ఉన్నారు. ఆ తర్వాత శ్రీలంక సిరీస్‌లో శుభ్‌మన్ గిల్‌కు ఈ బాధ్యతలు అప్పగించారు. అయితే



గిల్ కొంత కాలంగా పేలవ ఫామ్‌లో ఉన్నాడు. ఇటువంటి పరిస్థితిలో యశస్వీ జైస్వాల్‌కు ఛాంపియన్స్ ట్రోఫీలో ఓపెనింగ్‌అవకాశం ఇస్తేఅతను టీమిండియాకు చాలా విజయవంమవుతాడని నిరూపించవచ్చు. అలాగే రింకూ సింగ్‌కు ఇప్పటి వరకూ కేవలం 2 వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడే అవాకాశం లభించింది. అయితే అతను ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికైతే, అతను గొప్ప ప్రభావాన్ని చూపగలడు. చివరి స్థానంలో నిలిచి మ్యాచ్‌ను అత్యుత్తమంగా ముగించడంలో రింకూ సింగ్ నిపుణుడు. అవసరమైనప్పుడు ఇన్నింగ్స్‌ను హ్యాండిల్ చేయగల, మ్యాచ్‌ని కూడా ముగించగల ఆటగాళ్లు టీమిండియాకు అవసరం ఉందనే దిశగా సెలక్టర్లు భావిస్తున్నారు. మరొకరు టీమిండియా స్పిన్ బౌలర్ యజ్వేంద్ర చాహల్‌కు ఇకపై పెద్దగా ఆడే అవకాశం లేదు. అతను టీ 20 ప్రపంచ కప్‌కు ఎంపికైనప్పటికీ ఒక్క మ్యాచ్‌లోనూ ఆడ లేదు. ఇటువంటి పరిస్థితిలో, యజ్వేంద్ర చాహల్ ఖచ్చితంగా ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే టీమిండియాలో ఎంపిక కావాల్సి ఉంటుంది. అడు జట్టులో ప్రభావవంతంగా నిరూపించగల సత్తా, పోరాట పటిమ కలిగి ఉన్నాడు. చాహల్ వన్డేలలో అనేక చిరస్మరణీయ ప్రదర్శనలు ఇచ్చాడు. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా తన ప్రభావాన్ని చూడగలడని అంచనా ఉంది.



# ఇంగ్లండ్‌కు టీమిండియా పర్యటన ఖరారు
## జూన్ 20 నుండి ఆగస్టు 4 వరకూ ఐదు టెస్ట్‌ల సిరీస్

**ఢిల్లీ:** భారత్ క్రికెట్ జట్టు ఇంగ్లాండ్ పర్యటన ఖారారైంది. వచ్చే ఏడాది జూన్‌లో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో తలపడేందుకు టీమిండియా ఇంగ్లాండ్‌కు వెళ్ల నుంది. తాజాగా దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డులు సంయుక్తంగా విడుదల చేశాయి. జూన్ 20-24 మధ్య ఇంగ్లాండ్‌లోని లీడ్స్‌కు సంబంధించిన హెడ్డింగ్లీలో జరగనున్న మొదటి టెస్టుతో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ముగిసిన వెంటనే ఈ రెడ్ బాల్ సిరీస్ మొదలు కానుంది. ఈ సిరీస్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో భాగంగా జరగనుంది. భారత్ జట్టు ఇంగ్లాండ్ పర్యటన జూన్ 20వ తేదీన ప్రారంభమై అగస్టు 4వ తేదీతో ముగియనుంది. భారత్ ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ షెడ్యూల్ ప్రకారం 2025 జూన్ 20 నుండి 24వ తేదీ వరకూ 1వ టెస్ట్ లీడ్స్‌లోని హెడ్లింగ్లీలోనూ, రెండో టెస్టు జూలై 2 నుండి 6 వరకూ బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లోను, మూడో టెస్టు జూలై 10 నుండి 14 వరకూ లండన్‌లోని లార్డ్స్‌లోను, నాల్గవ టెస్ట్ 23 నుండి 27 వరకూ మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్‌లోను, ఐదవ టెస్ట్ జూలై 31 నుండి అగస్టు 4వ తేదీ వరకూ లండన్‌లోని ది ఓవల్‌లో మ్యాచ్‌లు జరగనున్నాయి. కాగా చివరిగా టీమిండియా 2021లో టెస్టు సిరీస్ కోసం ఇంగ్లండ్‌లో పర్యటించింది. అయితే ఆ సిరీస్ 2-2తో డ్రాగా ముసింది. భారత్ శిబిరంలో కోవిడ్-19 వ్యాప్తి కారణంగా 4 టెస్టు మ్యాచ్ తర్వాత జరగాల్సిన సిరీస్‌ను నిలిపివేశారు. అప్పటికే భారత్ 2-1తో ఆధిక్యంలో ఉంది. ఆ తర్వాత 2022లో జరిగిన చివరి మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో సిరీస్ 2-2గా డ్రా అయింది.

## ఓపెన్ వరల్డ్ టూర్ బ్యాడ్మింటన్ ప్రిక్వార్టర్స్‌లో సతీష్




**ఢిల్లీ:** జపాన్ వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ నుండి సతీష్ కుమార్ కరుణాకరన్ ఒక్కడే మిగిలాడు. టోర్నీ రెండో రోజు బరిలోకి దిగిన భారత్ క్రీడాకారుల్లో సతీష్ మినహా మిగిలిన వారంతా ఓడిపోయారు. ప్రపంచ మూడో ర్యాంకర్, డెన్మార్క్‌కు చెందిన అండెర్స్ ఆంటోన్‌సెన్‌తో జరిగిని తొలి రౌండ్ మ్యాచ్‌లో ప్రపంచ 47వ ర్యాంకర్ సతీష్ 6-1తో ఆధిక్యంలోకి వెళ్లాడు. ఈ దశలో ఆంటోన్‌సెన్ గాయం కారణంగా మ్యాచ్ నుండి వదొలగడంతో సతీష్‌ను విజేతగా ప్రకటించారు. ప్రిక్వార్టర్ ఫైనల్లో థాయ్‌లాండ్‌కు చెందిన కాంతాపోన్ వాంగ్‌చోయెన్‌తో సతీష్ తలపడనున్నాడు. మరో తొలి రౌండ్ మ్యాచ్‌లో కిరణ్ జార్జి 19-21, 14-21తో జపాన్‌కు చెందిన కాంటా సునెయామ చేతిలో ఓటమి పాలయ్యాడు. డెన్మార్క్‌కు చెందిన జెస్పెర్ టాఫ్ట్-అమెలీ మాగెలుండ్‌తో జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో 1-3తో వెనుకబడిన దశలో భారత్‌కు చెందిన సిక్కి రెడ్డి-సుమీత్‌రెడ్డి జోడీ గాయం కారణంగా వైదొలగింది. ఇక మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్‌కు చెందిన రుతుపర్ణా పాండా-శ్వేతాపర్ణా ద్వయం 8-21, 14-21తో డెన్మార్క్‌కు చెందిన జాలీ ఫిన్-మాయ్ సురో జోడీ చేతిలో పరాజయం పాలైంది.

# టెస్ట్ మ్యాచ్‌లో శ్రీలంక దారుణ విఫలం
## ఇంగ్లండ్ బౌలర్ల ధాటికి నామమాత్రపు స్కోరుకే పరిమితం

**ఢిల్లీ:** ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లోనశ్రీలంక బ్యాటర్లు దారుంగా విపలమయ్యారు. మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆండేందుకు శ్రీలంక ఇంగ్లండ్‌లో పర్యటిస్తోంది. ఈ నేపథ్యంలో ఓల్



ట్రాఫర్డ్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఈ టెస్ట్ మ్యాచ్‌లో శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 236 పరుగులకే పరిమితమైంది. కెప్టెన్ ధనుంజయ డిసిల్వ 84 బంతుల్లో 74 పరుగులు, 8 ఫోర్లు చేయగా, అరంగేట్రం బౌలర్ మిలన్ రత్నాయకే 135 బంతుల్లో 72 పరుగులు, 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో రాణించక పోయినట్లయితే శ్రీలంక ఈ పాటి స్కోర్ కూడా చేయలేకపోయేది. ఇక ఇంగ్లాండ్ బౌలర్లు మూకుమ్మడిగా విజృంభించి శ్రీలంకను దెబ్బకొట్టారు. క్రిస్ వోక్స్, షోయబ్ బషీర్ తలో 3 వికెట్లు, గస్ అట్కిన్సన్ 2 వికెట్లు, మార్క్ వుడ్ ఒక వికెట్ పడగొట్టారు. లంక ఇన్నింగ్స్‌లో నిషన్ మధుష్క 16 బంతుల్లో 4 పరుగులు, కరుణరత్నే 18 బంతుల్లో 2 పరుగులు, కుసాల్ మెండీస్ 34 బంతుల్లో 24 పరుగులు, 4 ఫోర్లు, చండీమల్ 40 బంతుల్లో 17 పరుగులు, 2 ఫోర్లు, కమిందు మెండిస్ 25 బంతుల్లో 12 పరుగులు, ఒక ఫోరు, ప్రభాత్ జయసూర్య 20 బంతుల్లో 10 పరుగులు, ఒక ఫోర్లు, విశ్వ ఫెర్నాండో 62 బంతుల్లో 13 పరుగులు, 2 ఫోర్లకే ఔటయ్యారు. ఇక ఏంజెలో మాథ్యూస్ ఒక్క పరుగు కూడా చేయకుండానే వెనుదిరిగాడు. కాగా లంక ఆలౌట్ అయిన అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఒక్క వికెట్ కూడా నష్టపోకుండా 22 పరుగులు చేసింది. బెన్ డకెట్ 12 బంతుల్లో 13 పరుగులు, 2 ఫోర్లతోను, డేనియర్ లారెన్స్ 12 బంతుల్లో 9 పరుగులు, ఒక ఫోర్ చేసి క్రీజ్‌లో ఉన్నారు. శ్రీలంక తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంగ్లాండ్ ఇంకా 214 పరుగులు వెనుకబడి ఉంది.

# రోహిత్, ద్రవిడ్‌లకు అత్యున్నత అవార్డులు



**ఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ హెచ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌లకు క్రికెట్‌కు సంబంధించిన అత్యున్నత అవార్డులు లభించాయి. ప్రతిష్టాత్మక సియెట్ రేటింగ్ అవార్డ్స్-2023-24లో రోహిత్‌కు మెన్స్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ద ఇయర్ అవార్డు, రాహుల్ ద్రవిడ్‌కు లైఫ్ టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డులు లభించాయి. రాత్రి జరిగిన అవార్డుల ఫంక్షన్‌లో ఈ అవార్డులు అదుకున్నారు. వీరితో పాటు మరికొందరు సియోట్ రేటింగ్ అవార్డులు అందుకున్నారు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, మెన్స వన్డే బ్యాటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు, యశస్వి జైస్వాల్ మెన్స్ బెస్ట్ బ్యాటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు, ఇంగ్లండ్ ఆటగాడు ఫిల్ సాల్ట్ మెన్స్ టీ 20 బ్యాటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు అందుకున్నారు. బౌలర్ల విషానికి వస్తే జ్మమ్మద్ షమీ మెన్స్ వన్డే బౌలర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు, రవిచంద్రన్ అశ్విన్ మెన్స్ టెస్ట్ బౌలర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు, న్యూజిలాండ్ పేసర్ టీమ్ సౌధీ మెన్స్ టీ 20 బౌలర్ ఆఫ్ ద ఇయర్ అవార్డులు స్వీకరించారు. అలాగే ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 కోల్‌కతా నైట్ రైడర్స్‌ను విజేతగా నిలిపిన శ్రేయస్ అయ్యర్ ప్రత్యేక మెమెంటోను అందుకోగా, దేశవాళీ క్రికెట్‌కు సంబంధించి తమిళనాడు కెప్టెన్ ఆర్ సాయి కిషోర్‌కు డొమెస్టిక్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును దక్కించుకున్నారు. ఇక మహిళల క్రికెట్‌లో కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్‌కు ప్రత్యేక మెమెంటోను బహుకరించారు. వైస్ కెప్టెన్‌స్మృతి మంధన వుమెన్స్ ఇండియన్ బ్యాటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు గెలుచుకోగా, దీప్తి శర్మ వుమెన్స్ ఇండియన్ బౌలర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును అందుకుంది. షెఫాలీ వర్మను ప్రత్యేక మెమెంటోతో సత్కరించారు. వీరితో పాటు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి జై షా ఎక్సెలెన్స్ ఇన్ స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేషన్ అవార్డు అందుకున్నాడు.



## అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ లీగ్ పోరు ప్రారంభం

**ఢిల్లీ:** అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యూటీటీ) లీగ్ పోరు ప్రారంభమైంది. ఈ లీగ్ చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియం వేదికగా ఈ టేబుల్ టెన్నిస్ లీగ్‌కు తెరలేచింది. గురువారం ప్రారంభమైన ఈ లీగ్ మొత్తం 17 రోజుల పాటు జరిగి, సెప్టెంబరు 7వ తేదీతో ముగియనున్నాయి. గత సీజనుకు భినసంగా ఈ సారి 8 జట్లు టైటిల్ కోసం పోరాడనున్నాయి. ఇందులో చెన్నై లయన్స్, అహ్మదాబాద్ ఎస్‌జీ పైపర్స్, దబాంగ్ ఢిల్లీ టీటీసీ, అథ్లెడ్ గోవా ఛాలెంజర్స్, జైపూర్ ప్యాట్రియాట్స్, పీబీజీ బెంగుళూరు స్మాషర్స్, పుణెరీ పల్టాన్, యూముంబా ఉన్నాయి. కాగా ఇప్పటి వరకూ కలిసికట్టుగా ఆడిన ప్లేయర్లు ఈ లీగ్‌లో ప్రత్యర్థులుగా తలపడుతున్నారు.

# భారత్ జిడిపి వృద్ధి 6శాతం: ఇక్రా

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** భారత్ జిడిపి వృద్ధి జూన్ 30తో ముగిసిన మూడు నెలల్లో 6శాతంగా ఉంటుందని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా గురువారం అంచనా వేసింది. ప్రభుత్వ మూలధన వ్యయం తగ్గడం, పట్టణ వినియోగదారుల విశ్వాసం కారణంగా ఈ అంచనాకు వచ్చినట్లు ఏజెన్సీ పేర్కొంది. మారినచ 31, 2024తో ముగిసిన మూడు నెలల కాలంలో భారత్ జిడిపి 7.8శాతంగా నమోదైంది. ఇక్రా భారత్ స్థూల విలువ జోడింపు వృద్ధిని జూన్ త్రైమాసికంలో 5.7శాతంగా అంచనా వేయగా, ఇది మార్చి కాలంలో 6.3శాతం నుంచి తగ్గడం విశేషం. పారి శ్రామిక రంగ వృద్ధి ఎఫ్‌వై24లో నాలుగో త్రైమాసికంలో 8.4శాతం నుంచి ఎఫ్‌వై25 మొదటి త్రైమాసికంలో 6.4శాతానికి తగ్గుతుందని అంచనా. సేవల రంగం విస్తరణ కూడా




వృద్ధి మునుపటి త్రైమాసికంలో 0.6శాతం నుంచి ఒకశాతానికి స్వల్పంగా పుంజుకోవచ్చని ఇక్రా పేర్కొంది. మొదటి త్రైమాసికం లో ఎన్నికల కారణంగా కొన్ని రంగాల్లో వృద్ధి మునుపటి త్రైమాసికంలో 6.7 నుంచి 6.5శాతానికి తగ్గుతుందని ఇక్రా తెలిపింది. అయితే రుతుపవనాలు సానుకూలంగా ఉండడం కారణంగా వ్యవసాయ రంగ వృద్ధిపై మాత్రం అంచనాలను పెంచింది. వ్యవసాయ మంద గించింది. కమోడిటీ ధరల కారణంగా తక్కువ వాల్యూమ్ వృద్ధి కొన్ని పారి శ్రామిక రంగాల లాభదాయకతపై ప్రభావం చూపిం ది. వేడి వాతావర ణం విద్యుత్ డిమాండ్‌ను పెంచి కొన్ని సేవా రంగాలపై ప్రభావాన్ని చూపిందని ఇక్రా ప్రధాన ఆర్థికవేత్త అదితి నాయర్ చెప్పారు.

# వరల్డ్‌లోనే నం.1గా అమూల్ పాలు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** అమూల్‌కు ఇప్పటికే భారతదేశం అంతటా ఆధిపత్యం ఉంది. ఇప్పుడు ప్రపంచం కూడా అమూల్ పాలను అంగీకరించింది. దిగ్గజ డెయిరీ కంపెనీ అమూల్ ఆధిపత్యం ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. బ్రాండ్ ఫైనాన్స్ నివేదికలో అమూల్ ఎఎఎప్లస్ రేటింగ్‌ను పొందింది. అంతేకాకుండా కంపెనీబ్రాండ్ విలువ కూడా 3.3 బిలియన్ డాలర్లకు పెరిగింది. భారతదేశంలోచాలా మంది అమూల్ పాలనే ఎక్కువగా తీసుకుంటారు. అయితే ఇప్పుడు అమూల్ దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే తనదైన ముద్ర వేసుకుంది.

అమూల్‌కు ఇప్పటికే భారత దేశం అంతటా ఆధిపత్యం ఉంది. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా అమూల్ పాల ప్రాముఖ్యత విస్తరించింది. దిగ్గజ డెయిరీ కంపెనీ అమూల్ ఆధిపత్యం ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. నిజానికి అమూల్ ఇప్పుడు ప్రపంచంలోనే బలమైన ఫుడ్ బ్రాండ్‌గా మారింది. ఇది బ్రాండ్ ఫైనాన్స్ నివేదికలో ఎఎఎప్లస్ రేటింగ్‌ను పొందింది. అంతేకాకుండా కంపెనీ బ్రాండ్ విలువ కూడా 3.3 బిలియన్ డాలర్లకు పెరిగింది. గతేడాది జాబితాలో నంబర్ వన్‌గా నిలిచిన హెర్షేస్‌ను ఓడించి సరికొత్త హోదాను సాధించింది. అమూల్ చరిత్ర దాదాపు




70యేళ్ల నాటిది. బ్రాండ్ ఫైనాన్స్ గ్లోబల్ ఫుడ్ అండ్ డ్రింక్స్ రిపోర్ట్ 2024 ప్రకారం, అమూల్ ఇప్పుడు ప్రపంచంలోనే బలమైన ఫుడ్ బ్రాండ్‌గా మారింది. బ్రాండ్ స్ట్రెంత్ ఇండెక్స్‌లో దీని స్కోర్ 100కి 91గా ఉంది. అంతేకాకుండా కంపెనీ ఎఎఎప్లస్ రేటింగ్‌ను కూడా పొందింది. 2023 సంవత్సరంతో పోలిస్తే, అమూల్ బ్రాండ్ విలువ కూడా ఈ సంవత్సరం 11శాతం పెరిగి 3.3 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అయితే బ్రాండ్ విలువకు కంపెనీ టర్నోవర్ తో సంబంధం లేదు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో అమూల్ అమ్మకాలు 18.5శాతం పెరిగి రూ.72వేల కోట్లకు చేరుకున్నాయి. బ్రాండ్ ఫైనాన్స్ రిపోర్ట్‌లో, హెర్షేతో పాటుగా అమూల్‌కు ఎఎఎప్లస్ రేటింగ్ ఇచ్చారు. కానీ హెర్షే బ్రాండ్ విలువ 0.5శాతం క్షీణించి 3.9 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అందుకే ఈ యేడాది జాబితాలో రెండో స్థానంతో సంతృప్తి చెందాల్సి వచ్చింది.

# స్టాక్ మార్కెట్లకు ఆరో రోజూ లాభాలే..


**ముంబై, ఆగస్టు 22:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి లాభాల్లో ముగిసాయి. వచ్చే నెల అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించే సూచనలు ఉండడంతో ఇతర మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ లాభపడ్డాయి. ముఖ్యంగా ఐటి స్టాక్స్ రాణించడంతో వరుసగా మరో రోజూ సూచీలు లాభాల్లో స్థిరపడ్డాయి. నిఫ్టీ 24,800 ఎగువన ముగిసింది. చివరికి సెన్సెక్స్ 147.89 పాయింట్లు పెరిగి 81,053.19 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 41.30 పాయింట్లు పెరిగి 24,811.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.94గా ఉంది. సెన్సెక్స్‌లో భారతీ ఎయిర్‌టెల్, టాటాస్టీల్, ఐసిఐ సిఐ బ్యాంకు, టైటాన్, జెఎస్ డబ్ల్యూస్టీల్ వంటిషేర్లు లాభా ల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టి పిసి, టాటా మోటార్స్, టిసిఎస్, పవర్‌గ్రిడ్ కార్పొ రేషన్ వంటి



షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 76.43 డాలర్లు, బంగారం ఔన్సు 2,542డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.

## సెమీకండక్టర్స్ కేంద్ర ప్రోత్సాహకాలు కొనసాగింపు

**ముంబై, ఆగస్టు 22:** ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) రెండో దశలో భాగంగా సెమీ కండక్టర్ తయారీ యూనిట్లకు ఆర్థిక ప్రోత్సాహకాలు కొనసాగించాలని కేంద్రం యోచిస్తోంది. దాంతో పాటు కాంపౌండ్ సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్, సిలికాన్ ఫోటోనిక్స్‌లో ప్రత్యేకత కలిగిన మరిన్ని కంపెనీలను ఆకర్షించడంపై దృష్టి సారిస్తోంది. దేశీయంగా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. దానివల్ల ఎలక్ట్రానిక్ పరికరాల్లో వాడే సెమీకండక్టర్లకు గిరాకీ ఏర్పడింది. స్థానికంగా ఎలక్ట్రానిక్ తయారీ కంపెనీలు సెమీ కండక్టర్ల దిగుమతిపై ఆధారపడుతున్నాయి. అందుకు భిన్నంగా స్థానికంగా వీటిని అభివృద్ధి చేసి వినియోగించాలనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం ఇండియా సెమీకండక్టర్ మిషన్‌ను డిసెంబర్ 2021లో ప్రతిపాదించింది. మొదటి దశలో భాగంగా ఔట్‌సోర్డ్స్ అసెంబ్లీ అండ్ టెస్టింగ్‌తో పాటు



అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ కంపెనీలను ప్రోత్సా హకాలు అందించింది. మరికొన్ని నెలల్లో ఈ కంపెనీలు సెమీకండక్టర్ల ఉత్పత్తికి సిద్ధంగా ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## 2030 నాటికి భారత్-ఆఫ్రికా వాణిజ్యం రెట్టింపు: సిఐఐ

**ముంబై, ఆగస్టు 22:** భారత్-ఆఫ్రికా వాణిజ్యాన్ని మరింత పెంచడంపై దృష్టిసారించినట్లు ప్రభుత్వం పేర్కొంది. 2030నాటికి ఈ వాణిజ్యాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు న్యూఢిల్లీలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) నిర్వహించిన ఇండియా ఆఫ్రికా బిజినెస్ సమావేశంలో భారత ప్రభుత్వ ప్రతినిధులు తెలిపారు. ఆటోమొబైల్స్, వ్యవసాయం, ఫార్మాస్యూటికల్స్, లాజిస్టిక్స్ రంగాల్లో ఆఫ్రికా-భారతదేశం మధ్య వాణిజ్యం, పెట్టుబడి, సాంకేతిక సాధికారత, సామర్థ్య పెంపుదల, సహకారంపై చర్చలు జరుపుతున్నట్లు వారు చెప్పారు. ఇదే కార్యక్రమంలో వాణిజ్య కార్యదర్శి సునీల్ బార్త్వాల్ మాట్లాడుతూ, ప్రస్తుత వృద్ధి, సానుకూల అంశాలను బట్టి, 2030 నాటికి రెండు ప్రాంతాల మధ్య 200 బిలియన్ డాలర్ల వాణిజ్యాన్ని సాధించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. భారతదేశం-ఆఫ్రికా వాణిజ్యం 2022-23లో 100బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఆఫ్రికాప్రాంతంలో మరిన్నిపెట్టుబడులు పెట్టడానికి కొన్ని ఆర్థికసెజ్‌లను ఏర్పాటు చేయాలి. వ్యవసాయరంగంలో ఇరుప్రాంతాలు మరింతసహకరించాలని బార్త్వాల్ పిలుపునిచ్చారు. భారత్ ఆహార భద్రత సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, ఆఫ్రికన్ దేశాలకు ఆహార భద్రతకు ప్రాధాన్యతనిచ్చిందన్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.